ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 03 జూలై 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 105 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అతిపెద్ద సమస్యగా సైబర్ క్రైమ్

చదువుకున్న వారు సైతం మోసపోతున్నారు
సైబర్ నేరాలు, గంజాయిపై యుద్ధం చేస్తున్నాం
సినిమా థియేటర్లలో ఈ నేరాలపై ప్రచారం చేయాలి
టీవీ చానళ్లు కూడా సామాజిక బాధ్యతను పంచుకోవాలి
సిఎం రేవంత్ రెడ్డి పిలుపు



# వినూత్నంగా ఆలోచించండి

-ప్రజలకు జవాబుదారీగా ఉండాలి
-తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దాలి
-వారానికో రోజు క్షేత్ర స్థాయి పర్యటన
-నెలకోసారి జిల్లా అధికారులతో సమీక్ష
-త్వరలోనే సీఎం జిల్లాల పర్యటనలు
-ఐఏఎస్ అధికారులకు సీఎం రేవంత్ దిశానిర్దేశం

**హైదరాబాద్,జూలై2(అక్షరం న్యూస్):**
ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని విభాగాల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఐఏఎస్ అధికారులందరూ విధిగా తమ పరిధిలోని శాఖలు, విభాగాలపై పట్టు సాధించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రజా పాలనను అందించేందుకు అందరూ బాధ్యతగా పని చేయాలని దిశా నిర్దేశర చేశారు. అందరూ కలిసికట్టుగా పని చేసి ప్రజలకు






## కోట్లాదిమంది హిందువులకు
# అవమానం

దేశానికి రాహుల్ క్షమాపణలు చెప్పితీరాలి
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి డిమాండ్



న్యూఢిల్లీ,జూలై2(అక్షరం న్యూస్
లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హిందువులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు పెద్ద దుమారమే రేపాయి. ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్రమంత్రులు.. రాహుల్ గాంధీ వెంటనే హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే తాజాగా రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై మరో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ప్రభుత్వానికి జవాబుదారీగా, ప్రజల గొంతుకుగా ఉండే ప్రతిపక్ష నేత.. ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు.

## ఉత్తర్‌ప్రదేశ్ లోని హాథ్రస్‌లో
# పెను విషాదం

సత్సంగ్ కార్యక్రమంలో తీవ్ర తొక్కిసలాట
దాదాపు 87మంది మృతి చెందినట్లు గుర్తింపు
సమీప ఆస్పత్రులకు క్షతగ్రాతుల తరలింపు
ప్రధాని మోడీ, సిఎం యోగీ తదితరుల దిగ్భ్రాంతి
సంఘటనా స్థలంలో ముమ్మరంగా సహాయక చర్యలు

లక్నో,జూలై2: ఉత్తర్‌ప్రదేశ్ లోని హాథ్రస్ లో పెను విషాదం చోటుచేసుకుంది. ఓ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భారీ తొక్కిసలాటలో చోటుచేసుకుంది. ఈ ఘటనలో దాదాపు 87 మంది ప్రాణాలు కోల్పోయారు. రతిభాన్‌పుర్‌లో శివారాధన కార్యక్రమ సమయంలో తొక్కిసలాట జరగడంతో ఈ దుర్ఘటన సంభవించినట్లు సమాచారం. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. వారిలో మహిళలు చిన్నారులు ఉన్నారు. వెంటనే వారిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే



## గతమంతా
# కుంభకోణాలు..అవినీతిమయం

దేశాన్ని దివాళా తీయించిన కాంగ్రెస్ పాలన
దశాబ్దాలుగా బుజ్జగింపు రాజకీయాలు సాగించారు
ఈ పదేళ్లలో దేశం అన్నిరంగాల్లో దూసుకు పోతోంది
రక్షణరంగం ఆధునీకతను సంతరించుకుంది
కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశాం
వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం
ఎపి సహా అనేక రాష్ట్రాల్లో ఎన్‌డిఎ పాలన ఏర్పడింది
రాహుల్‌గాంధీవి పిల్ల చేష్టలు..హిందువులను అవమానించారు
ఈ దేశం రాహుల్‌ను ఎప్పటికీ క్షమించదు
రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో ప్రధానిమోడీ
మోడీ ప్రసంగిస్తుండగా మణిపూర్ అంటూ నినాదాల హోరు



**న్యూఢిల్లీ,జూలై2(అక్షరం న్యూస్):**
కాంగ్రెస్ పాలనలో కుంభకోణాలు, అవినీతి చర్యలు, దేశం పట్ల నిర్లక్ష్యం కారణంగా దేశం దివాళ తీసిందితప్ప మరోటి కానరాదని ప్రధాని మోడీ తూర్పారా బట్టారు. దేశంలో గతమంతా మిధ్య అని, ఈ పదేళ్లలోనే దేశం అన్ని రంగాల్లో దూసుకుని పోతోందని అన్నారు. దేశంలో కొన్ని దశాబ్దాల పాటు బుజ్జగింపు రాజకీయాలు కొనసాగాయి. దాంతో దేశం తీవ్రంగా నష్టపోయింది. 2014లో దేశం నిరాశ, నిస్పృహలో కూరుకుపోయింది. ప్రజలంతా ఆత్మ విశ్వాసాన్ని కోల్పోయారు. ఆ సమయంలో ప్రతి సామాన్యుడి నోట ఒకటే మాట వినబడేది.. 'ఈ దేశంలో మార్పు రాదా?' అని..! అప్పుడు ఏ పేపర్ చూసినా కుంభకోణాల వార్తలే కన్పించేవి. గత ప్రభుత్వాల పాలనలో రూపాయిలో యాభై పైసలు అవినీతి జరిగేది. గతంలో గ్యాస్ కనెక్షన్ల కోసం ఎంపీల చుట్టూ తిరగాల్సిన పని ఉండేది. రేషన్ బియ్యం దొరకడం కష్టంగా ఉండేది. వీటన్నిటితో ప్రజలు విసుగెత్తిపోయారు. మమ్మల్ని ఎన్నుకున్న తర్వాతే మార్పు మొదలైంది. ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందని ప్రధాని తెలిపారు.

## చంద్రబాబు చొరవను
## స్వాగతించిన సిఎం రేవంత్

చర్చల ప్రతిపాదనను స్వాగతిస్తూ చంద్రబాబుకు లేఖ
విభజన సమస్యలను పరిష్కరించుకుందామని వెల్లడి
ఇరు రాష్ట్రాల సిఎంల నిర్ణయంతో 6న చర్చలకు రంగం సిద్ధం
ప్రజాభవన్ వేదికగా అధికారుల ముమ్మర ఏర్పాట్లు





## గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం

ఆగిపోయిన పల్లె ప్రగతి పనులు
గ్రామపంచాయతీలకు నిధులు నిల్
వైరల్ ఫీవర్లు పంజా విసురుతున్న చలనం లేదు
సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు




## ఆర్టీసీలో ఖాళీగా ఉన్న
# పోస్టుల భర్తీ

### 3035 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి

**హైదరాబాద్,జూలై2(అక్షరం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఖాళీగా ఉన్న 3035 పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రతిపాదనలు పంపిన అన్ని పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ 3035 పోస్టుల్లో 2000 డ్రైవర్, 743 శ్రామిక్, 114 డిప్యూటీ సూపరింటెండెంట్(మెకానిక్), 84 డిప్యూటీ సూపరింటెండెంట్(ట్రాఫిక్), 25 డిపో మేనేజర్/అసిస్టెంట్ ట్రాఫిక్



# వినూత్నంగా ఆలోచించండి

సుపరిపాలనను అందించి తీరాలని చెప్పారు. దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా తెలంగాణను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని అన్నారు. తమ శాఖల పని తీరును మెరుగుపరిచేందుకు అవసరమైన ప్రక్షాళన చేసుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే కొత్త కార్యక్రమాలు, వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. ఒక్కో అధికారి ఒక్కో ఫ్లాగ్ షిప్ ఐడియాను రెండు వారాల్లో ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు పలువురు ముఖ్యమంత్రులతో పని చేసిన అనుభవమున్న అధికారులు ఇప్పటికీ కీలక విభాగాల్లో ఉన్నారని, ఎప్పటి కప్పుడు ఆ ప్రభుత్వ ప్రాధాన్యాతలను గుర్తించి అధికారులు తమ పనితీరును చాటుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు మేలు జరిగే పనులు చేయాలనే సంకల్పంతో విధులు నిర్వహించాలని, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలని కోరారు. సచివాలయంలో మంగళవారం అన్ని విభాగాల కార్యదర్శులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేమయ్యారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి ఈ సమీక్షలో పాల్గొన్నారు. మొత్తం 29 విభాగాలకు చెందిన ఐఏఎస్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అధికారులందరూ ఏకతాటిపై పని చేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. సచివాలయం నుంచి క్షేత్రస్థాయి వరకు అందరూ తమ విభాగాలపై పట్టు సాధించాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి వంద రోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల్లో అయిదు గ్యారంటీలను అమలు చేసిందని సీఎం చెప్పారు. తర్వాత వంద రోజులు ఎన్నికల కోడ్ కారణంగా ప్రభుత్వ కార్యక్రమాలు, పనులు నిలిచిపోయాయని, ఇకపై అధికారులు విధిగా పరిపాలనపైనే దృష్టి సారించాలని ఆదేశించారు. దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా తెలంగాణను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని అన్నారు. తమ శాఖల పని తీరును మెరుగుపరిచేందుకు అవసరమైతే అధికారులు, సిబ్బంది ప్రక్షాళన చేసుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో ప్రజలకు ఉపయోగపడే కొత్త కార్యక్రమాలు, వినూత్న ఆలోచనలను ఎప్పటికప్పుడు నేరుగా సీఎంవోతో పంచుకోవాలని సూచించారు. ఒక్కో అధికారి ఒక్కో ఎ÷-లాగ్ షిప్ ఐడియాను రెండు వారాల్లో ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. ప్రజలకు సుపరిపాలనను అందించేందుకు అధికారులు క్రమశిక్షణ పాటించాలని, ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తించి ప్రజా ప్రయోజనాలకు ప్రాదాన్యమివ్వాలని సీఎం చెప్పారు. వేళాపాళలను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి రోజు టైమ్ ప్రకారం సెక్రెటేరియట్లో అందుబాటులో ఉండాలని కోరారు. కేవలం ఆఫీసులకు పరిమితం కాకుండా తమ విభాగం పనితీరును పర్యవేక్షించేందుకు వారానికి ఒక రోజు విధిగా జిల్లాలకు క్షేత్ర పర్యటనకు వెళ్లాలని ఆదేశించారు. నెలకోసారి అన్ని జిల్లాల ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకోవాలని, సంబంధిత విభాగం చేపట్టిన కార్యక్రమాలు, జరుగుతున్న పనుల పురోగతిని తెలుసుకోవాలని సూచించారు. చాలా జిల్లాల్లో కలెక్టర్లు ఆఫీసులు దాటడం లేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐఏఎస్ అధికారులు ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని, తమ అనుభవంతో సుపరిపాలన విధానాలు అమలు చేయాలని సూచించారు. విధిగా కలెక్టర్లు కూడా క్షేత్ర పర్యటనకు వెళ్లేలా చూడాలని ముఖ్యమంత్రి సీఎస్ను ఆదేశించారు. ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ సేవలందించే అన్ని విభాగాలను అప్పుడప్పుడు విజిట్ చేయాలని చెప్పారు. ప్రజల సమస్యలు, ఇబ్బందులు, అనూహ్యంగా జరిగే సంఘటనలు, దుర్ఘటనలన్నింటా అధికారులు సత్వరమే స్పందించాలని కోరారు. అన్ని శాఖల్లో మెరుగైన విధానాలు అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని సీఎం గుర్తు చేశారు. వ్యక్తుల ఇష్టాయిష్టాలతో తమ ప్రభుత్వానికి సంబంధం లేదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. వ్యక్తిగతంగా అధికారులపై రాగద్వేషాలేమీ లేవని, కేవలం పని తీరు ఆధారంగానే అధికారులకు తదుపరి ఉన్నత అవకాశాలుంటాయని, బాగా పని చేసే వారికి ప్రోత్సాహకాలుంటాయని సీఎం అధికారులకు భరోసా ఇచ్చారు. లేనిపోని సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని, ముఖ్యమంత్రి కార్యాలయం ఇచ్చే సలహాలు సూచనలు పాటించాలని చెప్పారు. త్వరలోనే వారానికో జిల్లా పర్యటనకు వెళుతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులతో పాటు క్షేత్ర స్థాయిలో వివిధ కార్యక్రమాల అమలు తీరును స్వయంగా పరిశీలిస్తానని చెప్పారు. అక్కడి ప్రజలను కలుసుకునేలా తన పర్యటన ఉంటుందని అధికారులను అప్రమత్తం చేశారు. త్వరలోనే తన జిల్లా పర్యటనల షెడ్యూలు విడుదల చేస్తామని చెప్పారు.

# ఉత్తర్‌ప్రదేశ్ లోని హాథ్రస్‌లో పెను విషాదం

అవకాశముందని భావిస్తున్నారు. ఘటనపై ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ దుర్ఘటనపై హాథ్రస్ జిల్లా మెజిస్ట్రేట్ ఆశీష్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లా అధికార యంత్రాంగం ఈ ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తు చేస్తోంది. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నాం. 50-60 మంది వరకు మృతిచెందినట్లు వైద్యులు చెబుతున్నారు. ఇది ఓ ప్రైవేటు కార్యక్రమం. సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ అనుమతి ఇచ్చారు. అధికారులే భద్రతా ఏర్పాట్లు చేశారు. కానీ, మిగతా ఏర్పాట్లను నిర్వాహకులే చేసుకున్నారు. క్షతగాత్రులు, మృతుల కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయ సహకారాలపైనే దృష్టిసారించాం అని తెలిపారు. దీనికితోడు ఎటా జిల్లాకు చెందిన 27మంది మృతి చెందినట్లు అక్కడి అధికారులు ధ్రువీకరించారు. ఇప్పటివరకు పలు మృతదేహాలను పోస్టుమార్టం కోసం తీసుకువచ్చారు. గాయపడినవారికి చికిత్స అందుతోంది. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడవుతాయని ఇటా చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఉమేశ్ త్రిపాఠి మీడియాకు వెల్లడించారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలు, ముగ్గురు చిన్నారులు ఉన్నారని అధికారులు తెలిపారు. ఈ విషాదంపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే ఘటనా స్థలం వద్దకు వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొనాలని అధికారులను ఆదేశించారు. హాథ్రస్ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తదితరులు విచారం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో అధికార యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉంది. కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు యూపీ ప్రభుత్వంతో నిరంతరం టచ్‌లో ఉన్నారు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఈ సభ ద్వారా హామీ ఇస్తున్నాని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు.'ఉత్తర్‌ప్రదేశ్ ఘటన బాధాకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. స్థానిక యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉంది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాని అమిత్ షా, తెలిపారు. హాథ్రస్ ఘటనలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా. స్థానిక యంత్రాంగం అన్ని విధాలుగా సాయాన్ని అందిస్తోందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన తొక్కిసలాటలో పలువురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. క్షతగాత్రులకు చికిత్స అందించాలని, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా. 'ఇండియా' కూటమి శ్రేణులు సహాయక చర్యల్లో భాగం కావాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు రాహుల్ గాంధీ తెలిపారు. భోలే బాబా సత్సంగం కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ముగింపు కార్యక్రమంలో తొక్కిసలాట జరిగినట్లు పేర్కొంటున్నారు.

# గతమంతా కుంభకోణాలు..అవినీతిమయం

లోక్‌సభ ఎన్నికల్లో దేశ ప్రజలంతా పరిపక్వతతో తీర్పునిచ్చారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. వరుసగా మూడోసారి తాము అధికారంలోకి రావడంతో కొందరు తీవ్ర మనస్తాపానికి గురయ్యారని కాంగ్రెస్‌కు పరోక్షంగా చురకలంటిం చారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చ సందర్భంగా ప్రధాని మోదీ మంగళవారం లోక్‌సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా విపక్షాలపై విరుచుకుపడ్డారు. అయితే మోడీ ప్రసంగిస్తున్నంత సేపు విపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ ఆటంకపరిచే యత్నాలు కొనసాగించారు. ప్రధాని మోదీ ప్రసంగిస్తుండగా విపక్షాలు ఆందోళనకు దిగాయి. నీట్ పేపర్ లీకేజ్, మణిపుర్ అంశాలపై చర్చించాలని డిమాండ్ చేస్తూ గట్టిగట్టిగా నినాదాలు చేశాయి. దీంతో స్పీకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని ప్రసంగాన్ని అడ్డుకోవడం సబబు కాదన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. సభను తప్పుదోవ పట్టించొద్దని అన్నారు. అయినప్పటికీ వారు వినిపించుకోలేదు. ప్రధాని మాట్లాడుతున్నంత సేపు 'మణిపుర్.. మణిపుర్' అంటూ నినాదాలు చేశారు. వారి నిరసన మధ్యే ప్రధాని ప్రసంగాన్ని కొనసాగించారు. అయినా మోడీ వారి నిరసనలు లెక్క చేయకుండా తాను చెప్పదల్చుకున్నది చెప్పారు. ఈ క్రమంలో విపక్ష నేత రాహుల్, అఖిలేశ్ యాదవ్‌లు చిద్విలాసంగా కనిపించారు. ప్రధాని తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఎన్ని అబద్ధాలు చెప్పినా లోక్‌సభ ఎన్నికల్లో విపక్షాలకు మళ్లీ ఘోర ఓటమి తప్పలేదని.. వారి బాధను అర్థం చేసుకోగలనని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీపై మోదీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలోనే కూర్చోవాలని ప్రజలు మరోసారి తీర్పునిచ్చారు. వరుసగా మూడుసార్లు ఆ పార్టీ 100 మార్క్ దాటలేదు. ఇన్నిసార్లు ఓడినా వారిలో ఎలాంటి మార్పు రాలేదు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో ప్రతిపక్ష నేతలకు అర్థం కావట్లేదు. 99 సీట్లు వచ్చాయని కాంగ్రెస్ నేతలు మిఠాయిలు పంచుకుంటున్నారు. కాంగ్రెస్‌కు వందకు 99 సీట్లు రాలేదు. 543లో 99 వచ్చాయి. వారి స్ట్రయిక్ రేట్ 26శాతం మాత్రమే. ప్రజా తీర్పును వారు ఇకనైనా గౌరవించాలని మోదీ హితవు పలికారు. వికసిత్ భారత్ లక్ష్యంగా రాష్ట్రపతి మార్గదర్శనం చేశారు. రాష్ట్రపతి ప్రసంగంపై పలువురు సభ్యులు అభిప్రాయాలు చెప్పారు. సభ గౌరవాన్ని, హుందాతనాన్ని కాపాడాల్సిన బాధ్యత మనదే. పదేళ్లలో అవినీతిరహిత పాలన అందించాం. అది చూసే ప్రజలు మరోసారి మాకు అవకాశమిచ్చారు. గత పదేళ్లలో ప్రపంచ దేశాల్లో దేశ ప్రతిష్ఠ మరింత పెరిగింది. ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోంది. భారత్ ప్రథమ్ అనే మా విధానాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. ఏ కార్యక్రమం చేపట్టినా భారత్ ప్రథమ్ కేంద్రంగానే తీసుకుంటున్నాం. మా పథకాలన్నీ అట్టడుగు వర్గాలకు చేరాలనేదే మా విధానం అని ప్రధాని తెలిపారు. 2014కు ముందు దేశంలోకి ఉగ్రవాదులు చొరబడి దేశంలో ఎక్కడపడితే అక్కడ దాడులు చేసేవారు. మేం వచ్చాకే ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాం. సర్జికల్ స్ట్రైక్స్ చేశాం. రాజ్యాంగాన్ని తలపై పెట్టుకుని చిందులేస్తున్న వారు.. జమ్ముకశ్మీర్‌లో దాన్ని అమలు చేయలేక.. అంబేద్కర్‌ను అవమానించారు. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని తొలగించాకే అక్కడ శాంతిభద్రతలు మెరుగయ్యాయి. అక్కడ రాళ్ల దాడులు తగ్గాయి. గతంలో దోషులు చట్టం నుంచి తప్పించుకునేవారు. 2014 తర్వాత దోషుల ఇళ్ల వద్ద కూడా బుల్లెట్ల వర్షం కురిసింది. మేం వచ్చాకే తుప్పుపట్టిన చట్టాలను రద్దు చేశామని మోదీ గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఇటీవల పలు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కూడా ప్రధాని ప్రస్తావించారు. లోక్‌సభ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో మా కూటమి క్వీన్ స్వీప్ చేసింది. ఒడిశాలో జగన్నాథుడి ఆశీస్సులతో ప్రభుత్వం ఏర్పాటు చేశాం. అనేక రాష్ట్రాలు భాజపా పాలనను కోరుకుంటున్నాయని మోదీ తెలిపారు. ఇకపోతే

ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లక్ష్యంగా తనదైన శైలిలో ఘాటు విమర్శలు చేశారు. రాహుల్ గాంధీ సోమవారం లోక్ సభలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై మోదీ తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీ చేసిన ఆ వ్యాఖ్యలు దేశ ప్రజలు చాలా ఏళ్ల వరకూ మర్చిపోబోరని.. హిందువులది హింసాత్మక వైఖరి అని రాహుల్ మాట్లాడడం ద్వారా ఆయన సానుభూతి పొందాలని చూస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ మాట్లాడిన మాటలపై దేశ ప్రజలు కూడా ఆలోచన చేయాలని మోదీ పిలుపు ఇచ్చారు. హిందువులు ఎంత సంయమనస్కులో ప్రపంచానికి తెలుసన్నారు. ఆనాడు చికాగో సదస్సులో స్వామి వివేకానంద చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ సభలో చిన్నపిల్లల చేష్టలు చూస్తున్నాం. రాహుల్ గాంధీ పిల్ల చేష్టలు చాలాసార్లు బయటపడ్డాయి. ఆయన కన్నుకొడతారు.. ఆలింగనం చేసుకుంటారు. సానుభూతి పొందేందుకు ఆడిన పిల్లాడి డ్రామాలు అందరూ చూశారు. రాహుల్ చెప్పేవి అన్నీ అబద్ధాలు అని తేలిపోయాయి. సభా మర్యాదలను కూడా తగ్గించేలా వారు వ్యవహరించడం చూస్తున్నారు. రాహుల్ గాంధీ చెప్పినట్లుగా నిన్న బ్యాంకు ఖాతాల్లో డబ్బులు పడ్డాయేమో అని అందరూ చూసుకున్నారు. ఆ పార్టీ చెప్పే అబద్ధాలు కాంగ్రెస్ కు మరింత నష్టం కలిగిస్తాయని అన్నారు. దళిత, ఓబీసీ వ్యతిరేక వైఖరి వల్లే అంబేద్కర్, నెహ్రూ కేబినెట్ నుంచి వైదొలిగారు. హిందువులది హింసాత్మక వైఖరి అంటారా? ఇదేనా మీ సంస్కారం. హిందువులపై రాహుల్ గాంధీ చేసిన ఈ వ్యాఖ్యలు దేశ ప్రజలు ఎన్నో ఏళ్ల వరకు మర్చిపోరు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంస్కారం ఇదేనా? ఆయన మాటలు క్షమించరానివి. హిందువులపై నిందలు వేయడం ఫ్యాషన్ అయిపోయింది. దీన్ని సహించేది లేదు. హిందువులు అప్రమత్తంగా ఉండాలి. ఈశ్వరుడి రూపం దర్శనం కోసం.. సభలో ప్రదర్శన కోసం కాదు. ఇండి కూటమి నేతలు హిందూ ఉగ్రవాదం అంటూ ప్రచారం చేస్తున్నారు' అని మోదీ మాట్లాడారు. రాష్ట్రపతి ప్రసంగంలో వికసిత్ భారత్ లక్ష్యాల గురించి మోడీ వివరించారు. పదేళ్లలో 25 కోట్ల మంది పేదలు పేదరికం నుంచి బయటపడ్డారని అన్నారు. పదేళ్లలో భారత్ ఖ్యాతి ఎంతో పెరిగిందని మోడీ అన్నారు. నేషన్ ఫస్ట్ అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. అవినీతి ఏ మాత్రం సహించకుండా పరిపాలన సాగిస్తున్నామని పేర్కొన్నారు. వికసిత్ భారత్ కోసం ప్రజల ఆశీర్వాదం కోరామని, దేశ ప్రజలు మాపై భరోసా ఉంచారన్నారు. రోణ రంగాన్ని ఆధునీకరిస్తున్నామని అన్నారు. అలాగే అన్నిరంగాల్లో పురోగతిని సాధిస్తున్నామని అన్నారు. అనంతరం రాష్ట్రపతి ప్రసంగానికి లోక్‌సభ ఆమోదం తెలిపింది.

# కోట్లాదిమంది హిందువులకు అవమానం

నాడు వాజ్‌పేయి, అద్వానీ, సుష్మా స్వరాజ్ లాంటి దిగ్గజాలు ఈ ప్రతిపక్ష నేత పాత్రను ఎంతో బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తే.. నేడు అందుకు విరుద్ధంగా రాహుల్ గాంధీ వ్యవహరించారని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ తన తొలి ప్రసంగంలో బాధ్యతారహిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. లోక్‌సభ వేదికగా రాహుల్ గాంధీ హిందువులపై విద్వేషపూరితమైన వ్యాఖ్యలు చేసి.. ఆయనకు హిందూ సమాజంపై ఉన్న వ్యతిరేకతను మరోసారి తన వ్యాఖ్యల్లో రుజువు చేసుకున్నారన్నారు. ప్రధాని మోదీతో పాటు బీజేపీ పార్టీపై ఉన్న ద్వేషాన్ని రాహుల్ గాంధీ మరోమారు చూపించారన్నారు.హిందువులను అవమానించడం ఇండియా కూటమికి ఇదేం కొత్తకాదని.. గతంలోనూ కాంగ్రెస్, ఆ పార్టీలోని కూటమి సభ్యులు పలుసార్లు హిందూ సమాజంతో పాటు సనాతన ధర్మాన్ని సైతం అవమానించారని కిషన్ రెడ్డి చెప్పారు. 2014లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హిందువులను శిక్షించే విధంగా మత హింస బిల్లును రూపొందించేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని గుర్తు చేశారు. కాగా, లోక్‌సభలో హిందువులపై ద్వేషపూరిత ప్రసంగం చేసిన రాహుల్ గాంధీ.. మొత్తం హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు .

# చంద్రబాబు చొరవను స్వాగతించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,జూలై2(అక్షరం న్యూస్):**

విభజన సమస్యల పరిష్కారం కోసం భేటీ అవుదామంటూ ఏపీ సీఎం చంద్రబాబు రాసిన లేఖపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. చర్చల ప్రతిపాదనను ఆహ్వానిస్తూ ఈమేరకు చంద్రబాబుకు లేఖ రాశారు. ఈ నెల 6న హైదరాబాద్‌లోని ప్రజాభవన్ వేదికగా చర్చిద్దామని ఆహ్వానించారు. విభజన సమస్యలను కలిసి పరిష్కరించుకుందాం. తెలుగు రాష్ట్రాల పరస్పర సహకారానికి ముఖాముఖి చర్చలు అవసరం. మీ అభిప్రాయంతో పూర్తిగా ఏకీభవిస్తున్నానని పేర్కొన్నారు. మా రాష్ట్ర ప్రభుత్వం, ప్రజల తరపున చంద్రబాబును ఆహ్వానిస్తున్నాం అని రేవంత్‌రెడ్డి లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో విజయం సాధించిన కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఈనెల 6న హైదరాబాద్‌లో జరగనుంది. తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు మధ్య కీలక భేటీకి అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. విభజన సమస్యలు పరిష్కరించుకునేందుకు సమావేశం ఏర్పాటు చేయాలని చంద్రబాబు నాయుడు రాసిన లేఖకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సమావేశంలో చర్చించాల్సిన అజెండాను తెలంగాణ ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ఈనెల 6న జరిగే సమావేశానికి ఏర్పాట్లు చేయాలని అధికార యంత్రాంగాన్ని సీఎం ఆదేశించినట్టు సమాచారం. సహచర మంత్రులు, ఉన్నతాధికారులతోనూ ఈ విషయమై సీఎం రేవంత్‌రెడ్డి చర్చించనున్నారు. పునర్విభజన చట్టంలోని తొమ్మిదో షెడ్యూల్ లో ఉన్న ఆర్టీసీ, రాష్ట్ర ఆర్థిక సంఘం తదితర 23 కార్పొరేషన్ల ఆస్తులపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. పదో షెడ్యూల్‌లోని తెలుగు అకాడమీ, అంబేద్కర్, తెలుగు యూనివర్సిటీ వంటి 30 సంస్థల ఆస్తులు, సేవలపై కూడా భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. రాజ్ భవన్, హైకోర్టు, లోకాయుక్త, కార్మిక సంక్షేమ నిధి, వాణిజ్య పన్నులు, విద్యుత్ సంస్థల బకాయిలపైనా వివాదాలు ఉన్నాయి. రెండు రాష్ట్రాల అధికారులతో కేంద్ర హోంశాఖ పలు సమావేశాలు నిర్వహించి నప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదు. ముఖ్యమైన చిక్కులను ముఖాముఖి చర్చలతో పరిష్కరించు కోవాల్సిన అవసరం ఉందని ఏపీ సీఎం చంద్రబాబు చొరవ చూపడంతో.. ఏళ్లు తరబడి పెండింగులో ఉన్న విభజన సమస్యలు కొలిక్కి రావొచ్చని ఇరు రాష్ట్రాలు ఆశిస్తున్నాయి. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. తెలంగాణ ఆవిర్భావం నుంచి ఈ ప్రాంత వాసుల్లో చర్చనీయాంశంగా ఉన్న ఖమ్మం జిల్లా భద్రాచలం విలీన గ్రామపంచాయతీలపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

# గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం

**హైదరాబాద్,జూలై2(అక్షరం న్యూస్):**

కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. గత ఏడు నెలల నుంచి గ్రామపంచాయతీలకు ఏడు పైసలు కూడా విడుదల చేయలేదని ఆయన మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.రాష్ట్రంలో గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యం నిలిచిపోయింది. మలేరియా, డెంగ్యూ వంటి వైరల్ ఫీవర్స్‌తో ప్రజలు బాధపడుతున్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం గత సీఎం కేసీఆర్ పల్లె ప్రగతి తెచ్చి పల్లెలను అద్దాల్లా మార్చారు. పట్టణ ప్రగతి ద్వారా పట్టణాల్లో అద్భుతమైన అభివృద్ధి సాధించారు. గ్రామాల్లో పరిశుభ్రత, స్వచ్ఛత లక్ష్యంగా బీఆర్ఎస్ అనేక కార్యక్రమాలు చేపట్టింది. వర్షాకాలం ప్రారంభమంలో స్పెషల్ డ్రైవ్, మార్చి నెలలో మరో డ్రైవ్ చేసేవాళ్లం. దాంతో వైరల్ ఫీవర్స్‌ను అరికట్టగలిగాం.. అభివృద్ధి కూడా జరిగింది అని హరీశ్‌రావు తెలిపారు. ఏడు నెలల కాంగ్రెస్ పాలనలో పారిశుద్ధ్యం పడకేసింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర పోతోంది. ఏడు నెలల కాలంలో ఏడు పైసలు కూడా విడుదల చేయలేదు. ఆ రోజు కేసీఆర్ ప్రభుత్వంలో పల్లె ప్రగతి కింద ప్రతి పల్లెకు జనాభా ప్రతిపాదన నిధులు ఇచ్చాం. గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు ఇచ్చాం. కాంగ్రెస్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ పల్లెలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. సర్పంచ్‌ల పదవీకాలం ముగిసి నెలలు గడుస్తుంది. ఎన్నికలు పెట్టే పరిస్థితి లేదు. ఈ నెల 4న జిల్లాల పరిషత్‌ల పదవీకాలం ముగియనుంది. దానికి ఎన్నికలు పెట్టే ఆలోచనలో లేదు. గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు విడుదల చేసి పారిశుద్ధ నిర్వహణను మెరుగుపరచాలి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పాలన అస్తవ్యస్తంగా తయారైందని హరీశ్‌రావు మండిపడ్డారు. పరిశుభ్రంగా ఉంచాల్సిన పల్లెలను ఎందుకు గాలికి వదిలేశారు అని హరీశ్‌రావు నిలదీశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణ గ్రామపంచాయతీల్లో చెత్త సేకరణకు కేవలం 87 ట్రాక్టర్లు మాత్రమే ఉండేవి. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 12,769 పంచాయతీల్లో 12,769 ట్రాక్టర్లను సమకూర్చి చరిత్ర సృష్టించింది. కేంద్రం గ్రామపంచాయతీలకు ఇచ్చే అవార్డుల్లో తెలంగాణ పల్లెలు లేకుండా అవార్డులు లేవు. తెలంగాణ పల్లెలు, మండలాలు,జిల్లాలు ఉత్తమంగా నిలిచాయి. కానీ కాంగ్రెస్ పాలనలో గ్రామపంచాయతీ లు కూనరిల్లుతున్నాయి. పల్లెలు కన్నీరు పెట్టే పరిస్థితి ఉంది. మురికి కూపాలుగా మారుతున్నాయి. డీజీల్ పోయించుకునే పరిస్థితి లేదు. ట్రాక్టర్లు మూలకు పడ్డాయి. ఇది ఇవాళ పరిస్థితి. కొన్ని చోట్ల పంచాయతీ సెక్రటరీలు అప్పులు చేసి డిజీల్ పోయిస్తున్నారు. నా నియోజకవర్గానికి నిన్న వెళ్లాను.. స్పష్టంగా అధికారులతో మాట్లాడిన తర్వాతనే మాట్లాడుతున్నాను. కరెంట్ బిల్లులు కట్టేందుకు కూడా గ్రామపంచాయతీల వద్ద డబ్బుల్లేవు. కేసీఆర్ ఉన్నప్పుడు కరెంట్ బిల్లులు సయమానికి కట్టేవారు. ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు డబ్బులు, పారిశుధ్య కార్మికులు వేతనాలు ఇచ్చేవారు. ఇప్పుడు పాలనా అస్తవ్యస్తంగా తయారైంది అని హరీశ్‌రావు మండిపడ్డారు. పంచాయతీల్లో డబ్బుల్లేక చెత్త పేరుకుపోయింది. స్పెషల్ డ్రైవ్ లేదు. ప్రభుత్వం గొప్పలు చెబుతోంది. ప్రజా ప్రభుత్వంలో పారిశుద్ధ కార్మికులకు స్థానం లేదా..? ఒకటో తారీఖున జీతాలు ఇవ్వారా..? అంటురోగాల బారిన పడితే ఎలా..? పల్లెల మీద సమీక్ష ఎందుకు చేయట్లేదు. చివరకు సర్పంచ్‌లు పోయి గవర్నర్‌కు మొర పెట్టుకునే పరిస్థితి తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వంలో. వేతనాలు అందక కార్మికులు ధర్నాలు చేస్తున్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయాలి. బ్లీచింగ్ పౌడర్ నీళ్లల్లో కలపాలి. గడ్డి మందు లేదు. అస్తవ్యస్తం అయిపోయింది ప్రజా పాలన. పల్లెలను ఎందుకు గాలికి వదిలేశారు అని హరీశ్‌రావు నిలదీశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పల్లెల ప్రగతికి నెలకు రూ. 275 కోట్లు, ఏడాదికి రూ. 3,330 కోట్లు ఖర్చు పెట్టామని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఈ నిధులన్నింటిని పారిశుద్ధ్య నిర్వహణకు ఖర్చు పెట్టినట్లు తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్న ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు కేటాయించ లేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. పట్టణాల్లో కూడా మున్సిపాలిటీలకు ఏడాదికి రూ. 1700 కోట్లు ఇచ్చాం. మీరు వచ్చి ఏడు నెలలు అయినా ఏడు పైసలు కూడా ఎందుకు ఇవ్వలేదు. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయాలనుకుంటున్నారా..? మలేరియా, డెంగీ వంటి వైరల్ ఫివర్ నియంత్రణకు చర్యలు తీసుకోవడం లేదు ఎందుకు..? బీఆర్ఎస్ హయాంలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతికి గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేశాం. దాదాపు ఈ రెండింటికి గత ఐదేండ్లలో రూ. 20 వేల కోట్లు ఖర్చు పెట్టింది బీఆర్ఎస్. ఏడు నెలల కాలంలో 20 పైసలు కూడా ఖర్చు పెట్టలేదు కాంగ్రెస్ గవర్నమెంట్. ఇది బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా.. అని హరీశ్‌రావు తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలకు కూడా ఏడు నెలలుగా జీతాలు అందడం లేదు. తక్షణమే పారిశుధ్య కార్మికులతో పాటు జడ్పీటీసీ, ఎంపీటీసీలకు జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లు ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం పోకడ. పంచాయతీలను నిర్వీర్యం చేస్తున్నారు. తమ ప్రభుత్వంలో దేశంలో ఎక్కడా లేని విధంగా స్థానిక సంస్థలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో అడడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ అనే ఒక కొత్త పోస్టును క్రియేట్ చేశారు. పారిశుద్ధ్య నిర్వహణ, పల్లెల అభివృద్ధి కోసం వారి సేవలను వినియోగించుకున్నాం. ఇప్పుడు ఆ వ్యవస్థను నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా కళ్లు తెరవండి. పల్లెలను గాడిన పెట్టండి అని కాంగ్రెస్ ప్రభుత్వానికి హరీశ్‌రావు సూచించారు.

# ఆర్టీసీలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ

మేనేజర్, 23 అసిస్టెంట్ ఇంజనీర్(సివిల్), 15 అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్, 11 సెక్షన్ ఆఫీసర్(సివిల్), 7 మెడికల్ ఆఫీసర్(జనరల్), 7 మెడికల్ ఆఫీసర్(స్పెషలిస్ట్) కొలువులు ఉన్నాయి. ఆర్టీసీలో వివిధ కేటగిరిల్లో 3035 పోస్టులకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంపై రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు టీజీఎస్‌ఆర్టీసీలో ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదని, ప్రజా రవాణా వ్యవస్థకు పెద్ద పీట వేస్తూ తమ ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేస్తోందని అన్నారు. మహాలక్ష్మి పథకం అమలుతో పెరిగిన రద్దీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కొత్త బస్సులను సంస్థ కొనుగోలు చేస్తోందని తెలిపారు. ఈ కొత్త బస్సులకు అనుగుణంగా నియమకాలు చేపడుతున్నట్లు వివరించారు. వీలైనంత త్వరగా 3035 పోస్టులను భర్తీ చేస్తామని స్పష్టం చేశారు

# అతిపెద్ద సమస్యగా సైబర్ క్రైమ్

**హైదరాబాద్,జూలై2(అక్షరం న్యూస్):**

రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులకు మాత్రమే.. నేరగాళ్లకు కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో ఆత్మస్థైర్యం నింపడం తమ ప్రభుత్వం బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరోకు సంబంధించి 27 ఫోర్ వీలర్స్, 40 బైక్స్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు 14 ఫోర్ వీలర్స్, 30 బైక్‌లను ప్రభుత్వం అందజేసింది. ఈ కొత్త వాహనాలను సీఎం రేవంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. చదువుకున్నవారు కూడా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడుతున్నారని, సైబర్ నేరగాళ్ల ఫిర్యాదుకు 1930 టోల్ ఫ్రీనంబర్ ఏర్పాటు చేశామని, నేరగాళ్ల నుంచి సైబర్ క్రైమ్ పోలీసులు రూ.31 కోట్లు రాబట్టారని, కొత్త నేర న్యాయ చట్టాలపై కూడా పోలీసులకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని, హత్య, అత్యాచారం కన్నా ఈ కాలంలో సైబర్ నేరాలే పెద్దవిగా మారాయన్నారు. మధ్యతరగతి, పేదలే సైబర్ నేరాలకు గురవుతున్నారని, విద్యార్థులు ఎక్కువగా గంజాయికి బానిసలుగా మారుతున్నారని, సమర్థత ప్రదర్శించిన అధికారులకు పదోన్నతులు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిది అని, మనం ఎదుర్కొంటున్న పెద్ద సమస్య డ్రగ్స్, సైబర్ నేరాలు అని, డ్రగ్స్ నేరగాళ్లు తెలంగాణ నేలపై అడుగు పెట్టాలంటే భయపడాలని రేవంత్‌రెడ్డి తెలిపారు. చిరంజీవి ముందుకొచ్చి డ్రగ్స్ వ్యతిరేకంగా అవగాహన వీడియో ఇచ్చారని, డ్రగ్స్‌పై పోరాడుతున్న చిరంజీవిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని రేవంత్ ప్రశంసించారు. సమాజాన్ని కాపాడాల్సిన బాధ్యత సినీ పరిశ్రమపై ఉందని, టికెట్లు ధరలు పెంచాలని సినీ పెద్దలు తమ దగ్గరకు వస్తున్నారన్నారు. డ్రగ్స్, సైబర్ క్రైమ్‌పై సినీ పరిశ్రమ అవగాహన కల్పించడం లేదన్నారు. పోలీస్ వ్యవస్థకు కావాల్సిన నిధులు, అధికారులను కేటాయించామని తెలిపారు. ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య సైబర్ క్రైమ్. నేరాలను ఎదుర్కోవడంలో రాష్ట్రంలో సైబర్ క్రైం టీమ్ సమర్ధవంతంగా పని చేస్తోందన్నారు. వారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. డ్రగ్స్ మహమ్మారితో కుటుంబం, వ్యవస్థ నాశనమవుతాయి. దురదృష్టవశాత్తు గల్లీ గల్లీలో డ్రగ్స్ వాడకం విచ్చలవిడిగా పెరిగింది. ఈ క్రమంలో డ్రగ్స్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించాం. గంజాయి మత్తులో నేరాలు జరుగుతున్నాయి. చిన్నారులపై దాష్టీకం జరుగుతున్న ఘటనలకు కారణం మాదకద్రవ్యాలే. తెలంగాణ యువకులు డ్రగ్స్‌కు బానిసలు కాకుండా.. సమస్యలపై పోరాటం చేసే సమర్థులుగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. డ్రగ్స్ నియంత్రణలో సమర్థవంతంగా పనిచేసినవారికి పదోన్నతి కల్పిస్తాం. ఇందుకు సంబంధించి శాసనసభలో చర్చించి చట్టాన్ని రూపొందిస్తాం. మీడియా.. రాజకీయ వివాదాలపై కాకుండా సమాజంలో సమస్యలపై ఎక్కువ దృష్టి పెట్టాలి. ఇలాంటి కార్యక్రమాలపై ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మీడియాపై ఉంది అని రేవంత్ పేర్కొన్నారు. ఇదే సందర్భంలో తెలుగు చలన చిత్ర పరిశ్రమకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్రీ షరతులు విధించారు. సైబర్ క్రైమ్ , డ్రగ్స్ పై సినిమాల్లో అవగాహన కల్పించాలన్నారు. వందల కోట్ల బ్జడెట్ సినిమా అయినా సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై సినిమాకు ముందు ప్రదర్శించాలన్నారు. సినిమా టికెట్లు పెంచాలని ప్రభుత్వం దగ్గరకు వస్తున్నారని.. కానీ వీటిపై అవగాహన కల్పించడం లేదని ముఖ్యమంత్రి తెలిపారు.డ్రగ్స్, సైబర్ నేరాలపై సినిమాకు ముందు కానీ సినిమా తరువాత అయిన 3 నిమిషాలు వీడియోతో అవగాహన కల్పించాలని... అలా కల్పించకపోతే వారి సినిమాలకు టికెట్లు పెంచే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. అలాంటి నిర్మాతలకు, డైరెక్టర్‌లకు, తారాగణంకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు ఉండవని తేల్చిచెప్పేశారు. సినిమా థియేటర్లు యాజమాన్యాలు కూడా సహకరించాలని కోరారు. డ్రగ్స్, సైబర్ నేరాలపై థియేటర్లలో ప్రసారం చేయకపోతే అలాంటి థియేటర్లకు అనుమతి లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. టీవీ ఛానల్లు కూడా ఇలాంటి నేరాలపై అవగాహనకు సంబంధించిన ప్రకటనలు ప్రసారం చేయాలన్నారు. థియేటర్లలో డ్రగ్స్ నియంత్రణ కోసం ఉచితంగా వీడియో ప్రదర్శించాలని కోరారు. డ్రగ్స్ నిర్మూలనను సామాజిక బాధ్యతగా తీసుకోవాలని.. డ్రగ్స్ నియంత్రణ కోసం చిరంజీవి వీడియో సందేశం పంపారని గుర్తుచేశారు. దేశంలోని యువత డ్రగ్స్ బారిన పడొద్దని అవగాహన కార్యక్రమంలో భాగమైనందుకు మెగాస్టార్ చిరంజీవిని అభినందిస్తున్నానని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణకు అలాంటి వాళ్లు చాలా మంది ముందుకు రావాలని.. సమాజం నుంచి ఎంతో తీసుకుంటున్న సినిమా వాళ్లు, కొంతైనా తిరిగి ఇవ్వాలని సూచించారు. డ్రగ్స్, సైబర్ క్రైమ్ సమాజాన్ని పట్టి పీడిస్తున్నాయని.. వాటి నియంత్రణకు కృషిచేయాలని కోరారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి..

### అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**ఖమ్మం/ తల్లాడ జూలై 2 (అక్షరంన్యూస్)**

కూసుమంచి : అభివృద్ధి పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం , సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచి లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ , ఇతర శాఖల అధికారులతో పాలేరు నియోజకవర్గంలో చేపట్టిన పనుల పురోగతి, చేపట్టాల్సిన పనుల ప్రతిపాదనలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... వివిధ శాఖలకు సంబంధించి నియోజకవర్గంలో చేపడుతున్న పనుల పూర్తికి అధికారులు వ్యక్తిగత శ్రద్ధ చూపాలన్నారు. నియోజకవర్గ పరిధిలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖచే నియోజకవర్గ పరిధిలో సిఆర్ఆర్, ఎంఆర్ఆర్, పిఎంజిఎస్ వై, ఎస్డీఎఫ్, సాట్స్, ఎన్ హెచ్ఎం, ఎంపిలాడ్స్, డిఎంఎఫ్టి, ఏఏపిసి, పిఎంఏఏజివై, జిపి వర్క్స్, ఇజిఎస్ తదితర గ్రాంట్ల క్రింద రూ. 11904.48 లక్షల అంచనాలతో 964 పనులు మంజూరు కాగా, 577 పనులు పూర్తయినట్లు, 91 పనులు పురోగతిలో వుండగా, 296 పనులు ఇంకనూ ప్రారంభం కాలేదని తెలిపారు. పురోగతిలో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని, ఇంకనూ ప్రారంభం కాని పనులు ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు. రోడ్లు, భవనాల శాఖచే ఇతర ప్లాన్, ప్లాన్, నాన్ ప్లాన్, ఆర్డీఎఫ్, ఎస్సిఎస్డీఎఫ్, ఎస్టీఎస్డీఎఫ్, సీఆర్ఎఫ్ పద్దుల క్రింద చేపట్టిన పనుల పూర్తికి కార్యాచరణ చేసి, పనుల పరిస్థితిపై నివేదిక సమర్పించాలన్నారు. పంచాయతీ రాజ్ శాఖ నుండి రోడ్లు భవనాల శాఖ స్వాధీనం చేసుకొనే రోడ్ల ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మంజూరు కావాల్సిన, ప్రభుత్వానికి డివియేషన్ కొరకు పంపాల్సిన పనుల వివరాలు సమర్పించాలన్నారు. ఏ ఏ రోడ్లకు కేంద్రం నుండి, ఏ ఏ రోడ్లకు రాష్ట్రం నుండి నిధుల సేకరణ చేయాలో కార్యాచరణ చేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలో 13 ఆరోగ్య ఉపకేంద్రాలకు భవనాల నిర్మాణం చేపట్టగా, 9 నిర్మాణాలు పూర్తి అయినట్లు, మిగతావి ప్రగతిలో ఉన్నట్లు ఆయన అన్నారు. చెల్లింపులు హెూల్డ్ లో ఉన్న పనులు, చాలా కాలం నుండి చెల్లింపులకు వేచివున్న పనుల వివరాలు సమర్పించాలన్నారు. స్థల సమస్యలు ఉన్న పనులు శాఖల సమన్వయం తో వెంటనే పరిష్కారం చేయాలని ఆయన తెలిపారు. అభివృద్ధి పనులకు స్థల సేకరణ కు సహకరించాలన్నారు. ప్రజల నుండి స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపాలన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తికి చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వెంటనే పూర్తి చేయాలన్నారు. గ్రామ సభలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి పనులకు భూసేకరణ వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇఇ వెంకట వేణు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, నియోజకవర్గ మండలాల తహశీల్దార్లు, పీఆర్, ఆర్ అండ్ బి శాఖల డిఇ లు, ఏఇ లు తదితరులు పాల్గొన్నారు.

## విరసం ఆవిర్భావ దినం సందర్భంగా పెద్దపల్లి లో సదస్సు కరపత్రం ఆవిష్కరణ

**పెద్దపల్లి టౌన్ జులై 2 అక్షరం న్యూస్**



పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని అమరవీరుల స్తూపం వద్ద విరసం, మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం 4 గంటలకు కరపత్రం ఆవిష్కరించారు.

ఏ సందర్భంగా విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి లు మాట్లాడుతూ గత పదేళ్ల బీజేపీ మోడీ పాలనలో హిందుత్వ కరణ, కార్పొరేటికరణ పెరిగినట్లు గానే, వాటికీ వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు ఉధృతమాయ్యాయని అన్నారు.

ఫాసిజానికి లోబడిన పీడిత ప్రజలందరినీ ఎట్లా బైటికి తీసుకురావాలి? ఫాసిజానికి ఉన్న సమ్మతిని ఎట్లా బద్దలు కొట్టాలి? అనే లోతైన ప్రశ్నలు మరోసారి సంధించుకోవాల్సిన సమయం ఇది. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాజకీయ పరిస్థితిలో గణనీయమైన మార్పులు జరగకపోయినా దేశం ఒక కొత్త దశలోకి ప్రయాణిస్తున్నదని అన్నారు.

కార్పొరేట్ హిందూ రాష్ట్ర స్థాపించాలంటే అన్ని ప్రజాస్వామిక చైతన్యాలను నిర్మూలించాలని . లౌకిక విలువలను కాలరాయాలని రాజ్యాంగ ఆదర్శాలను తుత్తునియలు చేయాలని . వీటన్నిటికీ వెన్నెముకలా ఉన్న విప్లవ చైతన్యాన్ని తుడిచేయాలని,పీడిత అస్తిత్వ ప్రజలను విముక్తి దిశగా నడిపించే, కార్పొరేటీకరణను సమరశీలంగా ఎదుర్కొనే విప్లవోద్యమాన్ని పూర్తిగా దెబ్బతీయాలి. మధ్యభారత దేశంలో కార్పొరేటీకరణను, సైనికీకరణను శక్తివంతంగా ఎదుర్కొంటున్న ఆదివాసులను చంపేయాలని బీజేపీ అనుకుంటున్నదని అన్నారు.

దీని కోసమే ఆపరేషన్ కగార్ అనే అంతిమ యుద్ధం నడుపుతున్నారు. ఈఏడాది జనవరి 1వ తేదీ నుంచి కగార్ పేరిట ఇప్పటికి 130 మందిని చంపేశారు. ఇందులో సాధారణ ఆదివాసులు ఎక్కువగా ఉన్నారు. విప్లవకారులూ ఉన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చాక కూడా మధ్యభారత దేశంలో ఆదివాసుల హత్యాకాండ ఆగలేదు సరికదా, మరింత తీవ్రమైంది. రాజ్యాంగ విలువలను, విధానాలను, ఎన్నికల ప్రక్రియను ఖాతరు చేయకుండా కేంద్ర ప్రభుత్వం ఆదివాసుల మీద యుద్ధానికి తెగబడింది.

నరేంద్రమోదీ ఈ ఎన్నికల్లో గతంలోకంటే పెద్ద ఎత్తున ముస్లిం వ్యతిరేకతను చాటుకున్నాడు. రెండో దశ పోలింగ్ అయ్యాక ఆయనకు ఓటమి భయం పట్టుకుంది. హిందూ ఓట్లను కొల్లగొట్టడానికి ముస్లిం వ్యతిరేకతను రెచ్చగొట్టాడు, ఇండియా కూటమితో ఎన్నికల పోరాటాన్ని ముస్లింల మీదికి మళ్లించాడు. కాంగ్రెస్ గెలిస్తే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేసి ముస్లింలకు ఇస్తారని ప్రచారం చేశాడు. అయోధ్య బాల రామాలయానికి తాళం పడుతుందని రెచ్చగొట్టాడు. సరిగ్గా అట్లాగే మావోయిస్టు వ్యతిరేకతను గతంలో కంటే తీవ్రంగా బైటపెట్టుకున్నాడు. మావోయిస్టు భయంతో ఆయన దేశమంతా పిచ్చెక్కినట్లు తిరిగి నోటికి వచ్చినంతా మాట్లాడాడు. అమితే అయితే ఏకంగా ఈ ఎన్నికల్లో మోదీని మళ్లీ ప్రధానిని చేస్తే రెండేళ్లలో మావోయిస్టులందరినీ
చంపేస్తామని అన్నాడు.

హిందుత్వ భావజాల పునాది ఉన్న బీజేపీ సహజంగానే ఎన్నికల్లో సహితం మావోయిస్టు వ్యతిరేక, ముస్లిం వ్యతిరేక భావజాల యుద్ధానికి దిగింది. ఆదివాసులను, ముస్లింలను, మావోయిస్టులను తొలగించి హిందూ రాష్ట్రగా ఈ దేశాన్ని మార్చాలనే లక్ష్యంతో ఎన్నికల్లో బీజేపీ తలపడింది. ఈ మొత్తం నిర్మూలన పేరే వికసిత భారత్, ఈ విడత బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం తన మిత్ర పక్షాలతో కలిసి ఈ లక్ష్యం కోసం పని చేయబోతోంది. ఇది ఎట్లా ఉండబోతోందో ముందుచూపుతో పరిశీలించాలి. దానికి వ్యతిరేకంగా పోరాట ఎత్తుగడలు తయారు కావాలి. ప్రజలు అందుకోవలసిన ఈ పోరాటాలకు మద్దతుగా వారిని భావజాల సాంస్కృతిక రంగాల్లో సమాయత్తం చేయాలి.

ఈ లక్ష్యంతో విరసం తన ఆవిర్భావ దినం సందర్భంగా ఈ సదస్సు జులై 4 2024 సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్ లో జరిగే సదస్సుకు అన్ని వర్గాల ప్రజలు,ప్రజాస్వామిక వాదులు, మేధావులు, కార్మికు, కర్షక, విద్యార్థి, యువజన, మహిళాలు పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.

ఈ కార్యక్రమం లో

1) విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య,
2) పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి
3) పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, 4)శ్రీపతి రాజగోపాల్
పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు, నారా వినోద్
5) పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా %జుజ% మెంబెర్ సత్యనారాయణ
6) పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా %జుజ% మెంబెర్,బండారి రాజలింగం
7) రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముడిమడుగుల మల్లన్న
8) తెలంగాణ ప్రజా ఫ్రంట్(%ూఖీ%) పెద్దపల్లి జిల్లా కన్వీనర్, గుమ్మడి కొమురయ్య
9)తెలంగాణ ప్రజా ఫ్రంట్ (%ూఖీ%)పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్, గాండ్ల మల్లేశం
10) తెలంగాణ రైతు కూలి పోరాట సమితి, పెద్దపల్లి జిల్లా కన్వీనర్,వెల్తురు సదానందం
11) ప్రజా సంఘాల నాయకులు,పులిపాక రవీందర్
12) ప్రజా సంఘాల నాయకులు,భూపెల్లి సుధాకర్
13) ప్రజా సంఘాల నాయకులు %వీణ%. దస్తగిరి

## కోర్టు ఆదేశాలిచ్చింది.. అధికారులు అమలుచేయడం లేదు..

**నీళ్లు, కరెంటు లేక ఏడేండ్లుగా**
**కాలనీ వాసుల తీవ్ర ఇబ్బందులు...**
**ఏడేండ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించండి...**
**జిల్లా మంత్రులు, అధికారులు మా సమస్యలకు పరిష్కారం చూపండి...**
**విలేకరుల సమావేశంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తాళ్లూరి కృష్ణ**




**ఖమ్మం/ తల్లాడ జూలై 2 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా అర్బన్ మండలం వెలుగుమట్ల రెవెన్యూ వినోబా నవోదయ కాలనీ ప్రజలకు కనీస వసతులు నీళ్లు, కరెంటు కల్పించమని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన అధికారులు పరిష్కరించడం లేదని నూతన ప్రభుత్వంలోని జిల్లా మంత్రులు మా సమస్యలను పరిష్కరించాలని గ్రామీణ పేదల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తాళ్లూరి కృష్ణ కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... గత ఐదేండ్లుగా ప్రత్యక్ష పోరాటం చేస్తున్న క్రమంలో హైకోర్టు వారి నుండి మంచి నీళ్ళు, కరెంట్ తో పాటు కనీస వసతులు కల్పించమని ఇచ్చిన ఉత్తర్వులను అధికారులు అమలుచేయడంలేదన్నారు. ఆ సమస్యల పరిష్కారం కొరకు స్థానిక కలెక్టర్ వారి కార్యాలయంకు కాలనీ ప్రజలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేసేందుకు పోలీస్ వారు అనుమతి ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లా కలెక్టర్ కు హైకోర్టు ఉత్తర్వులతో పాటు మా సమస్యలను చెప్పుకునేందుకు అవకాశం ఇవ్వాలని, లేదా స్వయంగా కలెక్టర్ కాలనీని సందర్శించి సమస్యలు పరిష్కరించాలని వేడుకుంటున్నారు. గత ఏడేండ్లుగా పోరాడి ఇండ్ల స్థలాలు సాదించుకొని జీవనం కొనసాగిస్తున్నామని, కరెంట్, నీళ్ల కనీస వసతులు లేక పిల్లలతో కఠిక చీకటిలో దుర్భర జీవితం గడుపుతున్నామని జిల్లా మంత్రులు, నూతన జిల్లా అధికారులు మా సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా కమిటీ సభ్యులు కొప్పెర వెంకన్న, గ్రామీణ పేదల సంఘం జిల్లా కమిటీ సభ్యులు మంకిడి లింగరాజు, షేక్ అక్తర్ ఉన్నిషా బేగం, దంతోజు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సీనియర్ నేత పిన్నింటి రాజుకు కన్నీటి వీడ్కోలు

**నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే గుజ్జుల,తరలి వచ్చిన బిజెపి శ్రేణులు**

**పెద్దపల్లి టౌన్ జులై 02 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లాకు చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు పిన్నింటి రాజు అనారోగ్యంతో మంగళవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు కాలేయ సమస్యతో గతకొంతకాలంగా హైద్రాబాదులోని ప్రైవేటు ఆసుపత్రిలో రాజు చికిత్స పొందుతున్నారు సమస్య తీవ్రం కావడంతో నిమ్స్ కి తరలించి చికిత్స అందిస్తుండగా రాజు కన్నుమూశారు అంత్యక్రియలు స్వగ్రామమైన సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం తోటపల్లిలో నిర్వహించారు రాజు మరణవార్త తెలుసుకొని పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి రాజు భౌతికాయంపై బిజెపి జెండా కప్పి నివాళులర్పించారు రాజు మరణం పార్టీకి కార్యకర్తలకు తీరనిలోటని కన్నీటి పర్యాంతమయ్యారు బిజెపిలో వివిధ బాద్యతలను ఆయన సమర్ధవంతంగా నిరవర్తించారని పెద్దపల్లి మండల అద్యక్షుడిగా 20యేళ్ళ పాటు అందించిన సేవలు భావితరాలకు ఆదర్శమని కొనియాడారు బెజెపి సీనియర్ నేతలు మీసా అర్జున్ రావు ఠాకూర్ రాం సింగ్ వెల్లంపల్లి శ్రీనివాస్ రావు పల్లె సదానందం పర్శ సమ్మయ్య ఫహీం మౌరం నర్సింగం పెండ్యాల కరుణాకర్ పుట్ట రవి తదితరులు రాజు అంతిమక్రియల్లో పాల్గొన్నారు.



## మాదినేని రామలింగయ్యకి నివాళులర్పించిన..తల్లాడ సిపిఎం మండల కమిటీ..



**ఖమ్మం/ తల్లాడ జూలై 2 (అక్షరంన్యూస్)**

సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ తండ్రి మాదినేని రామలింగయ్య మంగళవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొన్న సిపిఎం పార్టీ తల్లాడ మండల కార్యదర్శి అయిన రామలింగేశ్వర రావు మండల కమిటీ సభ్యులు నల్లమోతు మోహన్ రావు పులి కృష్ణయ్య పులి వెంకట నరసయ్య కళ్యాణం కృష్ణయ్య సత్తెనపల్లి నరేష్ వారు ఆయన మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## రాజన్న ఆలయ అభివృద్ధిపై నిర్లక్ష్యం.....!

**బిజెపి పట్టణ అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 02 (అక్షరం న్యూస్):**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి పై ఎన్నో వాగ్దానాలు చేసి తప్పించుకున్న గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం వహిస్తుందని వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు అన్నారు ఈ సందర్భంగా సంతోష్ బాబు మాట్లాడుతూ.. గత కొంత కాలంగా కోడెల మృత్యువాత, గోశాల నిర్వహణ లోపం ,ఇంజనీరింగ్ శాఖ వైఫల్యం, వసతి గదుల సమస్యలు ,భక్తులు క్యు లైన్ సమస్యలు , శానిటేషన్ సరిగా లేకపోవడం లాంటి ఇలా అనేక సమస్యలు భక్తుల ఫిర్యాదుల వచ్చిన ప్రభుత్వం నిర్లక్ష్యం బాధాకరం రాష్ట్రంలో గ్రేడ్ 6ఎ గా గుర్తింపు ఉన్న దేవాలయానికి ఎన్నో అనుబంధ దేవాలయాలు కలిగిన డిప్యూటీ కమీషనర్ స్థాయి అధికారి కార్యనిర్వహణ అధికారిగా ఉండవలసిన ఆలయానికి అస్థాయి అధికారి కాకుండా ఎక్కడో విధులు నిర్వహించే అధికారులను కేవలం ఇంచార్జీలుగా నియమించదం దేవాదాయ శాఖ నిర్లక్ష్యానికి నిదర్శనం గత నెల రోజుల వ్యవధిలో ఇద్దరు ఈవో లు మారడం శోచనీయం ఇకనైనా ఈ ప్రభుత్వం హిందూ దేవాలయాలపై నిర్లక్ష్యం వీడి భక్తుల మనోభావాలకు అనుగుణంగా వేములవాడ దేవాలయానికి ఐఏఎస్ క్యాడర్ అధికారిని కార్యనిర్వహణ అధికారిగా నియమించి దేవాలయ పవిత్రతను,భక్తుల సొమ్మును , భక్తుల మనోభావాలను కాపాడాలని భారతీయ జనతా పార్టీలో పక్షాన ప్రభుత్వాన్ని దేవాదాయ శాఖను డిమాండ్ చేశారు.

## వికలాంగులకు విజయరమణారావు ల్యాప్ ట్యాప్‌లు పంపిణీ



**పెద్దపల్లి టౌన్ జూలై 02 అక్షరం న్యూస్**

పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహిళలు వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి నియోజకవర్గనికి చెందిన సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సిరిసిల్ల శనిక మరియు తిరుపతి ల్యాప్ ట్యాప్ లు సంస్థ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే విజయరమణారావు చేతుల మీదుగా చేతుల మీదుగా వారికి పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వికలాంగులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన కానిస్టేబుల్ కు 7 లక్షల రూపాయల చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు :

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ జూలై 2 /అక్షరం న్యూస్:**

గత సంవత్సరం డిసెంబర్ నెలలో బూర్గంపాడు వద్ద రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన ఏఆర్ కానిస్టేబుల్ శ్రీరామ్ కు మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు 7 లక్షల రూపాయల చెక్కు ను అందజేశారు. రోడ్డు ప్రమాదానికి గురై కాలు కోల్పోయిన కానిస్టేబుల్ శ్రీరామ్ చికిత్స తీసుకుని కృత్రిమ కాలు ధరించడానికి "సెంట్రల్ ఫ్లాగ్ ఫండ్" నుండి ఈ నగదును అందజేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి విధులకు హాజరవుతూ నిత్యం ప్రయాణాలు చేసే పోలీసు అధికారులు, సిబ్బంది తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ విదులు నిర్వర్తించే పోలీసు అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ ఏఓ జయరాజు, సూపరింటెండెంట్ సత్యవతి, ఆర్ఐ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధి పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలి...

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం/ తల్లాడ జూలై 2 (అక్షరంన్యూస్)

అభివృద్ధి పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో పాలేరు నియోజకవర్గంలో చేపట్టిన పనుల పురోగతి, చేపట్టాల్సిన పనుల ప్రతిపాదనలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిధ శాఖలకు సంబంధించి నియోజకవర్గంలో చేపడుతున్న పనుల పూర్తికి అధికారులు వ్యక్తిగత శ్రద్ధ చూపాలన్నారు. నియోజకవర్గ పరిధిలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖచే నియోజకవర్గ పరిధిలో సిఆర్ఆర్, ఎంఆర్ఆర్, పిఎంజిఎస్ వై, ఎస్డీఎఫ్, సాట్స్, ఎన్ హెచ్ఎం, ఎంపిలాడ్స్, డిఎంఎఫ్టి, ఏఏపిసి, పిఎంఏఏజివై, జిపి వర్క్స్, ఇజిఎస్ తదితర గ్రాంట్ల క్రింద రూ. 11904.48 లక్షల అంచనాలతో 964 పనులు మంజూరు కాగా, 577 పనులు పూర్తయినట్లు, 91 పనులు పురోగతిలో వుండగా, 296 పనులు ఇంకనూ ప్రారంభం కాలేదని తెలిపారు. పురోగతిలో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని, ఇంకనూ ప్రారంభం కాని పనులు ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు. రోడ్లు, భవనాల శాఖచే ఇతర ప్లాన్, ప్లాన్, నాన్ ప్లాన్, ఆర్డీఎఫ్, ఎస్సిఎస్డీఎఫ్, ఎస్టీఎస్డీఎఫ్, సీఆర్ఎఫ్ పద్దుల క్రింద చేపట్టిన పనుల పూర్తికి కార్యాచరణ చేసి, పనుల పరిస్థితిపై నివేదిక సమర్పించాలన్నారు. పంచాయతీ రాజ్ శాఖ నుండి రోడ్లు భవనాల శాఖ స్వాధీనం చేసుకొనే రోడ్ల ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మంజూరు కావాల్సిన, ప్రభుత్వానికి డివియేషన్ కొరకు పంపాల్సిన పనుల వివరాలు సమర్పించాలన్నారు. ఏ ఏ రోడ్లకు కేంద్రం నుండి, ఏ ఏ రోడ్లకు రాష్ట్రం నుండి నిధుల సేకరణ చేయాలో కార్యాచరణ చేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలో 13 ఆరోగ్య ఉపకేంద్రాలకు భవనాల నిర్మాణం చేపట్టగా, 9 నిర్మాణాలు పూర్తి అయినట్లు, మిగతావి ప్రగతిలో ఉన్నట్లు ఆయన అన్నారు. చెల్లింపులు హోల్డ్ లో ఉన్న పనులు, చాలా కాలం నుండి చెల్లింపులకు వేచివున్న పనుల వివరాలు సమర్పించాలన్నారు. స్థల



సమస్యలు ఉన్న పనులు శాఖల సమన్వయం తో వెంటనే పరిష్కారం చేయాలని ఆయన తెలిపారు. అభివృద్ధి పనులకు స్థల సేకరణ కు సహకరించాలన్నారు. ప్రజల నుండి స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపాలన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తికి చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వెంటనే పూర్తి చేయాలన్నారు. గ్రామ సభలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి పనులకు భూసేకరణ వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు.

ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇఇ వెంకట వేణు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, నియోజకవర్గ మండలాల తహశీల్దార్లు, పీఆర్, ఆర్ అండ్ బి శాఖల డిఇ లు, ఏఇ లు తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ప్రభుత్వ విప్....!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ,జూలై - 02 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మహాలక్ష్మి వీధిలోని గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేణుక ఎల్లమ్మ తల్లి ,బద్దీ పోచమ్మ బోనాల మహోత్సవంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు..ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు..అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు ప్రజలుపాడిపంటలతో ఆనందంగా ఉండాలని వేడుకొన్నారు..అనంతరం ప్రభుత్వ విప్ ను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు..

# బోయిన్పల్లి మండల ఎంపీడీవో కి వినతిపత్రం అందజేత....!

గృహ జ్యోతి పథకం పేదలందరికీ వర్తింపజేయాలి.
బోయిన్పల్లి మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్.



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 02 (అక్షరం న్యూస్):**
నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గృహ జ్యోతి పథకంలో భాగంగా ప్రతి పేదవాడికి 200 యూనిట్లు విద్యుత్ వరకు అమలు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి దాదాపు 8 నెలలు పూర్తి కావస్తున్న మీరు ఇచ్చిన గృహ జ్యోతి పథకం గ్రామాల్లో పేదవారికి పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. కావున మండల స్థాయిలో గ్రామాల వారిగా అర్హులైన ప్రతి పేదవాడికి గృహజ్యోతి పథకం అమలు చేయాలని ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ పక్షాన ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, ఆవుల మల్లయ్య, బొడ్డు రాజలింగం, కుడుకల మల్లయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బాగుంటేనే దేశ ప్రగతి..

**-కాంగ్రెస్ పాలనలో పెరిగిన ఆత్మ హత్యలు..**
**-రైతు భోజడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి..**
**-మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు డిమాండ్..**

**ఖమ్మం /తల్లాడ జూలై 2 (అక్షరంన్యూస్)**

రైతు బాగుంటేనే దేశం ప్రగతి పథం లో పయనిస్తుందని, కాంగ్రెస్ పాలనలో మళ్ళీ రాష్ట్రంలో ఆత్మ హత్యలు పెరిగాయని బి.ఆర్.ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మధిర అసెంబ్లీ నియోజకవర్గం లోని చింతకాని మండలం పొద్దుటూరు గ్రామం లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న రైతు భోజడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని నామ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రైతు భోజడ్ల ప్రభాకర్ ఆత్మహత్య విషయం తెలుసుకున్న నామ ఆవేదనకు చెందారు వెంటనే రైతు తండ్రి పెద్ద వీరయ్య తో చరవాణి లో మాట్లాడి, ఆత్మహత్య కు గల కారణాలు అడిగి తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామ రెవిన్యూ సర్వే నెంబర్ 276, 277లో గల బోజడ్ల ప్రభాకర్, వీరభద్రయ్య భూమిలో దగ్గర్లో గల చెరువు నుండి మొరం తోలించుకుంటే కొందరు వ్యక్తులు కక్ష పూరితంగా వ్యవహరించి రైతు పొలం లో జేసీబీ లో పొక్లెన్తో తో మట్టిని చెల్లా చెదురు చేయడం దారుణమని, రైతు ఎన్ని సార్లు అధికారాలకు విన్నవించుకున్నా ప్రయోజనం లేకుండా పోవటం శోచనీయమని నామ ఆవేదన వ్యక్తం చేసారు. రైతు ప్రభాకర్ మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన నామ వారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడం తో పాటు గా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలన్నారు. రైతు భోజడ్ల ప్రభాకర్ న్యాయం



చేయమని వేడుకున్న అతని విజ్ఞప్తి పట్ల కనుకరించకుండా రైతును ఇబ్బంది పెట్టి ఆత్మహత్య కు బాధ్యులైన వారి పై చర్యలు తీసుకునేలా ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించిటం తో వారు ఎంతటి వారు అయినా వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నామ డిమాండ్ చేసారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో లో రైతు సంక్షేమానికి కెసిఆర్ పెద్ద పీట వేశారని నామ ఈ సందర్భంగా గుర్తు చేసారు.

# బీజేఎంసీలో డ్రైనేజీ వ్యవస్థ బలోపేతానికి చొరవ : బీజేఎంసీ కమిషనర్ శరత్ చంద్ర





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 02/ అక్షరం న్యూస్ :**
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అండర్గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసేందుకు చొరవతో పని చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. మంగళవారం కమిషనర్ కార్పొరేషన్లోని 15, 16 వ డివిజన్‌లలో జెట్టింగ్ మెషిన్, డీ సిల్టింగ్ ఆటోతో అండర్గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్పొరేషన్‌లో డ్రైనేజీ పనుల్లో జాప్యం లేకుండా చూస్తామన్నారు. డివిజన్ లలో జెట్టింగ్ మెషిన్, డీ సిల్టింగ్ ఆటోతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించినట్లు వివరించారు. సమస్య ఉన్న వద్ద అన్ని మిషన్ హోల్స్ తెరిచి అందులో ఉన్న మట్టిని తొలగించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో డ్రైనేజీ లోకి సఫాయి సిబ్బంది దిగకూడదని వారికి సూచించారు. అనంతరం 15 వ డివిజన్ లో డోర్ టూ డోర్ చెత్త సేకరణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, యూజీడీ ఇంచార్జి జవాన్ సావిత్రి, శానిటరీ జవాన్లు మల్లేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానస్పదంగా ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న దళిత యువకుడు...

**-విరిగిపోయిన చెట్టుకొమ్మకు ఉరి వేసి హాత్మహత్యలా చిత్రీకరించారని ఆరోపణలు...**
**-ఐదు రోజులుగా కనిపించని వంగూరి మురళి...**
**-ఇంటి సమీప జామాలతోటలో శవమై కనిపించాడు...**
**-మురళి మృతిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు...**
**-సంఘటన స్థలాన్ని చేరుకొని కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసులు...**

మహబూబాబాద్ /గార్ల /జులై 2/అక్షరం న్యూస్...

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లక్ష్మీనరసింహాపురం గ్రామ దళిత యువకుడు వంగూరి మురళి అనుమానస్పదంగా ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మురళి మరణం ఆ గ్రామాన్ని ఒక్కసారిగా ఉలిక్కి పడేలా చేసింది. మృతిని తల్లి వంగూరి ఎల్లమ్మ గ్రామస్తులు చెప్పిన వివరాల ప్రకారం లక్ష్మీ నరసింహాపురం చెందిన వంగూరి మురళి వృత్తిరీత్యా పక్క గ్రామమైన ముత్యాలమ్మ గూడెంలో ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తుంటాడు. అదే గ్రామానికి చెందిన వివాహితీతో గత కొంతకాలం క్రితం పరిచయం ఏర్పాడి ప్రేమగా మారి పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాడని, అలాగే గతంలో ఆ వివాహితీకి సంబందించిన బంధువులు మురళిని రెండు సార్లు కొట్టి పంచాయితీ పెట్టారాని తెలిపారు. ఇదిలా ఉండగా తనకు ఇద్దరు పిల్లలు,నాలుగు పదుల వయస్సు ఉండడంతో మురళి కుటుంబ సభ్యులు ఆమెతో పెళ్లి వద్దని మందలించారు. దీంతో మనస్థాపానిగురై గత నెల 28 న సాయంత్రం ఇంట్లో నుండి వెళ్ళిపోయి తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల ఉన్న బంధువులకు సమాచారం అందించారు అయినా ఎటువంటి ఆచూకీ లభించలేదు. అయితే మంగళవారం తెల్లవారుజామున ఇంటి సమీపంలో గల జామాలతోటలో చెట్టు కొమ్మకు వేలాడుతూ కనిపించడంతో గ్రామస్తులు దిగ్భ్రాంతికి గురయ్యారు. దీంతో మృతిని తల్లి ఎల్లమ్మ, బంధువులు,గ్రామస్తులు మురళి చనిపోయేంత పిరికివాడు కాదని, ఆ వివాహీతికి సంబందించిన వారే మురళిని చంపి విరిగిన కొమ్మకు వేలాడదీసి ఉరిలా చిత్రీకరిస్తున్నారని బాధితులు పలు అనుమానాలను వ్యక్తం చేశారు. దీంతో విషయం తెలుసుకున్న స్థానిక గార్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేపట్టారు.



# శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో భజన బృందం ఆధ్వర్యంలోఆటో డ్రైవర్ లతీఫ్ కు సన్మానం..

**ఖమ్మం/వైరా జూలై 2 (అక్షరంన్యూస్)**

వైరా మండలం సిరిపురం గ్రామానికి చెందిన నిరుపేద ఆటో డ్రైవర్ లతీఫ్ తన ఆటోలో గత నాలుగు సంవత్సరముల నుండి గర్భిణీ స్త్రీలను ఎల్లవేళలా తన ఆటోలో ఉచితంగా ప్రభుత్వ ప్రైవేటు హాస్పటల్ కు తీసుకువెళ్లి టెస్టులు అనంతరం వారి ఇంటి వద్ద కు చేర్చి తన ఔదార్యం చాటుకొనుచున్నాడు అతనికి స్నానాల లక్ష్మీపురం శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో భజన బృందం వారిచే శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్. నూతి వెంకటేశ్వరరావు సంగెపు కృష్ణ సంగెపు రామకృష్ణ దరిపల్లి శ్రీనివాసరావు దురిశెట్టి ఉదయ్ సత్యం. పిచ్చేశ్వరరావు. కృష్ణకుమారి. పొట్టపల్లి నాగేశ్వరరావు తాళ్లూరి పుల్లారావు మైబుజానీ మోరంపూడి మోహన్ రావు కొనకాల వెంకటేశ్వరరావు పూజారి చంద్రశేఖర్ శర్మ , నారపనేనిపల్లి ముద్దునూరు రంగాపురం భక్తులు పాల్గొన్నారు.



# ఇరువైఎకరాల లోపు రైతు భరోసా అందించాలి

## రైతులకు సకాలంలో పెట్టుబడి సాయం అందించాలి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జూలై 2: రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద రైతులకు సకాలంలో పెట్టుబడి సాయం అందించాలని నిడిగొం డ పీఏసీఎస్ చైర్మన్ గంగిడి నర్సింహ్మా రెడ్డి అన్నారు. మండలంలోని నిడిగొండ, కంచనపల్లి పీఏసీఎస్ ఆద్వర్యంలో రైతు వేదికలలో రైతు భరోసాపై మంగళవారం రైతులతో నిర్వహించిన అత్యవసర సర్వసభ్య సమావేశాలకు చైర్మన్లు గంగిడి నర్సింహ్మా రెడ్డి, చీమలపాటి రవిందర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా రైతు భరోసాపై పలువురి రైతుల సలహాలు, సూచనలు, అభిప్రాయాలను సేకరించారు. కొందరు రైతులు ఇరువై ఎకరాల లోపు సాగు భూములకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని, రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములు, కుంటలు, చెరువు శిఖం భూములకు ఇవ్వొద్దని అన్నారు. రైతులు సూచించిన సలహాలు, సూచనలను ప్రభుత్వానికి నివేదిస్తామని సమావేశాలకు హాజరైన జిల్లా సహకార సంఘం అధికారులు తెలిపారు. సమావేశంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి. జిల్లా సహకర సంఘం సహాయక అధికారి మురళి, జిల్లా సహకార సంఘం రిజిస్ట్రార్ దివ్య, వ్యవసాయ అధికారి కాకి శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ లు కళ్యాణి, స్వాతి, నీలం సుస్మిత, వైస్ చైర్మన్లు బొక్క రామచంద్రయ్య, మూడు ధర్మ, డైరెక్టర్లు అయిత జయ రాములు, మహేష్, కరుణాకర్ రెడ్డి, సౌందర్య, దామోదర్ రెడ్డి, సీఈఓ లు ప్రశాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు




# బిఎస్పి సెంట్రల్ కోఆర్డినేటర్ లను కలిసిన వేములవాడ నియోజకవర్గ అధ్యక్షుడు....!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 02 (అక్షరం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలో బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేయడానికి హైదరాబాద్ కు వచ్చిన సెంట్రల్ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యుడు అశోక్ సిద్ధార్థతో పాటు నితిన్ సింగ్ ను వేములవాడ నియోజకవర్గ అధ్యక్షుడు గసికంటి అరుణ్ కలిశారు.ఈ సందర్భంగా హైదరాబాద్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని ముఖ్య అతిథులకు స్వగతం పలికి పుష్పగుచ్ఛన్ని అందజేశారు.ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంతో పాటు వేములవాడ నియోజకవర్గంలో కూడా బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు.అలాగే వేములవాడ లో పార్టీని బలోపేతం చేయడానికి రాష్ట్ర నాయకత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు.ఉచిత హామీల పేరుతో కాంగ్రెస్ బిజెపి పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయని అన్నారు.అధికార పార్టీల తప్పులను ఎత్తి చూపి ప్రజలకు అండగా బహుజన సమాజ్ పార్టీ ఉంటుందని అన్నారు.అనంతరం పలు అంశాలపై చర్చించినట్టు తెలిపారు.



# పట్టణ అభివృద్ధికి మౌలిక వసతులు కలిగించడమే లక్ష్యం ఎమ్మెల్యే

- ముస్సిపల్ లో ప్రతి వార్డుకి సీసీ రోడ్డు డ్రైనేజీ విద్యుత్ సమస్య లేకుండా తీర్చిదిద్దుతాం
- వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా 4వ 23వ వార్డులో పర్యటన



పెద్దపల్లి టౌన్ జూలై 02 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణాన్ని వార్డులను సుందరీ కారణంగా తీర్చిదిద్దుతామని రాబోయే రోజుల్లో టెండర్లను పిలిచి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతామని అన్నారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు వార్డ్ సందర్శనలో భాగంగా మంగళవారం ఉదయం 4వ వార్డు మరియు 23 వ వార్డులలో పర్యటించారు కాలనీవాసులు పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రైనేజ్ సమస్య మంచినీటి సమస్య రోడ్లు ఇతరత్రా పనులు పెండింగ్ ఉన్న మాట వాస్తవమని రానున్న నాలుగైదు నెలల్లో అన్ని పనులు పూర్తి చేయడం జరుగుతుందని కాలనీ సమస్యలు ప్రతి ఒక్కటి నమోదు చేసుకోవడం జరుగుతుందని అట్టి పనులను పూర్తి చేసిన తర్వాత మళ్లీ పరిశీలించడం జరుగుతుందని ఎక్కడ కూడా పొరపాట్లు జరగకుండా నాణ్యమైన సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మించడం జరుగుతుందని అలాగే నిరుపేద కుటుంబలు ఎవరైనా ఉన్నటువంటి వారికి గుంట స్థలం ఉన్నట్లయితే 5 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని రాబోయే నాలుగున్నర సంవత్సరాలలో పెద్దపల్లి పట్టణంలో నిరుపేదలైన ప్రతివారికి అన్ని విధాలా ఆదుకోవడం జరుగుతుందని అయ్యప్ప గుడి నుండి మిషన్ హై స్కూల్ స్కూల్ వరకు రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని రోడ్డుపై ఉన్నటువంటి విద్యుత్ స్తంభాలను 15 రోజుల్లో అనువైన స్థలంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని 5 వార్డు కాలనీ అభివృద్ధి చెందుతున్న సందర్భంలో అవార్డులో కూడా రోడ్లు డ్రైనేజీలు అవసరం ఉన్నందున రానున్న రోజుల్లో నెలరోజులలో టెక్నికల్ శాంక్షన్ తీసుకుని టెండర్లు పిలిచి అట్టి పనులను కూడ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు వార్డులో పెండింగ్ లో ఉన్న మిషన్ భగీరథ పైపు లైన్ పనులు లీకేజ్ పనులను త్వరలోనే పూర్తి చేయాలని ముస్సిపల్ కమిషనర్ మరియు ఏఈ ఆదేశించారు 4వ వార్డులో పర్యటన సందర్భంగా ఆవార్డు కౌన్సిలర్ క్రీశే,, కొంతం శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈకార్యక్రమంలో ముస్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఏఈ సతీష్ వార్డు కౌన్సిలర్ తాడూరి పుష్పకళ శ్రీమాన్ మరియు పట్టణ వార్డు కౌన్సిలర్లు ముస్సిపల్ సిబ్బంది విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు

## భూ సర్వే పనులు సకాలంలో పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**



పెద్దపల్లి, ప్రతినిధి జూలై– 02: అక్షరం న్యూస్

జిల్లాలో ఉన్న భూ సమస్యల పరిష్కారం, వివిధ ప్రాజెక్టుల భూ సేకరణ సంబంధించిన భూ సర్వే ప్రక్రియ వేగవంతంగా సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో భూ సర్వేపై మండల సర్వే అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి భూ వివాదాల పరిష్కారం కోసం సరిహద్దు సర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఎన్టిపిసి భూ సేకరణ నిమిత్తం సదరు భూములు ఎవరి ఆధీనంలో ఉన్నాయో తెలియజేస్తూ ఎంజాయ్మెంట్ సర్వే రైతుల వారీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. భూ సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని మహిళా మృతి



పెద్దపల్లి రూరల్ జూలై 2 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామం లో ప్రమాదం చోటుచేసుకుంది. అందుగుల పల్లె గ్రామానికి చెందిన ఆరే సదయ్య తన భార్యతో ద్విచక్ర వాహనం పై పెద్దపల్లి వైపు వస్తుండగా ఎదురుగా వస్తూ ట్రాక్టర్ ఢీకొని సదయ్య భార్య మృతి చెందింది... ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గోర్ బోలి భాషను రాజ్యాంగంలో చేర్చాలి...

- ఎస్సీ, ఎస్టీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి...
- గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ అమలు చేయాలి...
- ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలి...
- నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి...
- లంబాడిల రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి.
- ఎల్ హెచ్ పీ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ పిలుపు...



మహబూబాబాద్ /గార్ల /జులై 2/అక్షరం న్యూస్...

లంబాడి హక్కుల పోరాట సంఘం (ఎల్ హెచ్ పి ఎస్) ఆధ్వర్యంలో జులై 13,14 తేదీలలో జరిగే రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ భీమానాయక్ పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు భీమానాయక్ మాట్లాడుతూ,ఎన్ని ప్రభుత్వాలు మారినా దేశంలో, రాష్ట్రంలో లంబాడిలు,గిరిజనులు,దళితులపై దాడులు ఆగడం లేదని, హక్కుల కోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతో వుందని తెలిపారు.మా తండాలో మా రాజ్యం రావాలని ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో గత 25సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంగా తండాలను గ్రామపంచాయతీలుగా సాధించుకున్నామని, కానీ తండాల అభివృద్ధి ఏమాత్రం నోచుకోలేదని అవేదన వ్యక్తం చేశారు.తండాలో అభివృద్ధి చెందాలంటే ప్రతి తండాకు కోటి రూపాయలు నిధులు కేటాయించి, రెవెన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించాలని, దాంతోపాటు గోర్ బోలి భాషను రాజ్యాంగంలో చేర్చాలని భీమా నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, గిరిజన దళితులపై జరుగుతున్న దాడులపై ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలని కోరారు.ఎస్సీ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో లంబాడీల ఓట్లు ద్వారా ప్రభుత్వాలు ఏర్పాటవుతున్నాయి తప్ప, లంబాడీలను గుర్తించడంలో సముచిత స్థానం కల్పించడంలో విఫలమవుతున్నారని తెలిపారు. రాజ్యాధికారం రావాలంటే లంబాడీలు చైతన్యవంతం కావాలని, వారికి రాజకీయ శిక్షణ తరగతుల అవసరమని భీమా నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ మహబూబాబాద్ జిల్లా సలహాదారులు బానోత్ విష్ణు నాయక్, ఇల్లందు నియోజకవర్గ నాయకులు గుగులోతు గణేష్ నాయక్,ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షుడు శివ వర్మ నాయక్,పార్లమెంట్ ఇంఛార్జి రాందాస్ నాయక్,డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మంగిలాల్ నాయక్,వీరన్న నాయక్,సోమ్లు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం లక్ష్యాలను పూర్తి చేయాలి...





- లెనిన్ వత్సల్ టోప్పో మహబూబాబాద్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

మహబూబాబాద్ /గార్ల /జులై 2/అక్షరం న్యూస్...

బయ్యారం మండలంలోని బయ్యారం, సంతులాల్ పోడు గ్రామపంచాయతీ లలో జులై చివరి వరకు హరితహారం లక్ష్యాలను పూర్తి చేయాలనీ మహబూబాబాద్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో సంబంధిత అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల పరిధిలోని బయ్యారం, సంతులాల్ పోడు గ్రామపంచాయతీ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.సంతులాల్ పొడ్ తండ గ్రామపంచాయతీనీ సందర్శించి గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. బయ్యారంలో ఉపాధి హామీ పనుల పర్యవేక్షణలో భాగంగా వెజిటేబుల్ పాండాస్ ను సందర్శించారు అనంతరం సంతులాల్ పోడ్ తండ లో గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి, ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లలతో ముఖాముఖిగా సంభాషించారు.హరితహారం లక్ష్యాలను జూలై చివరి కల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, బయ్యారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసరావు, మండల పంచాయతీ అధికారి ఆర్. రఘుపతి రెడ్డి, పంచాయతీ



కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డీలక్స్ బస్సుల లో ప్రయాణించే మహిళలకు శుభవార్త తెలిపిన డిపో మేనేజర్....!



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై – 02 (అక్షరం న్యూస్):

టి జి ఎస్ ఆర్ టి సి వేములవాడ డిపో నుండి జేబీఎస్ కు నడిచే డీలక్స్ బస్సుల లో మహిళ ప్రయాణికులందరికీ శుభవార్త మంగళవారం (02/07/2024) నుండి డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళా ప్రయాణికుల కు లక్కీ డ్రా ద్వారా బహుమతులను అందించాలని నిర్ణయించడం జరిగినది ఇందుకు గాను మహిళా ప్రయాణికులు తాము ప్రయాణించిన టికెట్ వెనక తమ పేరు సెల్ నెంబర్ రాసి బస్సుల్లో డ్రైవర్ వెనకాల పెట్టబడిన లక్కీ డీప్ డ్రా బాక్స్ నందు తమ టికెట్లు వేయగలరని కోరడం జరిగినది ఇట్టి లక్కీ డీప్ డ్రా బాక్స్ లను ప్రతి 15 రోజులకు ఒకసారి తీసి డ్రా ద్వారా విజేతలైన ప్రథమ ద్వితీయ మరియు తృతీయ బహుమతులను అందించాలని. వి సి అండ్ ఎండి శ్రీ వి సి సజ్జనార్, ఆదేశానుసారం ప్రతినెల ఒకటో తారీకు మరియు 16వ తారీకు ఇట్టి లక్కీ డీప్ డ్రా బాక్సులను ఓపెన్ చేసి బహుమతులను అందజేయడం జరుగుతుందని ఒక ప్రకటనలో డిపో మేనేజర్ శ్రీ చేరాల మురళీకృష్ణ తెలిపినారు. బస్సులలో ప్రయాణించే మహిళలందరూ ఇట్టి సదావకాశాన్ని వినియోగించుకొని సురక్షిత ప్రయాణాన్ని కొనసాగించి తమ గమ్య స్థానాలకు సురక్షితంగా చేరాలని కోరుతూ డిపో మేనేజర్ వేములవాడ.

## లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో వైద్యులకు సన్మానం




శేరిలింగంపల్లి జూలై 2 అక్షరం న్యూస్ ప్రతినిధి అంతర్జాతీయ వైద్య దినోత్సవం పురస్కరించుకొని శేరిలింగంపల్లి ప్రభుత్వ వైద్యశాలలో పలువురు వైద్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్లు దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం వైద్య కేంద్రంలో శాలువా తో పాటు బోకే అందచేసి వైద్య వృత్తిలో చేసిన సేవలను లయన్స్ క్లభ్ రీజియన్ చైర్మెన్ నందికంది కరుణాకర్ గౌడ్ కొనియాడారు. వైద్య రంగంలో సేవలు అందచేస్తున్న వైద్యులను సన్మానించుకోవడం ఆదృష్టంగా భావిస్తున్నట్లు లయన్ కరుణాకర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ జోన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్, లయన్స్ క్లభ్ ఆఫ్ శేరిలింగంపల్లి ఆద్యక్షుడు ప్రసాద్,కార్యదర్శి, లక్ష్మీనారాయణగౌడ్, ట్రెజరర్ గండి చెర్ల జనర్దన్ రెడ్డి అశోక్ గౌడ్, స్వర్ణ లత తదితరులు పాల్గొన్నారు .

## ఆర్జీ1లో స్క్రాప్ పట్టుకున్న సింగరేణి సెక్యూరిటీ



జ్యోతి నగర్ జులై 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఆర్జీ1లో స్క్రాప్ పట్టుకున్న సింగరేణి సెక్యూరిటీఆర్జీ1, జిడికె1 ఇంక్లైన్ లో స్క్రాప్ దొంగలు, ఆటో ట్రాలీ ని డ్యూటీలో ఉన్న సెక్యూరిటీ గార్డ్ మౌలానా, షిఫ్ట్ జమేదార్ యాట ఓదెలు, సింగరేణి సెక్యూరిటీ ప్రత్యేక బృందం పట్టుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున స్క్రాప్ ఎత్తుకెళ్తున్న ఇద్దరు దొంగలతో పాటు స్క్రాప్, ఆటో ట్రాలీ పట్టుకొని సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి ఆదేశాలతో 1టౌన్ పోలీసులకి అప్పగించారు. జూనియర్ ఇన్స్పెక్టర్లు ఉమేష్, అక్బర్ ఆలీ ఉన్నారు.

## గుర్తు తెలియని రైలు నుంచి పడి వ్యక్తి మృతి

**రఘునాథపల్లి-ఇప్పగూడ రైల్వే స్టేషన్ల మధ్య ఘటన**



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జూలై 2: సికిందారాబాద్ నుండి వరంగల్ వైపు వెళ్లే గుర్తు తెలియని ఎక్స్ ప్రెస్ రైలు నుండి కింద పడి విజయ వాడకు చెందిన రెడ్డి నాగేశ్వర రావు (55) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన రఘునాథపల్లి-ఇప్పగూడ రైల్వే స్టేషన్ల మధ్య మండలంలోని గోవర్ధనగిరి శివారులో మంగళవారం చోటు చేసుకుంది. మృతుని వద్ద లభించిన అతని డ్రైవింగ్ లైసెన్స్ ఆధారంగా మృతుడి డ్రైవర్ పని చేస్తున్నట్లు, విజయవాడలోని పున్నమి తోటకు చెందిన వాడిగా గుర్తించామని జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ రమణా రెడ్డి తెలిపారు. మృత దేహాన్ని జనగామ జిల్లా ఆస్పత్రి మార్చురీకి తరలించినట్లు జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి, కానిస్టేబుల్ నరేష్ తెలిపారు

## రోడ్డు ప్రమాదాల నివారణపై ఆటో డ్రైవర్లు, అవగాహన



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -02(అక్షరం న్యూస్ )

జిల్లా ఎస్పీఅఖిల్ మహాజన్ ఆదేశాలతో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని ముస్తాబాద్ మండల కేంద్రం లో ఎస్సై శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండ్ లో ఆటో డ్రైవర్ల తో సమావేశం ఏర్పటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వాహనాలు నడిపే డ్రైవర్లతో మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. తమ వెనుక కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని గుర్తుపెట్టుకుని ఆటోలు సురక్షితంగా నడుపుకోవాలన్నారు. లైసెన్స్‌లు తప్పకుండా తీసుకోవాలన్నారు. తాగి వాహనాలు నడపవద్దని,. ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఆటోలను నడపాలని, ఆటో రిజిస్ట్రేషన్ నెంబర్ కనబడేలా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు ఆటోలో డ్రైవర్? పక్క సీట్లను తొలగించాలని, ఐదుగురు కంటే ఎక్కువ ప్రయాణికులను ఆటోలో తీసుకెళ్లరాదని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. , డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలతో పాటు యూనిఫాం ధరించాలన్నారు.నిబంధనలు పాటించని ఆటో డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# అవోపా వారిచే ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు....!



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 02 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఆవోపా యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం రోజున డాక్టర్స్ డే ను పురస్కరించుకొని పట్టణంలోని ఆర్యవైశ్య డాక్టర్లకు చిరు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి యూనిట్ అధ్యక్షులు వంగళ మహేశ్ మాట్లాడుతూ కనిపించని దేవతల కన్నా, ప్రాణదాతలు ఆరోగ్య ప్రదాతలు అయిన డాక్టర్లను ఈ సందర్భంగా సన్మానించుకోవడం సంతోషంగా ఉందని ,కరోనా సమయంలో వారు చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోహర్, డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ మధు, డాక్టర్ నిషిత ,డాక్టర్ శ్రీనివాస్ ,డాక్టర్ పద్మలత ,డాక్టర్ సంతోష్ కుమార్ ,డాక్టర్ సత్యనారాయణ, వార్ల ను ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే టాక్స్ కన్సల్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న చేపూరి వినయ్ కుమార్ ని కూడా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో



అధ్యక్షులు వంగళ మహేశ్, కోశాధికారి అమేటి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు గంప లక్ష్మీనారాయణ, పాత సావిత్రి , గజవాడ శ్రీనివాస్, సిద్ధంశెట్టి వేణు, మాడిశెట్టి గణేష్ , పాల్తేపు స్వరాజ్,ఐత వెంకటేశ్వర్లు, చేపూరి గణేష్, మాడిశెట్టి మహేష్ మరియు ఆవూపా సభ్యులు పాల్గొన్నారు.

# భారీగా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు...!

- **నిందుతుని వద్ద 14.590 కిలోల గంజాయి సీజ్.**
- **అక్రమంగా గంజాయి సేవించిన, విక్రయించిన, కలిగి ఉన్న కఠిన చర్యలు తప్పవు.**
- **ఎస్పీ అఖిల్ మహాజన్.**




రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 02 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ.ఒడిశా రాష్ట్రానికి చెందిన పుర్టీ బిర్ష అనే వ్యక్తి ఒడిశా రాష్ట్రం లోని నబరంగాపూరు నుండి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుగోలు చేసి అక్కడి నుండి వేములవాడ, సిరిసిల్ల చుట్టుపక్కల ప్రాంతాలలో గంజాయికి అలవాటు పడిన వారికి ఎక్కువ ధరకు అమ్మడానికి వేములవాడ పట్టణ పరిధిలోని చెక్కపల్లి రోడ్ వైపు నడుచుకుంటూ తేదీ 01.07.2024 రోజున మద్యాహ్న సమయంలో వస్తున్నాడన్న నమ్మదగిన సమాచారం మేరకు వేములవాడ పోలీసులు అట్టి వ్యక్తిని చెక్కపల్లి రోడ్ లోని పెద్దమ్మ గుడి దాటినా తరువాత పట్టుకొగా అతని వద్ద ఉన్న నిషేదిత 14.590 కీలోల గంజాయిని సీజ్ చేసి పై వ్యక్తుని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

జిల్లాలో గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, గంజాయి కొన్న, సేవించిన, రవాణా చేసిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి, డయల్ 100 కి సమాచారం అందించి గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.

### జిల్లాలో అక్రమ గంజాయి పై జిల్లా పోలీస్ ఉక్కుపాదం

యువత డ్రగ్స్ భారిన పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని,గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి అక్రమ గంజాయి రవాణాపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నారని, 2024 సంవత్సరంలో ఈ రోజు వరకు జిల్లాలో 41 కేసులలో 99 మందిని అదుపులోకి 34 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.జిల్లాలో గంజాయి కి అలవాటు పడిన వారిని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి గంజాయి వలన కలుగు అనర్ధాలపైన ,ఒకసారి కేసుల పాలైతే జరిగే నష్టాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు.గంజాయి కి అలవాటు పడి మనుకోలేని స్థితిలో ఉన్నవారికోసం జిల్లాలో డి ఆడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసి వైద్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, ఎస్ ఐ లు ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు..






## స్ఫూర్తి అవార్డు గ్రహీతలకు సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

జ్యోతి నగర్ జూలై 2: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం నగేష్- ప్రమీల దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఇటీవల వసుంధర విజ్ఞాన వికాస మండలి వారు రాష్ట్రస్థాయి స్ఫూర్తి పురస్కారాన్ని అందించిన విషయం తెలిసిందే. కాగా మంగళవారం సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యులు మాదరవేణి మధు చీమల ఆనంద్ ఆధ్వర్యంలో దుర్గం నగేష్-ప్రమీల దంపతులను పూలమాలలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమార్షల్ దుర్గం నగేష్- ప్రమీల దంపతులు రాజకీయాలకు సంబంధం లేకుండా తమ సంపాదనలో కొంత భాగం పేద ప్రజల కోసం కేటాయించి విద్యా ,వైద్యం, ఉపాధితోపాటు కరోనా సమయంలో ఎంతోమంది పేదలకు, కరోనా బాధితులు కూరగాయలు, నిత్యవసర సరుకులు, బ్లడ్, ఫాస్మా, మందులు పంపిణీ చేశారని కొనియాడారు. నిజాయితీగా పని చేస్తూ ఉన్న వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుంది, ఇలాంటి ఉత్తమ పదవులు , అవార్డుల మరెన్నోభవిష్యత్ లో పొంది ఆదర్శంగా నిలువాలని ఆకాంక్షించారు. అనంతరం అవార్డు గ్రహీత దుర్గం నగేష్ దంపతులు మాట్లాడుతూ స్ఫూర్తి అవార్డును పొందడం చాలా ఆనందంగా ఉందన్నారు. సమాజ సేవ చేయడంలో మరింత బాధ్యత పెరిగింది అన్నారు. అవార్డు సమతా ఫౌండేషన్ సభ్యులందరిని తెలిపారు. తమ సమతా ఫౌండేషన్ ద్వారా చేసిన సేవలను గుర్తించి స్ఫూర్తి పురస్కారాన్ని అందించిన వసుంధర విజ్ఞాన వికాసం మండలి చైర్మన్ వైద్యుల మధుకర్ రెడ్డికి, సామాజిక కార్యకర్త, రిటైర్డ్ పోలీస్ దేవి లక్ష్మి నరసయ్య కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చీదురు వసంతరావు, ముడిమడుగుల సురేష్, కుమ్మరి యువరాజ్ , చందనగిరి శివప్రసాద్, జిమ్మిడి అశోక్, దూట అరుణ్ కుమార్, దొడ్డే శ్రీనివాస్ వర్మ, సుధాకర్, రాజేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు



# వైభవంగా శ్రీ ఉమా మహేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవం



జ్యోతి నగర్ జూలై 02 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : ఎన్టీపీసీ టౌన్ షిప్ వైకుంఠపురం లోని హరిహర దేవాలయం ప్రాంగణం లో శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శోభకృత నామ సంవత్సర, జేష్ఠ బౌల ధిష్మ ఏకాదశి , ద్వాదశి ప్రతి సంవత్సరం ఈ మాస తిథులలో శ్రీ ఉమామహేశ్వర స్వామి వారు ప్రతిష్ఠ అయినా రోజు సందర్భంగా వార్షికోత్సవాలు వైభవోపేతంగా చేస్తున్నామని ఆలయ పూజారి బ్రహ్మశ్రీ రాంపల్లి వామన శర్మ తెలిపారు. మొదటి రోజు యాగశాల యందు క్షేత్ర పాలక మండపం, నవగ్రహ మండపం, వాస్తు మండపం, బ్రహ్మ కలశ ప్రతిష్టాపన చేసి సాయంత్రం ధ్వజారోహణ , అంకురారోహన శివ కళ్యాణం జరిపినట్లు తెలిపారు.నేడు మంగళవారం రెండవ రోజు మహాన్యాస రుద్రాభిషేకం, గణపతి హోమం, వాస్తు హోమం, రుద్ర హోమం, శుక్తాల హోమం చేసి సాయంత్రం ధీపోత్సం , 58 కలశాల ప్రతిష్టాపన, ఉత్సవ మూర్తుల డోలోత్సవం జరుగుతాయి అని తెలిపారు. మూడవ రోజు బుధవారం ఉత్సవమూర్తులకు , 58 కళాశాలకు అభిషేకం, హోమం పూర్ణాహారతి తదనంతరం నిత్య పూజ ద్వార గిరి ప్రదక్షిణ ఉంటుంది అని తెలిపారు అలాగే వేద పండితులు శ్రీ సత్యనారాయణ సిద్ధాంతి వారి చే బ్రహ్మోత్సవాల గురుంచి ప్రవచనం ఉంటుంది అని శ్రీ రాంపల్లి వామన శర్మ గారు తెలిపారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పండితులు శ్రీ హరి శర్మ, రుద్రభట్ల శ్రీకాంత్ , గంగాధర శాస్త్రి, మారుపాక శ్రీకాంత్, ధర్మకర్త గిరి , మాజి కార్పొరేటర్ కోలాని కవిత, అఖిలభారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ్యుడు జనగామ తిరుపతి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలు విజయవంతం చేయాలి..

**జెగ్గాని మల్లేశం యాదవ్**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -02(అక్షరం న్యూస్ )

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభను ఈనెల నాలుగో తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లో వాసవి కళ్యాణ మండపంలో ఉదయం 11 గంటలకు జరుపబడునుఅని, జిల్లా కేంద్రంలో జరిగే వర్ధంతి సభకు ముస్తాబాద్ మండలము లోని అన్ని గ్రామాల యాదవ గొల్ల కుర్మా సభ్యులు అందరూ తరలి రావాలని రాజన్న సిరిసిల్ల జిల్లా దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు జెగ్గాని మల్లేశం పిలుపునిచ్చారు. స్థానిక ముస్తాబాద్ మండల కేంద్రం లో గ్రామపంచాయతీ ముందు యాదవ సోదరులతో కలిసి దొడ్డి కొమురయ్య వర్ధంతి గోడ ప్రతిని ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రహితంగా పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అమరత్వం పొంది 78వ సంవత్సరాలు అవుతున్నందున జిల్లా కేంద్రంలో సబ్బండ వర్గాల రాజకీయాలకు అతీతంగా దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని సన్మా హక కమిటీ నిర్ణయించడం జరిగిందని, ఈ సందర్భంగా 78వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించాలని జిల్లా కేంద్రంలో కళ్యాణ మండపంలో సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు

భూమి కోసం, ముక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం జమీందారుల, జాగిరి దారుల, భూస్వాములపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని వారు అన్నారు. ఆయన ఆశయ సాధన కొరకు మనమందరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ముస్తాబాద్

మండల యాదవ గొల్ల కుర్మా సంఘము అధ్యక్షులు రాగం నాగరాజు. తడెపు రవి, తడెపు ఎల్లం, యాది మల్లేష్, చెవుల మల్లేష్, బైతి నవీన్,యాదవ గొల్ల కుర్మా సభ్యులు పాల్గొన్నారు

# జోనల్ కమీషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి జూలై 2 అక్షరం న్యూస్ ప్రతినిధి శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉపేందర్ రెడ్డి ని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి అభినందనలు తెలియజేసారు. కార్పొరేటర్ తో పాటుగా మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, కృష్ణ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శేరిలింగంల్లి డివిజన్ లో నెలకొన్న పలు సమస్యలను, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమీషనర్ తో చర్చించామని అన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ సానుకూలంగా స్పందించారని, త్వరతగతిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు.

# పునః ప్రారంభించారు.. మూసేశారు

**విద్యార్థులు లేక మళ్ళీ మూతపడ్డ గొల్లపల్లి పాఠశాల**




హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 02(అక్షరం న్యూస్):

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో రకాల సదుపాయాలను కల్పిస్తున్నప్పటికీ విద్యార్థులు లేక పాఠశాలలు వెలవెలబోతున్నాయి. విద్యార్థుల లేమితో పాఠశాలలు మూతబడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు లేకపోవడంతో గతంలో మూతపడింది. గత నెలలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మూతబడ్డ పాఠశాలలను మళ్లీ రీ ఓపెన్ చేశారు. అందులో భాగంగా గొల్లపల్లి గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించి 15 మంది విద్యార్థులతో గ్రామంలోని పాఠశాలను మళ్ళీ రీ ఓపెన్ చేశారు. కానీ నేడు ఆ పాఠశాల విద్యార్థులు లేకపోవడంతో మళ్లీ మూతపడింది. ఏండ్లుగా మూతపడ్డ గొల్లపల్లి ప్రభుత్వ పాఠశాలను మళ్లీ విద్యాధికారులు రీ ఓపెన్ చేసిన గ్రామస్తులు వారి పిల్లలను పంపించడానికి ఆసక్తి చూపించడం లేదు. దీనిపై మండల విద్యాధికారి వెంకటేశ్వర్లను వివరణ కోరగా పాఠశాలను పునః ప్రారంభించి ఒక ఉపాధ్యాయురాలిని నియమించిన విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల్ని పంపించడం లేదని, విద్యార్థులు లేకపోవడంతో పాఠశాలను మళ్లీ మూసేసినట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యాధికారులు, ఉపాధ్యాయులు సరైన అవగాహన కల్పించకపోవడం వల్లే ప్రభుత్వ పాఠశాల మళ్ళీ మూతపడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# ఆపరేషన్ ముస్కాన్- నిర్వహణ పై సమీక్ష సమావేశం





- **బాలకార్మికుల వివరాలు తెలిస్తే సమాచారం ఇవ్వండి**
- **బాల కార్మికుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు: పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,**

జ్యోతి నగర్ జులై 2 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

జూలై 1 నుండి 31 వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్-% శ% నిర్వహణ గురించి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) అద్యక్షతన పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ఆపరేషన్ ముస్కాన్-%శ% టీమ్ పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు తో సిపి కార్యాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... గతంలో నమోదైన కేసుల డేటా ఆధారంగా పిల్లలు బాల కార్మికులగా పనిచేస్తున్న హాట్ స్పాట్స్ పై నిఘా ఉంచాలి. గతంలో రెస్క్యూ చేసిన పిల్లల యొక్క పరిస్థితి గురించి అడిగి తెలుసుకోవాలి. స్కూల్ డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి వారిని మరల స్కూల్ లలో చేర్పించాలి అదేవిధంగా ఆరోగ్య పరిస్థితి బాగాలేని పిల్లల ను గుర్తించి వారిని సంబంధిత హాస్పిటల్లో చేర్పించి పరిక్షలు నిర్వహించి, చికిత్స అందేలా చూడాలి. ప్రతి షాప్స్ వద్ద లిబాల కార్మికులు లేరులి బోర్డ్స్ ఏర్పాటు చేపించాలి. బాల్య వివాహాల చేయడం నేరం. బాల్య వివాహలపై అవగాహన కల్పించాలి. 18 సంవత్సరాల లోపు బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు గొర్రెల, పశువుల కాపరులుగా, కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, ఇటుక బట్టీలలో, పౌల్ట్రీ ఫామ్ లలొ పని చేసిన, పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న, మరే ఇతర ప్రదేశాలలో తప్పిపోయిన, వదిలివేయబడిన పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం చేయాలని అన్నారు వివిధ కారణాల వల్ల వారి కుటుంబాల నుండి విడిపోయిన తప్పిపోయిన మరియు గుర్తించబడని పిల్లలను గుర్తించడానికి లిసర్పంచలి అనే ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్వేర్ అప్లికేషన్ను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకొంటామని, ఆపరేషన్ ముస్కాన్ -%శ% లో భాగంగా బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రత్యేకంగా ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ మరియు నలుగురు సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. వీరితో పాటు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు. వివిధ డిపార్ట్మెంట్ అధికారులు అందరూ కలిసి సమిష్టిగా ఆపరేషన్ ముస్కాన్-%శ% నిర్వహించి బాల కార్మికులు లేకుండా కట్టుదిట్టంగా విధులు నిర్వహించాలని సూచించారు. పెద్దపల్లి మంచిర్యాల జిల్లాలలో ఎవరైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్న, లేక వారితో బలవంతంగా పని చేయించిన, తప్పిపోయిన, వదిలివేయబడిన, హింసకు బెదిరింపులకు గురవుతున్న వీధి బాలలను చూసినప్పుడు, 1098 లేదా డయల్ 100, స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సీపీ తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, సిసియస్ ఏసీపీ వెంకటస్వామి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ పెద్దపల్లి శ్రీధర్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మంచిర్యాల్ చైర్మన్ వహీద్, మంచిర్యాల బి డబ్ల్యు ఓ చిన్నయ్య, మంచిర్యాల డి ఎం అండ్ హెచ్ ఓ వినీత, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ పెద్దపల్లి కృపరాణి, ఇతర డిపార్ట్మెంట్ అధికారులు, ఆపరేషన్ ముస్కాన్ టీం పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదపుటంచున విద్యుత్ స్తంభం






**ఎప్పుడు విరిగిపడుతుందో తెలియని పరిస్థితి**

ఏఈకి ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపణలు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 02/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు పెరిగింది. స్థానికంగా వంగిపోయిన, విరిగిపోవడానికి సిద్ధంగా ఉన్న స్తంభాలను చూస్తూ వాటిని అలాగే వదిలేస్తున్నారు. ప్రమాదపు హెచ్చరికలుగా ఉన్న ఈ విద్యుత్ స్తంభాలను మార్చి వీటి స్థానంలో ఇతర స్తంభాలను అమర్చాల్సింది పోయి వాటిని గాలికి వదిలేస్తున్నారు. ఈ మేరకు ఫిర్యాదులు చేసినా అధికారులు ప్రమాదం జరిగే వరకు చూద్దాంలే అన్న విధంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ప్రధానంగా మున్సిపాలిటీ పరిధిలోని సత్యమ్మ గార్డెన్ వద్ద 14 వ వార్డ్ ఆదిత్య ఫార్మసీ దగ్గరలో 11 కెవి లైన్ స్తంభం పడిపోయే స్థితిలో ఉన్నా ఈ స్తంభాన్ని మాత్రం అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రమాదం జరిగితే ప్రజల ప్రాణాలపోవాల్సిందే. ప్రమాదానికి హెచ్చరికగా ఉన్న ఈ స్తంభాన్ని చూసి ప్రయాణికులు, ప్రజలు సైతం ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఎవరికి మూడుతుందోనని భయపడుతున్నారు. మూడు నెలల నుంచి ఈ స్తంభం విషయంపై ఏఈకి ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్తంభాన్ని తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# పడగొట్టిన ప్రజాస్వామ్యం ..తొడగొడుతోంది !



హైదరాబాద్,జూలై2(అక్షరం న్యూస్)

చాలాకాలం తరవాత అంటే...పదేళ్ల తరవాత పార్లమెంటులో ప్రజాస్వామ్యం కనిపిస్తోంది. గతంలో లాగా ప్రధాని మోడీ కాలర్ ఎగరేసే పరిస్థితి లేదు. పూర్తిస్థాయి మెజార్టీ లేకపోవడంతో..చిన్నచూపు చూసిన నేతల ముందు మోకరిల్లక తప్పని పరిస్థితి ఏర్పడింది. అలాగే విపక్షం కూడా బలంగా ఉంది.దేశ ప్రజాస్వామ్యంలో ఇదో మార్పుగా చూడాలి. అందుకే పార్లమెంటులో చర్చలకు అవకాశం వస్తోంది. విపక్ష సభ్యులు స్వేచ్ఛగా తమ గళాన్ని వినిపిస్తున్నారు. స్పీకర్ ఓం బిర్లా కూడా విపక్ష సభ్యులకు గౌరవం ఇచ్చి వారిని చర్చలో పాల్గొనేలా చేస్తున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంలో భాగంగా విపక్షనేత రాహుల్, సమాజ్‌వాదీ నేత అఖిలేశ్ యాదవ్ తదితరులు పార్లమెంటులో నిర్భయంగా తమ అభిప్రాయాలను వెల్లడించారు. అందులో తప్పులు తీసేస్తే..నిజాలు కూడా చాలా ఉన్నాయి. వారి విమర్శలను సూచనలుగా తీసుకుంటే ప్రజలకు మేలు కలుగుతుందని మోడీ గుర్తించాలి. పార్లమెంటులో ఈ పరిణామం ఇక బిజెపిలో కూడా రావాల్సి ఉంది. ఎందుకంటే బిజెపిలో అంతర్గత ప్రజాస్వామ్యం లేకుండా పోయింది. ఏ అంశంపైనా, తీసుకునే నిర్ణయంపైనా పార్టీలో చర్చించిన దాఖలాలు లేవు. గత పదేళ్లుగా నిరంకుశ విధానాలు సాగాయి. దేశం ఎటు పోతుందో ..ఏ నిర్ణయం తీసుకుంటున్నారో కూడా తెలియదు. ఎంతో హుందాగా, దేశం కోసం వాజ్‌పేయ్, అద్వానీ లాంటి వారు భారతీయ జనతా పార్టీని ఏర్పాటు చేసి,ప్రజల్లో కొత్త ఆశలను నింపారు. బిజెపిని ప్రజాస్వామ్య పార్టీగా, దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే పార్టీగా తీర్చిదిద్దారు. కానీ వారి ఆశలు అడియాశలు అయ్యాయి. పెద్దలంతా తెరమరుగయ్యారు. పాతతరం నేతలకు ప్రవేశం లేకుండా చేశారు. ఒక క్రమపద్ధతిలో వారిని తప్పించారు. పార్టీలోనూ,పార్లమెంట్ లోనూ సీనియర్లు అన్న వాసన లేకుండా చేశారు. ఇప్పుడు పార్టీలో ఇద్దరి పెత్తనమే సాగుతోంది. అందుకే పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం కొరవడ్డది. చాయ్‌వాలాగా చెప్పుకుంటున్న మోడీ అధికారం చేపట్టిన తరవాత చేస్తున్న విన్యాసాలతో భారత ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారు. గత యూపిఎ ప్రభుత్వాన్ని గద్దె దింప, మోడీని అందలం ఎక్కించినందకు పదేళ్లుగా నానా అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా గ్యాస్ ధరలు, జిఎస్టీ వాతలు చాలు.. ఈ దేశ ప్రజలు ఎంతగా దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారో చెప్పడానికి. ఇకపోతే నిరుద్యోగం ఎలాగూ పెరిగింది. ఉద్యోగ కల్పన లేదు. చివరకు ఆర్మీలో కూడా అగ్నివీర్ పథకం పేరుతో నాలుగేళ్ల సర్వీస్‌తో ఉద్యోగాల భర్తీ మొదల య్యింది. ఇంతకన్నా దారుణం ఉంటుందా అన్నద ఇచూడాలి. ఇకపోతే ఉద్యోగాల భర్తీ అన్నదే మర్చి పోయారు. సంస్థలను తెగనమ్మేయడం, బ్యాంకులను ముంచినోళ్లు దేశం దాటివెళ్లినా..చూస్తు ఉండడం చూస్తున్నాం. ప్రజలు మామూలు బట్టలు కూడా కట్టుకోలేని దుస్థితిలో ఉంటే మోడీ మాత్రం ఖరీదైన సూట్లు వేస్తుంటారు. కట్టిన బట్ట మళ్లీ కట్టకుండా రంగురంగుల ఖరీదైన బట్టలు వేస్తున్నారు. చాయ్ అమ్మిన వ్యక్తి ఇంతగా ఎదిగనందుకు భారతీయ ప్రజలు ఆనందించాల్సిందే. అలా అందరూ ఎదిగితేనే మనదేశ జిడిపి, ఆర్థిక వ్యవస్థ బాగా ఎదిగినట్లుగా మోడీ ఎప్పుడు గుర్తిస్తారో చూడాలి. ఈ క్రమంలో పదేళ్ల కాలం గిర్రున తిరిగింది. అయోధ్య, 370 ఆర్టికల్ పేరు చెప్పి ఓట్లు అడిగినా ప్రజలు నమ్మలేదు. మోడీ పాలనలో నిజాయితీ లేదని గుర్తించారు. అందుకే అయోధ్యలోనూ ఓడించారు. ఇవన్నీ సత్యాలు. ఈ సత్యాలు మాట్లాడితే మోడీకి కోపం వస్తుంది. గత పదేళ్లలో విపక్షం గట్టిగా లేకపోవడం వల్ల వారిని గెంటివేసి పాలన చేశారు. ఇప్పుడా పరిస్థితి లేదు. భారత ప్రజాస్వామ్యం గొప్పదనం ఇప్పుడు కనిపిస్తోంది. గడచిన పదేళ్లలో నరేంద్ర మోడీ నాయకత్వాన కేంద్ర ప్రభుత్వం తప్పులను ఎత్తిచూపే అవకాశం వచ్చింది. రాష్ట్రపతి ప్రసంగంలో కనిపించిన అతిశయాలను ఎండగట్టే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఎన్నికల అనంతరం

ఏర్పడిన కొత్త ప్రభుత్వ విధానాలను వెల్లడించాల్సిన రాష్ట్రపతి ప్రసంగం సొంత డబ్బా కొట్టుకునేలా

పాత చింతకాయ పచ్చడిలా సాగింది. నీట్ దోషులను శిక్షిస్తామనడం తప్ప కొత్త విషయమేమీ చెప్పలేదు. పేపర్ లీక్ దోషుల్లో ఇసుమంత భయం కూడా లేకుండా పాలన సాగుతోంది. ఇటీవలి ఎన్నికల్లో ప్రజలు ప్రధానమైనవిగా భావించిన అధిక ధరలు, పెరిగిన నిరుద్యోగం వంటి సమస్యలను వాటికి పరిష్కారాలను లేదా కనీస ఉపశమనం కల్పించడం గురించైనా ప్రస్తావించలేదు. కేంద్ర దర్యాప్తు సంస్థలను బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్న వైనాన్ని పదేపదే విమర్శిస్తున్నా వాటిగురించి ప్రస్తావించ కుండా ప్రభుత్వ సుపరిపాలన గురించి గొప్పలు చెప్పారు. ఎన్నికల్లో ముఖ్యంగా చర్చనీయాంశమైన అగ్నిపథ్ ఊసే ఎత్తలేదు. ముఖ్యమైన ఎలాంటి చర్చ లేకుండా గిలెటిన్ చేయడం, సభలో హోంమంత్రి వివరణ ఇవ్వాలని కోరినందుకు 140 మంది ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం వంటివన్నీ ఇక గతంలో చూశాం. గత పదేళ్లుగా దేశంలో మోడీ ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగిస్తున్న సంగతి వదిలేసి 1975 ఎమర్జెన్సీ గురించి రాష్ట్రపతి తన ప్రసంగంలో ప్రస్తావించారు. పార్లమెంటు ఉభయ సభల్లో ఎలాంటి చర్చ లేకుండా ఆమోదింపజేసుకున్న అనేక చట్టాలు అమలులోకి వచ్చాయి. మహిళా రిజర్వేషన్ చట్టం ఇంకా ఆచరణకు రాకపోయినా మహిళా సాధికారతకు ఎంతగానో కృషి జరిగిందని చెప్పుకోవడం దారుణం. వ్యవసాయ చట్టాలను తేవడం, వదిలించుకోవడం కూడా జరిగింది. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న హామీలను తుంగలో తొక్కారు. అందుకే ప్రజలు గడచిన రెండు సాధారణ ఎన్నికలకు భిన్నంగా బిజెపికి సొంతంగా మెజార్టీని ఇవ్వలేదు. అయినా మోడీ-అమిత్ షా ద్వయం గతంలో మాదిరిగానే పాలన సాగించా లని ప్రయత్నిస్తున్నారు. అందుకే బీజేపీ వాళ్లు హిందువులే కాదని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ నిర్మొహమాటంగా అన్నారు. భయాన్ని, విద్వేషాన్ని, అబద్దాలను వ్యాపింపజేయడం హిందూధర్మం కాదని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో రాహుల్‌గాంధీ విపక్ష నేత హోదా లో తొలిసారిగా మాట్లాడారు. నిజంగా గతంలో ఇలా మాట్లాడే అవకాశం ఎవరికీ లేదు. ఇప్పుడు విపక్ష సభ్యులు మాట్లాడే అవకాశం తెచ్చుకున్నారు. అధికార కూటమితో తలపడేంతగా విపక్ష బలం పెరిగింది. రాహుల్, అఖిలేశ్ యాదవ్ల ప్రసంగంలో పచ్చి నిజాలు ఉన్నాయి. ప్రజలు ఆకలిబాధలు లెక్కలేయాని అఖిలేశ్ చేసిన వ్యాఖ్యలు దేశంలోని పరిస్థితులకు అద్దం పట్టింది. జిడిపి లెక్కలు, దేశం ఆర్థికంగా ఐదో స్థానంలో ఉందన్న లెక్కలు అబద్దాలని తేల్చేశారు. మొత్తంగా ప్రజాస్వామ్యం తలెత్తుకుంది. అందుకు పార్లమెంటులో సాగుతున్న ప్రసంగాలే నిదర్శనంగా చూడాలి.

## జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డెపల్లిని కలసిన బీజేపీ నాయకులు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -02( అక్షరం న్యూస్ )

ఇటీవల కేంద్ర ప్రభుత్వం నూతనంగా నియమించిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్రన్ మొదటిసారి సిరిసిల్ల కు వచ్చిన సందర్భంగా ఆయనను ముస్తాబాద్ బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా వారు రాష్ట్రం తో పాటు ఇతర రాష్ట్రాలలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, ప్రయివేటు సంస్థలలో జరుగుతున్న అవకతవకలను సరిచే యాలని కోరారు .వారిని కలిసిన వారిలో మండల అధ్యక్షులు మేరుగు అంజాగౌడ్ మీసా సంజీవ్ సౌళ్ల క్రాంతి,శ్రీనివాసరావు,గణేష్ ఉన్నారు

## ఎన్‌డిఎ ఎంపిలకు ప్రధాని మోడీ దిశానిర్దేశం

### పార్లమెంటులో అప్రమత్తంగా ఉండాలని సూచన



న్యూఢిల్లీ,జూలై2 (అక్షరం న్యూస్ )

పార్లమెంట్‌లో ఎన్డీఎ భాగస్వామ్య పక్షాల ఎంపీల సమావేశంలో ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంపిలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశానికి ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్ నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ తదితరులు హాజరయ్యారు. సమావేశానికి ఎన్డీఎ భాగస్వామ్య పక్ష పార్టీల ఎంపీలు హాజరయ్యారు. ఎన్డీఎ భాగస్వామ్య పక్షాల ఎంపీలను ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. సోమవారం లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ చేసిన వాఖ్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే అంశంపై చర్చించే క్రమంలో వారిని అప్రమత్తం చేశారు. సభలో సంయమనం పాటించాలని సూచించినట్లు తెలుస్తోంది. అలాగే ప్రతి అంశంపైనా సమగ్రంగా సాధికరతతో మాట్లాడాలని సూచించినట్లు తెలుస్తోంది. ఇకపోతే లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ప్రధాని మోదీ సమాధానం ఇవ్వనున్నారు. ఇందులో రాహుల్, ఇతర నేతల ప్రసంగాలకు మోడీ సమాధానం ఇవ్వనున్నారు. రాహుల్ గాంధీ లోక్‌సభలో బీజేపీని ఏకి పారేశారు. అసలు బీజేపీ వాళ్లు హిందువులే కాదని... భయాన్ని, విద్వేషాన్ని, అబద్ధాలను వ్యాపింపజేయడం హిందూ ధర్మం కాదని చెప్పారు. హిందువులమని చెప్పుకుంటూ హింస, విద్వేషాలను రెచ్చగొడుతున్నారన్నారు. ప్రధాని మోదీ సహా బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ ఎవరూ హిందువులు కాదన్నారు. సుదీర్ఘంగా 40 నిమిషాల పాటు రాహుల్ ప్రసంగించారు. రాహుల్ వ్యాఖ్యలపై పెను దుమారమే చెలరేగింది. అధికారపక్షం మొత్తం లేచి నిలబడింది. ఏకంగా ప్రధాని మోదీయే రాహుల్ ప్రసంగాన్ని అడ్డుకునేందుకు యత్నించారు. ఐదుగురు మంత్రులు అడ్డుకున్నా రాహుల్ ప్రసంగ ధాటిని అడ్డుకోలేకపోయారు. ఇదంతా గత పదేళ్లకు భిన్నంగా సాగిన క్రమంగా చూడాలి. విపక్ష హోదాలో రాహుల్ ప్రసంగించే అవకాశం తెచ్చుకున్నారు. గతంలో లాగా బుల్‌డోజ్ వ్యవహారం సాగదు కనుక, విమర్శలరు విమర్శలతోనే తిప్పికొట్టాల్సి ఉంది. ఈ క్రమంలో మోడీ ఎలాంటి సమాధానం సిద్ధం చేసుకున్నారన్నది ముఖ్యం.

# బిఆర్‌ఎస్ లా మోసం చేయకూడదన్న సంకల్పం

### ఉద్యోగాల కల్పన..జాబ్ క్యాలెండర్‌పై కసరత్తు

### శాశ్వత పరిష్కరం కోసం ప్రణాళికాబద్దంగా కార్యాచరణ



హైదరాబాద్,జూలై2((అక్షరం న్యూస్ )

వరుస ఎన్నికలతో కొంత ఆలస్యం అయినా.. తెలంగాణలో నిరుద్యోగులకు శుభవార్త చెప్పే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో అడుగులు వేస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోంది. ప్రభుత్వ ఉద్యోగాలను పకడ్బందీగా నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్న ప్రభుత్వం.. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని, జాబ్ క్యాలెండర్ విడుదలకు సిద్ధపడుతోంది. గతంలో లాగా తప్పులు జరక్కూడదన్న సంకల్పంతో సాగుతోంది. గతంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా ఉద్యోగాల నియామక విషయంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. నిరుద్యోగులు ఆ ప్రభుత్వం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగుల్లో నెలకొన్న అసంతృప్తిని గ్రహించిన కాంగ్రెస్ పార్టీ వారిని సంతృప్తి పరిచేలా హామీలను ఇచ్చింది. అందుకు అనుగుణంగానే ప్రస్తుతం కాంగ్రెస్ నేతలు అడుగులు వేసేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. లీకేజీలు, పరీక్షల నిర్వహణ లోపాల వల్ల అనేక పరీక్షలు బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రద్దయ్యాయి. ఈ నేపథ్యంలోనే రేవంత్ సర్కారు నిరుద్యోగుల్లో నెలకొన్న అపనమ్మకాన్ని పోగొట్టేలా చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది. గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మేరకు టీజీపీఎస్సీ బోర్డును ప్రక్షాళన చేసి కొత్త పాలక మండలి నియమించింది. పరీక్షల నిర్వహణను యుపిఎస్సి తరహాలో చేపట్టేలా కట్టుదిట్టమైన విధానాలను అనుసరిస్తోంది. ఈ క్రమంలోనే రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా యుపిఎస్సి చైర్మన్ తోనూ భేటీ అయ్యారు. ప్రభుత్వం కూడా టీజీపీఎస్సీ పరీక్షలపై కోర్టు వివాదాలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తోంది.

ఇప్పటికే అధికారులు అందించిన ప్రాథమిక నివేదిక ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ దిశగా నిర్ణయం తీసుకోబోతున్నారు. అధికారులు కూడా జాబ్ క్యాలెండర్ కు సంబంధించి తుదిమెరుగులు దిగుతున్నట్లు చెబుతున్నారు. వారం రోజుల్లోనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసే అవకాశం ఉందని అధికార వర్గాల నుంచి

సమాచారం అందుతోంది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపిఎస్సి), తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్, ఇతర నియామక బోర్డులకు సంబంధించిన షెడ్యూల్ తో జాబ్ క్యాలెండర్ విడుదల అయ్యాక అధికారులు ఆ వివరాలను యూపీఎస్సీ, జాతీయ పరీక్షల నిర్వహణ సంస్థ, ఆర్‌ఆర్బి ఆర్‌ఆర్సి, బ్యాంకింగ్ వంటి ఇతర పోటీ పరీక్షల బోర్డులకు రాష్ట్రీయ కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు పంపనున్నట్లు తెలుస్తోంది. దీనివల్ల ఉద్యోగాలకు టీజీపీఎస్సీ షెడ్యూల్ సమయంలో ఇతర పరీక్షల అడ్డంకులను తొలగించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్ర జాబ్ క్యాలెండర్ కూడా యూపీఎస్సీ వంటి సంస్థల షెడ్యూల్ ను దృష్టిలో పెట్టుకుని రూపుదిద్దుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అక్టోబర్ లో గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్ ను ప్రకటించారు. గ్రూప్-2 పరీక్షలను ఆగస్టులో నిర్వహించనున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న నోటిఫికేషన్లను మినహాయించి పగడ్బందీగా జాబ్ క్యాలెండర్ రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దుకు హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టులో చేసిన అప్పీల్ ను ఉపసంహరించుకుంది. పకడ్బందీగా గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహించింది.

ఇటీవల ప్రాథమిక కీ విడుదల కాగా, త్వరలో ఫలితాలు వెలువాడనున్నాయి. ఉద్యోగాలు నియామకాల విషయంలో గతంలో అడ్డంకిగా ఉన్న రిజర్వేషన్లు, రోస్టర్ పాయింట్ల విషయంలో కోర్టులు పలు తీర్పులను ఇచ్చాయి. ఆయా తీర్పులకు అనుగుణంగా ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని అనుసరించింది. దీని ప్రకారమే టీజీపీఎస్సీ మెడికల్ బోర్డు, పోలీస్, గురుకుల బోర్డుల ద్వారా నిర్వహించిన పలు పోస్టులకు సంబంధించి అధికారంలోకి వచ్చిన మొదటి వంద రోజుల్లోనే 28,942 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందించింది. టీజీపీఎస్సీ కూడా నియామకాల విషయంలో వేగాన్ని పెంచింది. గతంలో పెండింగ్ లో ఉన్న గ్రూప్-4 ఫలితాలను విడుదల చేసింది. ఈ పోస్టులకు ప్రస్తుతం సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతుంది. 1540 ఏఈ పోస్టులకు సంబంధించి ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తయింది. వ్యవసాయ, మెకానికల్, ఎలక్ట్రికల్ విభాగాల్లో ఎంపికైన జాబితా విడుదలైంది. హాస్టల్ వెల్ఫేర్ అధికారుల పోస్టుల పరీక్షలు పూర్తవగా, డివిజనల్ అకౌంట్స్ అధికారి (డిఏఓ) పరీక్షలు గత నెల 30 న ప్రారంభయ్యాయి. టెట్ పూర్తి చేసి 11,062 పోస్టులతో డీఎస్సీని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది.

నిరుద్యోగుల సమస్యలపై ప్రతిపక్షాలు చేస్తున్న రాజకీయానికి సరైన సమాధానం ఇచ్చే ఉద్దేశంతోనే రేవంత్ రెడ్డి సర్కార్ వీలైనంత వేగంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసేందుకు సిద్ధమవుతోంది. నాలుగైదు రోజుల్లోనే జాబ్ క్యాలెండర్ వెలువడే అవకాశం ఉందని చెబుతున్నారు. అదే సమయంలో రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్యలపై అధ్యయనం చేసి ఎప్పటికప్పుడు అన్ని విషయాలను తెలుసుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలోనే నిరుద్యోగుల సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నేతలు ఆదేశించారు. గాంధీ ఆసుపత్రిలో విద్యార్థినేత మోతిలాల్ దీక్షపై ఆరా తీసిన ఆయన.. నిరుద్యోగుల విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని సూచించినట్లు సమాచారం. నిరుద్యోగుల సమస్యలు, జాబ్ క్యాలెండర్ విడుదల అంశాలపై పార్టీ విద్యార్థి, యువజన నాయకులతో త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి భేటీ కానున్నారు.

## ఎడారి తెలంగాణకు కాళేశ్వరమే పరిష్కారం

- దీనిని ఎండబెడితే తెర్లు అయ్యేది తెలంగాణె
- ఎక్స్‌లో కెటిఆర్ పోస్ట్



హైదరాబాద్,జూలై2అక్షరం న్యూస్)

తలాపున గోదారి గలగల పారుతున్నా తనువంతా ఎడారై ఎండిన శాపానికి విమోచన కాళేశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ కరువులకు కన్నీళ్లకు శాశ్వత పరిష్కారం కాళేశ్వరం ప్రాజెక్టు అని చెప్పారు. తెలంగాణ తెర్లైపోతే సంకలు గుద్దుకుందామని చూసిన వంకరబుద్ధిగాళ్లకు ఈర్ష్య అసూయ పుట్టించి.. కన్నుకుట్టించిన మా వరప్రదాయిని అన్నారు. సముద్ర మట్టానికి ఎత్తున ఉన్న మా చేను చెలకలు నదీ జలాలతో తడవాలంటే ఎత్తిపోతలే శరణ్యమని తెలిపారు. దగాపడ్డ నేల దశాబ్దాలుగా జరిపిన గోదారి జలాల సాధన పోరాటాలకు సమాధానం కాళేశ్వరమంటూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'మా కరువులకు కన్నీళ్లకు శాశ్వత పరిష్కారం కాళేశ్వరం.!. మా వరప్రదాయిని కాళేశ్వరం!. తలాపున గోదారి గలగల పారుతున్న తనువంతా ఎడారై ఎండిన శాపానికి విమోచనం కాళేశ్వరం! దశాబ్దాలుగా జరిపిన గోదారి జలాల సాధన పోరాటాలకు సమాధానం కాళేశ్వరం!. శిథిల శివాలయంగా పాడుబడిపోయిన శ్రీరామ్ సాగర్‌కు పునరుజ్జీవమిచ్చిన పుణ్య వరం కాళేశ్వరం!. నీళు రాక.. ఒట్టిపోయిన నిజాంసాగర్‌కు నిండుకుండలా మార్చే అండ దండ కాళేశ్వరం!. మండుటెండల్లో చెరువులను మత్తళ్లు దూకించిన మహత్యం కాళేశ్వరం.మా తపనకు, ఆలోచనకు, అన్వేషణకు, జలదౌత్యానికి నిదర్శనం కాళేశ్వరం. కాళేశ్వరం అంటే ఒక్క బరాజ్ కాదని తెలియని మీ అజ్ఞానం. ఎక్కడో ఒక లోపం తలెత్తడం సహజం సరిదిద్దుకోగలం. రాజకీయ కుళ్లు కుతంత్రాలను దిష్టి చూపులను తట్టుకోగలం. మీ ఏడుపే మా ఎదుగుదల' అంటూ పోస్ట్ చేశారు.

## మరోమారు లైఫ్ ట్యాక్స్ అంటే ఎలా?

### లోకేశ్‌కు మొర పెట్టుకున్న క్యాబ్ డ్రైవర్స్

అమరావతి,జూలై2 అక్షరం న్యూస్)

మరోమారు లైఫ్ ట్యాక్స్ కట్టాలంటూ తెలంగాణ అధికారులు చెబుతున్నారని

ఎపి క్యాబ్ డ్రైవర్స్ వాపోయారు. ప్రజాదర్బార్‌లో మంత్రి నారా లోకేశ్‌ను హైదరాబాద్‌లో ఉంటున్న ఏపీ క్యాబ్ డ్రైవర్లు కలిశారు. తెలంగాణ ప్రభుత్వ నిబంధనలపై వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ కాలపరిమితి ముగిసిన నేపథ్యంలో తమ వాహనాలకు మళ్లీ లైఫ్ ట్యాక్స్ చెల్లించాలని అక్కడి అధికారులు చెబుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇప్పటికే వాహనాలకు లైఫ్ ట్యాక్స్ కట్టామన్నారు. మరోసారి లైఫ్ ట్యాక్స్ కట్టడం వల్ల ఆర్థికంగా తీవ్ర నష్టపోతామని విన్నవించారు. హైదరాబాద్‌లో ఏపీ వాహనాలపై అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారని లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నెల 6న జరగనున్న ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి భేటీలో తమ సమస్యకు పరిష్కారం లభించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో తమ వాహనాలకు మరికొంతకాలం వెసులుబాటు కల్పించాలని కోరారు. ప్రజాదర్బార్‌లో లోకేశ్‌ను ఉపాధ్యాయ సంఘాల నాయకులు కలిశారు. కోడ్ వల్ల నిలిచిన బదిలీ ఉత్తర్వుల అమలుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో ఉపాధ్యాయ బదిలీల్లో భారీ అవినీతి జరిగింది. నిబంధనల ప్రకారం ఉపాధ్యాయ బదిలీలు చేపడతాం. ఉపాధ్యాయ బదిలీల అంశంలో తాను చెడ్డ పేరు తెచ్చుకోదల్చుకోలేదని టీచర్లతో లోకేశ్ వ్యాఖ్యానించారు.

## సబితా ఇంద్రారెడ్డిని కాంగ్రెస్‌లోకి రానీయం

### కొత్తపేట చౌరస్తాలో సబిత దిష్టిబొమ్మ దగ్ధం



హైదరాబాద్,జూలై2అక్షరం న్యూస్)

తన స్వార్ధం కోసం తల్లిలాంటి కాంగ్రెస్ పార్టీని వదిలి సీఎల్పీని టీఆర్ఎస్‌లో విలీనం చేయడంలో కీలకపాత్ర పోషించిన ఎమ్మెల్యే సబితారెడ్డి అధికార దాహంతో తిరిగి కాంగ్రెస్‌లోకి రావడానికి ప్రయత్నించడం సహించరానిదని ఆ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సబితారెడ్డి కాంగ్రెస్‌లోకి వస్తున్నారన్న సమాచారంతో ఆర్కేపురం, సరూర్‌నగర్ డివిజన్ల పార్టీ ఆధ్వర్యంలో కొత్తపేట చౌరస్తాలో సబితారెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ 2018 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీపై గెలిచిన 12మంది ఎమ్మెల్యేలు పార్టీ పిరాయించడానికి ముఖ్య పాత్ర పోషించిన సబితారెడ్డి తన రాజకీయ స్వార్థం, అధికార దాహంతో తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారని దుయ్యబట్టారు.

## బంగారం, నగదు ఉన్న బ్యాగ్ చోరీ

భీమవరం,జూలై2 అక్షరం న్యూస్)

పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో భారీ దొంగతనం జరిగింది. ఆర్టీసీ బస్టాండ్‌లోరూ. 11 లక్షల నగదు, 4 వందల గ్రాముల బంగారం బ్యాగ్ చోరీకి గురైంది. గుంటూరుకు చెందిన ఓ వ్యాపారి నరసాపురం నుంచి నగదు బంగారం తీసుకువెళుతుండగా ఈ ఘటన జరిగింది. భీమవరం వెళ్లే బస్సు రద్దీగా ఉండడంతో తన బ్యాగ్‌ను బస్సు కిటికీలోంచి బస్సులో వేశాడు. అయితే బస్సు ఎక్కి చూసుకునేసరికి బ్యాగ్ కనిపించలేదు. దీంతో బాధితుడు ఆందోళన చెందుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## మరోసారి టెట్ నిర్వహణకు నోటిఫికేషన్

అమరావతి,జూలై2(అక్షరం న్యూస్)

ఎపి రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మెగా డీఎస్సీ నిర్వహించే ముందే మరోసారి టెట్ నిర్వహణకు ఎపి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. జూలై 2 నుండి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు విద్యాశాఖ ప్రకటించింది. ఎపిలో 16 వేలకు పైగా టీచర్ ఉద్యోగాల భర్తీకి మెగా డిఎస్‌సి నిర్వహించనున్న సమయంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) కు నోటిఫికేషన్ విడుదలైంది. ఆగస్టు 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు టెట్ పరీక్షలు జరగనున్నాయి. ఆగస్టు 25న తుది కీ విడుదల చేసి.. 30న టెట్ ఫలితాలను ప్రకటిస్తారు. ఆన్‌లైన్ విధానంలో జరగనున్న ఈ పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాలను ఇ‌బ.జూ.ఐనీల.తిని వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని అధికారులు సూచించారు. మరోవైపు ? మెగా డిఎస్‌సికి వచ్చే వారం ప్రత్యేక ప్రకటన విడుదల చేయనున్నారు. డిఎస్‌సిలో టెట్‌కు 20 శాతం వెయిటేజీ ఉన్న సంగతి తెలిసిందే. నోటిఫికేషన్, ఇన్‌ఫర్మేషన్ బులిటెన్, షెడ్యూల్, సిలబస్‌తోపాటు ఆన్‌లైన్‌లో జరిగే ఈ పరీక్షపై అభ్యర్థులకు తగిన సూచనలు, విధివిధానాలను ఖరారు చేసినట్లు పేర్కొన్నారు.

# విభజన సమస్యల పరిష్కార వేదికగా హైదరాబాద్

- జూలై6న ముఖాముఖి చర్చలకు అంగీకారం
- ఎజెండాపై కసరత్తు చేస్తున్న ఇరు రాష్ట్రాల అధికారులు
- ఇరు రాష్ట్రాల సిఎంల మధ్య సాగనున్న చర్చలు

హైదరాబాద్,జూలై2అక్షరం న్యూస్)

విబజన సమస్యలపై దాదాపు పదేళ్ల తరవాత ఇప్పుడు అడుగు పడబోతోంది. ఉమ్మడి ఎపిలో సిఎంగా ఉన్న చంద్రబాబు ఇప్పుడు అడుగు వేశారు. తెలంగాణతో కలసి చర్చించాలన్న నిర్ణయానికి వచ్చారు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న కెసిఆర్ ఈ విషయంలో ఎక్కడ ఆచొరవ చూపలేదు. దీంతో అనేకానేక సమస్యలు అలాగే ఉండిపోయాయి. వాటిని పరిష్కరించుకోవడం ద్వారా ప్రజల్లో భరోసా కల్పించాల్సి ఉంది. ప్రజలుగా అంతా ఒక్కటిగానే ఉన్నారు. ప్రాంతాలు విడిపోయి నా విభేదాలు రాకూడదు. ఇప్పుడు ఇదే ప్రయత్నం కనిపిస్తోంది. ఈ క్రమంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలుగా విడిపోయాక విభజన సమస్యలను పరిష్కరించుకోవడంలో గత పాలకులు విఫలమయ్యారు. తెలుగు రాష్ట్రాల ప్రయోజనం కోసం విభజన సమస్యల పరిష్కారం దిశగా సమావేశం ఏర్పాటు చేయాలని చంద్రబాబు ప్రతిపాదించారు. తద్వారా విభజన సమస్యలపై చర్చించు కుందామని.. పొరుగు రాష్ట్రాలుగా పరస్పర సహకారాలు అందించుకుందామని చంద్రబాబు తెలిపారు. 'తనదైన ముద్ర వేస్తూ పరిపాలన సాగిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఇందుకు సిద్దంగానే ఉన్నారు. ఆయన కూడా చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలన్న సన్నద్ధతను గతంలోనే చాటారు. ఇందుకోసం కసరత్తు కూడా మొదలు పెట్టారు. అధికారులు, మంత్రులతో చర్చించి ఎజెండా కరారు చేసే పనిలో ఉన్నారు. ఇలా చేయడం తెలంగాణ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగ పడతాయి. మనం రెండు రాష్ట్రాల సమగ్ర, సుస్థిర అభివృద్ధి కోసం పరస్పరం సహకారం అందించు కోవాలని చంద్రబాబు కూడా సంకల్పం ప్రకటించారు. ఇప్పటికే ఉమ్మడి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయి 10 ఏళ్లు గడిచాయి. పునర్విభజన చట్టం ప్రకారం ఇంకా ఎన్నో సమస్యలు పరిష్కారం కావాల్సి ఉండగా అవన్నీ ఇంకా పెండింగ్‌లోనే ఉండిపోయాయి. వాటి కారణంగా మన రెండు రాష్ట్రాల సంక్షేమం, ఇతర అంశాలకు అడ్డంకిగా మారుతోంది. వీటన్నింటిని మనం కూర్చొని పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉంది. అందుకోసం జూలై 6న శనివారం మధ్యాహ్నం మీ ప్రాంతంలో సమావేశం ఏర్పాటు చేసుకొందామని నేను ప్రతిపాదిస్తున్నాను. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న కీలకమైన సమస్యలు ఇలా ముఖాముఖి సమావేశంలో కూర్చొని చర్చించుకుంటేనే పరిష్కారం అవుతాయి. ఇరు రాష్ట్రాలకు లబ్ధికలిగే విధంగా పరస్పరం సహకరించుకోవాలి. మన భేటీ సత్ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నానుఅని చంద్రబాబు లేఖలో రాశారు.

ఈ నెల 6న భేటీ కానున్నట్లు లేఖలో ప్రతిపాదించారు. పరస్పర సహకార అభివృద్ధికి మా భాగస్వామ్య నిబద్ధత వృద్ధి, శ్రేయస్సుకు మా పరస్పర లక్ష్యాలను సాధించడంలో కీలకమైనదన్నారు. పునర్వ్యవస్థీకరణ చట్టం నుండి ఉత్పన్నమయ్యే సమస్యల గురించి అనేక చర్చలు జరిగాయి. దీంతో శనివారం మధ్యాహ్నం తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ కానున్నారు. ఇందుకు ఇరు రాష్ట్రాల్లో కార్యాచరణ సాగుతోంది.

# ఇది నడిచే ప్రభుత్వం కాదు..పడిపోయే ప్రభుత్వం

- 400 సీట్లు అన్నారు..ఫెయిల్ అయ్యారు
- న్యాయంగా అయితే మేమే విజయం సాధించాం
- ఇవిఎంలను నమ్మే పరిస్థితి లేదన్న అఖిలేశ్ యాదవ్

న్యూఢిల్లీ,జూలై2(అక్షరం న్యూస్)

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై జరుగుతోన్న చర్చలో విపక్ష నేతలు మోదీ సర్కార్‌పై విరుచుకుపడుతున్నారు. తాజాగా ఎస్పీ అధినేత, ఎంపీ అఖిలేశ్ యాదవ్ పేపర్ లీక్, ఈవీఎంలు, అయోధ్య ఎన్నికల ఫలితాలు, ఉత్తర్‌ప్రదేశ్‌లో అవినీతి గురించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో 400 సీట్లు అంటూ వారు ప్రచారం చేశారు. కానీ ప్రజలు మాకు నైతిక విజయం కట్టబెట్టారు. ప్రస్తుత ప్రభుత్వం ఎక్కువకాలం ఉండదని అంతా చెప్తున్నారు. వ్యక్తిగత లక్ష్యాల ఆధారంగా దేశాన్ని నడిపించలేరు' అని భాజపా నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో జరుగుతోన్న అవినీతి గురించి మాట్లాడుతూ.. అభివృద్ధి పేరిట దోపిడీ జరుగుతోందన్నారు. ఒకప్పుడు తాము నిర్మించిన రోడ్లపై విమానాలు దిగాయని, కానీ ఇప్పుడు ప్రధాన నగరంలో పడవలు తిరుగుతున్నాయని ఎద్దేవా చేశారు. ఇదేం స్మార్ట్ సిటీనో అంటూ ప్రభుత్వ పథకాలపై

విమర్శలు గుప్పించారు. నీట్ అవకతవకలపై మాట్లాడుతూ.. అసలు పేపర్ లీక్‌లు ఎందుకు జరుగుతున్నాయి? యువతకు ఉద్యోగాలు ఇవ్వొద్దనే ఉద్దేశంతో ప్రభుత్వమే ఇలాంటి చర్యలకు ఒడిగడుతోందని మండిపడ్డారు. ఈవీఎంలపై నాకు ఎప్పుడూ నమ్మకం లేదు. మాకు 80కి80 సీట్లు వచ్చినా ఆ నమ్మకం కుదరదు. ఈవీఎంల సమస్య ఇంకా అలాగే ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. అయోధ్యలో భాజపా ఓటమి.. పరిణితి సాధించిన ఓటరు విజయమని



వ్యాఖ్యానించారు. కులగణనకు మేం అనుకూలం. అలాగే అగ్నివీర్ స్కీమ్‌ను మేం ఎప్పటికీ అంగీకరించం. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే.. దానిని రద్దు చేస్తాం. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించలేదు. ఉద్యానవన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. అయోధ్యలో అసత్యంపై సత్యం గెలిచిందన్నారులోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమిదే నైతిక విజయమన్నారు. బీజేపీ నాలుగు వందల సీట్లు ఫెయిల్ అయ్యాయి. ఎన్డీఏ నడిచే సర్కార్ కాదు పడిపోయే సర్కార్ అని విమర్శించారు.గంగానదిని శుభ్రం చేయనందుకే యూపీ ప్రజలు తగిన బుద్ధి బీజేపీకి చెప్పారన్నారు. యూపీలోని నగరాలన్నీ వర్షాలకు చెరువులయ్యాయని చెప్పారు. రామమందిరంపై రాజకీయాలు చేసి బీజేపీ ఓడిపోయిందని తెలిపారు. దేశంలో పంటలకు మద్దతు ధర దక్కడం లేదని రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఉద్యోగాలు ఇవ్వదల్చుకోలేదని అందుకే పేపర్ లీకులు చేస్తూ కాలం గడుపుతున్నారని చెప్పారు. యూపీలోని 80 సీట్ల ఈవీఎంలపై తనకు నమ్మకం లేదని అఖిలేష్ యాదవ్ అన్నారు.

# ఎబివిపి సర్వీస్ కమిషన్ కార్యాలయం ముట్టడి

### టీజీపీఎస్సీ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితి

### విద్యార్థులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

హైదరాబాద్,జూలై2((అక్షరం న్యూస్)

టీజీపీఎస్సీ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. పోస్టులు పెంచాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ నాయకులు నాంపల్లిలోని టీజీపీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. గ్రూప్ 2, 3 పోస్టులు పెంచాలని డిమాండ్ చేశారు. టీచర్ పోస్టుల సంఖ్యను పెంచి మెగా డీఎస్సీ నిర్వహించాన్నారు. గ్రూప్-1 మెయిన్స్‌కి 1:100 పిలువాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల సంఖ్య పెంచే వరకు ఉద్యమిస్తామని ఏబీవీపీ కార్యదర్శి ఝాన్సీ స్పష్టం చేశారు. ఉద్యోగాలు భర్తీ చేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గ్రూప్-2, 3తోపాటు ఉపాధ్యాయ పోస్టులు చాలావరకు ఖాళీగా ఉన్నాయని చెప్పారు.ఏబీవీపీ ముట్టడి నేపథ్యంలో టీజీపీఎస్సీ కార్యాలయం వద్ద పెద్దఎత్తున పోలీసులు మోహరించారు. రోడ్డుపై బైఠాయించిన విద్యార్థి నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈక్రమంలో పోలీసులకు విద్యార్థులకు మధ్య తోపులాట జరిగింది. ఒక్కొక్కరిగా అరెస్టు చేసి అక్కడి నుంచి తరలించారు. టీఎస్పీఎస్సీ కార్యాలయాన్ని ఏబీవీపీ విద్యార్థులు ముట్టడికి యత్నించడం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. మంగళవారం టీఎస్పీఎస్సీ కార్యాలయానికి ముట్టడించేందుకు ఏబీవీపీ యత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకు వచ్చిన వారిని పోలీసులు ఎక్కడికక్కడ అరెస్ట్ చేశారు. వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తోంది. అలాగే గ్రూప్ 2 పోస్టులు పెంచి నోటిఫికేషన్లు ఇవ్వాలని విద్యార్థులు పట్టుబడుతున్నారు. తక్షణమే మెగా డీఎస్సీ విడుదల చేయాలంటూ నినాదాలు చేసారు. ఉపాధ్యాయ



ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఏబీవీపీ ముట్టడి నేపథ్యంలో టీఎస్పీఎస్సీ కార్యాలయానికి పోలీసులు భారీగా చేరుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న వారిని ఖాకీలు అదుపులోకి తీసుకున్నారు. దీంతో పోలీసుల తీరుపై ఏబీవీపీ విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్‌తో గత తొమ్మిదిరోజులుగా గాంధీ దవాఖానలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మోతీలాల్‌నాయక్ దీక్ష విరమించారు. నిరుద్యోగుల డిమాండ్ల కోసం గత తొమ్మిది రోజులుగా దీక్ష చేస్తున్నానని మోతీలాల్ నాయక్ చెప్పారు. కేసీఆర్ 9 రోజులు దీక్ష చేస్తే రాష్ట్రం వచ్చింది కానీ.. తాను దీక్ష చేస్తే ఒక్క ఉద్యోగం కూడా పెరుగలేద న్నారు. ఇతవరకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. 'ఇన్నిరోజులు అన్నపానియాలు లేకుండా ఆమరణ దీక్ష చేశా. తన ఆరోగ్యం సరిగ్గా లేదని, క్రియాటిన్ లెవల్స్ పెరిగి కిడ్నీ, లివర్లు పాడయ్యే పరిస్థితికి వచ్చింది. తెలంగాణ వచ్చిన తర్వాత నీళ్లు, కరెంటు వచ్చినయ్. 25 నుంచి 35 ఏండ్ల వయస్సు యువత ఉద్యోగాల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. కొత్త ప్రభుత్వం రాగానే తమ డిమాండ్లు పరిష్కరిస్తామని చెప్పారు. కానీ ఆ దిశగా అడుగులు మాత్రం పడలే. ఈ ప్రభుత్వానికి రాజకీయాలపై ఉన్న దృష్టి విద్యార్థులు, నిరుద్యోగులపై లేదు. ఉస్మానియా యూనివర్సిటీలో దీక్ష చేస్తానంటే సర్కారు ఒప్పుకోలేదు. మనుషులు చచ్చిపోయినా పట్టించుకోకపోవడం ప్రజాపాలనా?. నా ఫోన్ లాక్కుని ఎవరితోనూ మాట్లాడనీయడం లేదు. డీఎస్సీ రద్దు చేసి.. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వేయాలి. రేపటి నుంచి మా సత్తా ఏంటో చూపిస్తాం. 50 వేల ఉద్యోగాలు ఇచ్చే వరకు ఉద్యమాన్ని తీవ్రం చేస్తాం. ప్రభుత్వం జీవోలను విడుదల చేసే వరకు ఉద్యమిస్తామని చెప్పారు.

# ఇంటర్నెట్ మూవీ డేటాబేస్‌లో స్టోరీలైన్

**ప్రభాస్ రాజాసాబ్ కోసం అభిమానుల ఆత్రుత**

హైదరాబాద్,జూలై2(అక్షరం న్యూస్)

ప్రభాస్ ప్రస్తుతం 'కల్కి' విజయాన్ని ఆస్వాదిస్తున్నారు. ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ కావడంతో అభిమానులంతా ఆయన తర్వాత సినిమా 'రాజాసాబ్' కోసం ఎదురుచూస్తున్నారు. దీంతో ఆ సినిమాకు సంబంధించిన ప్రతీ వార్త వైరల్ అవుతోంది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రంపై ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ పోర్టల్ 'ఇంటర్నెట్ మూవీ డేటాబేస్' పెట్టిన స్టోరీలైన్ సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. దీనికి టాలీవుడ్ నిర్మాత శ్రీనివాస కుమార్(ఎస్‌కెఎన్) ఫన్నీ రిప్లై ఇచ్చారు. ఇంటర్నెట్ మూవీ డేటాబేస్ 'రాజాసాబ్' స్టోరీ లైన్‌ను తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. 'కొన్ని దుష్టశక్తుల వల్ల ఎదురయ్యే కష్టాలను ప్రేమజంట ఎలా ఎదుర్కొంది' అనే అంశంతో సినిమా రూపొందుతున్నట్లు తెలిపింది. ఈ స్టోరీలైన్ వైరల్ కావడంతో టాలీవుడ్ నిర్మాత స్పందించారు. 'ఐఎమ్‌డీబీ' టీమ్ చాలా తెలివైనది. 'రాధేశ్యామ్' స్టోరీ లైన్‌ను ఈ సినిమాకు కూడా కాపీ చేసింది. సిల్లీ ఫెలో' అని రిప్లై పెట్టారు. దర్శకుడు మారుతి కూడా గతంలో ఐఎమ్‌డీబీ పెట్టిన స్టోరీలైన్‌పై స్పందించిన సంగతి తెలిసిందే. 'అరెరే.. నాకు ఈ స్టోరీలైన్ గురించి తెలియక మరో స్క్రిప్ట్‌తో సినిమా తీస్తున్నాను. ఇప్పుడు ఐఎమ్‌డీబీ సమాజం నా స్క్రిప్ట్‌ను అంగీకరిస్తుందో, లేదో అని ఆయన రాసుకొచ్చారు. 'రాజాసాబ్' విషయానికొస్తే.. ఎలాంటి ప్రచారం లేకుండా దీన్ని ప్రారంభించారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ తదితరులు ప్రభాస్‌తో ఆడి పాడనున్నారు. ఇప్పటికే పలు షెడ్యూళ్ల షూటింగ్ కూడా పూర్తయింది. ఇందులో ప్రభాస్ సరికొత్త పాత్రలో కనిపించనున్నారు.




# పూర్తి కావస్తున్న గేమ్ ఛేంజర్ షూటింగ్




హైదరాబాద్,జూలై2(అక్షరం న్యూస్)

టాలీవుడ్ సినీ జనాలతోపాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి గేమ్‌ఛేంజర్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. కాగా ఈ చిత్రం చాలా కాలం నుంచి షూటింగ్ జరుపుకుంటుందని తెలిసిందే. ఇంతకీ సినిమా ఎప్పుడు పూర్తవుతుందో.. కొత్త అప్‌డేట్స్ ఎప్పుడు వస్తాయోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్న అభిమానుల కోసం శంకర్ కాంపౌండ్ నుంచి ఓ క్లారిటీ వచ్చేసింది. గేమ్ ఛేంజర్ షూటింగ్ ఇంకా 10-15 రోజులు మాత్రమే మిగిలి ఉందని శంకర్ చెప్పాడు. ఇండియన్ 2 విడుదలవగానే వీలైనంత త్వరగా గేమ్ ఛేంజర్‌ను పూర్తి చేస్తానని చెప్పడంతో హమ్మయ్య అని ఊపిరి పీల్చుకుంటున్నారు. ఈ మూవీలో సునీల్, నవీన్ చంద్ర, శ్రీకాంత్, బాలీవుడ్ నటుడు హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరాయ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గేమ్‌ఛేంజర్‌లో రాంచరణ్ కథానుగుణంగా తండ్రీ కొడుకులుగా కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్.. కాగా తండ్రి పాత్రకు జోడీగా అంజలి కనిపించనుంది. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి పాపులర్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# అడ్వెంచరస్ డ్రామాగా తంగలాన్

హైదరాబాద్,జూలై2(అక్షరం న్యూస్)

కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ సినిమా తంగలాన్ . హిస్టారికల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి పా రంజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వస్తోన్న ఈ చిత్రంలో మలబార్ సోయగం మాళవికా మోహనన్, పార్వతి తిరువొత్తు ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. పశుపతి, డానియెల్

కల్టగిరోన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అడ్వెంచరస్ డ్రామా నేపథ్యంలో బంగారం, రక్తం, కన్నీటి చుట్టూ సాగే కథగా తంగలాన్ ఉండబోతుందని గ్లింప్స్, ఫస్ట్ లుక్ పోస్టర్లు చెప్పకనే చెబుతున్నాయి. విక్రమ్ తంగలాన్‌లో తన పాత్రకు న్యాయం చేసేందుకు ఎంత ప్రాణం పెట్టి రిస్క్ చేశాడో తెలియజేస్తూ మేకర్స్ రిలీజ్ చేసిన వీడియో చూసిన సినీ జనాలు విక్రమ్ డెడికేషన్‌కు హ్యాట్సాఫ్ చెబుతున్నారు.కాగా తంగలాన్ ఎప్పుడు ప్రేక్షకుల ముందుకొస్తుందనే దానిపై ఏదో ఒక వార్త నెట్టింట చక్కర్లు కొడుతూనే ఉంది. ముందుగా వచ్చిన వార్తల ప్రకారం ఈ చిత్రం ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలవుతోంది. ఈ విషయాన్ని నిర్మాత ధనుంజయన్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. తమిళ సినిమాలో ఐకానిక్ మూవీగా నిలిచిపోనుంది. 18వ శతాబ్దం-19వ శతాబ్దం మధ్య సాగే కేజీఎఫ్ బ్యాక్‌డ్రాప్ కథ ఇది. చియాన్ విక్రమ్ యాక్టింగ్ మీ అందరినీ ఆశ్చర్యపరచడం పక్కా. సినిమా ఆగస్టు 15న వస్తుందంటూ క్లారిటీ ఇచ్చేశారు. దీంతో ఫుల్ ఖుషీ అవుతున్నారు విక్రమ్ అభిమానులు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేళ్ రాజా తెరకెక్కిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తంగలాన్ నుంచి ఇప్పటికే మాళవికా మోహనన్ లుక్ విడుదల చేయగా.. డీగ్లామరైజ్‌డ్‌గా కనిపిస్తూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది.



## వెంకటేశ్‌తో అనిల్ రావిపూడి చిత్రం

**యాక్షన్ నేపథ్యంలో మూవీ**



హైదరాబాద్,జూలై2(అక్షరం న్యూస్)

గతేడాది 'భగవంత్ కేసరి' చిత్రంతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడి తాజాగా మరో చిత్రానికి శ్రీకారం చుట్టారు. వెంకటేష్‌తో ఆయనొక సినిమా చేయబోతున్నారనే వార్త చాలాకాలంగా హల్‌చల్ చేస్తోంది. కొద్ది రోజుల క్రితం ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. 'ఎఫ్2', 'ఎఫ్3' చిత్రాల తర్వాత వెంకటేశ్ తో అనిల్ పని చేస్తున్న చిత్రమిది. ఇందులో ఓ నాయికగా మీనాక్షి చౌదరిని ఇప్పటికే ఎంపిక చేశారు. తాజాగా మరో నాయిక పాత్ర కోసం ఐశ్వర్య రాజేశ్‌ని తీసుకున్నట్లు ఆయన తెలిపారు. బాపట్ల జిల్లా శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన స్క్రిప్ట్ ను స్వామి పాదాల చెంత ఉంచి పూజలు నిర్వహించారు. అనంతరం అనిల్ రావిపూడి మాట్లాడుతూ 'యాక్షన్ నేపథ్యంలో సాగే సినిమా ఇది. ఇందులో వెంకటేశ్ భార్యగా ఐశ్వర్య, ఆయన ప్రియురాలి పాత్రలో మీనాక్షి చౌదరి కనిపించనున్నారు. ఈ నెల 3 నుంచి చిత్రీకరణ మొదలుపెడతాం. నవంబరులో పూర్తి చేసి వచ్చే సంక్రాంతికి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని అన్నారు. ఎస్.వి.సి సంస్థలో వస్తున్నా 58వ చిత్రమిది. దిల్ రాజు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## నాని సరిపోదా శనివారం నుంచి సాంగ్ విడుదల




హైదరాబాద్,జూలై2(అక్షరం న్యూస్)

న్యాచురల్ స్టార్ నాని కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం 'సరిపోదా శనివారం'. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో నాని 31గా తెరకెక్కుతున్న సరిపోదా శనివారం నుంచి ఇప్పటికే మేకర్స్ మ్యూజికల్ హీట్ వేవ్ షురూ చేశారని తెలిసిందే. సూర్య మ్యాడ్‌నెస్ కౌంట్ డౌన్ షురూ.. అంటూ ఫస్ట్ సింగిల్ గరం గరం సాంగ్‌ను విడుదల చేయగా నెట్టింట హల్ చల్ చేస్తోది. ఈ మూవీని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేస్తున్నారు.ఈ చిత్రం ఇతర భాషల్లో టైటిల్‌తో విడుదలవుతుంది. ఈ మేరకు గరం గరం సాంగ్‌ను తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేశారు. అంటే సుందరానికి తర్వాత నాని-వివేక్ ఆత్రేయ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ మూవీలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంక ఆరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ యాక్టర్ ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ మూవీకి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మిస్తోంది. గ్యాంగ్‌లీడర్ తర్వాత నాని, ప్రియాంకా మోహన్ కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది.

## కల్కిని తట్టుకుని నిలబడ్డ మహారాజు

హైదరాబాద్,జూలై2(అక్షరం న్యూస్)

కంటెంట్ నమ్మి సినిమాలు చేసే స్టార్ యాక్టర్లలో ఒకరు కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ సేతుపతి . ఈ స్టార్ హీరో నటించిన తాజా చిత్రం మహారాజ . నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో మక్కళ్ సెల్వన్ 50 గా తెరకెక్కిన మహారాజ జూన్ 14న తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైంది. విడుదలైన మొదటి రోజు నుంచి వసూళ్ల విషయంలో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ప్రభాస్ కల్కి 2898 ఏడీ ఫీవర్ కొనసాగుతున్నప్పటికీ మహారాజ రికార్డు వసూళ్లు రాబట్టడం విశేషం. మహారాజ మూడో వీకెండ్‌లో వరల్డ్‌వైడ్‌గా రూ.100 కోట్ల గ్రాస్ రాబట్టింది. తాజా సమాచారం ప్రకారం ఇండియావైడ్‌గా రూ.76 కోట్లు, ఓవర్సీస్‌లో రూ.24 కోట్లుగా ఈ వసూళ్లు ఉన్నాయి. ఈ ఏడాది రూ.100 కోట్ల మార్క్ అధిగమించిన తమిళ సినిమాగా మహారాజ రికార్డుల్లోకెక్కడం విశేషం. గత గురువారం విడుదలైన కల్కి 2898 ఏడీ గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద అద్భుతాలు సృష్టిస్తున్నప్పటికీ మహారాజ ఈ స్థాయిలో వసూళ్లు రాబట్టి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుండటం విశేషం. కల్కి 2898 ఏడీ ఐదు రోజుల్లో రూ.600 కోట్లకుపైగా కలెక్షన్లు రాబట్టింది. అంతేకాదు మహారాజ వరల్డ్ వైడ్ బాక్సాఫీస్ వద్ద టాప్ గ్రాస్ సాధించిన అరణ్మనై 4ను అధిగమించడం విశేషం. ఈ హార్రర్ కామెడీ ప్రపంచవ్యాప్తంగా రూ.99 కోట్లు గ్రాస్ సాధించింది. మహారాజ లాంగ్ రన్‌లో రూ.105 కోట్లు వసూళ్లు చేసే అవకాశాలున్నాయని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు.

## మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థినికి చేయూత



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జూలై 2/ అక్షరం న్యూస్ :** భద్రాచల పట్టణం సుభాష్ నగర్ కాలనీకి చెందిన పేద విద్యార్థిని కొత్తపల్లి శాలిని త్రివేణి జూనియర్ కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్నది. పేద విద్యార్థిని శాలినికి మొదటి సంవత్సరానికి సంబంధించిన బుక్స్ మెటీరియల్ కోసం మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ వి.బాలరాజు సహకారంతో విద్యార్థులకు తల్లికి 2000 రూపాయలు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్థాపకులు కొప్పుల మురళి మాట్లాడుతూ ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. విద్య ద్వారానే పేదరికం నిర్మూలన సాధ్యం అవుతుందని అన్నారు. పేద విద్యార్థిని శాలిని చదువు కోసం భవిష్యత్తులో కూడా ట్రస్టు ద్వారా చేతనైన సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి, సభ్యులు వి.బాలరాజు, కోమటిరెడ్డి. చైతన్య, సాయికుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## వైద్య వృత్తి ఎంతో గొప్పది

**- మల్లాపూర్ గ్రామ మాజీ తాజా ఉపసర్పంచ్ బుడిగే పర్శరాములు గౌడ్**



**కరీంనగర్, తిమ్మాపూర్ జూలై 02 (అక్షరం న్యూస్):** వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని మల్లాపూర్ గ్రామ మాజీ తాజా ఉపసర్పంచ్ బుడిగే పర్శరాములు గౌడ్ అన్నారు.డాక్టర్స్ డే సందర్భంగా (ఆర్.ఎం.పి) కోమటి రుషికేష్ ను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా పర్శరాములు గౌడ్ మాట్లాడుతూ ఏ వృత్తికీ లేని గౌరవం ఒక్క వైద్యానికే దక్కుతుంది వైద్యులకు భగవంతుని తర్వాత స్థానాన్ని ఇస్తారని అన్నారు.

## తల్లాడలో రహదారులపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి..

**- డివైఎఫ్ఐ నాయకులు నరేష్..**



**ఖమ్మం/తల్లాడ జూలై 2 (అక్షరంన్యూస్):** భారత ప్రజాతంత్ర యువజన సమైక్య తల్లాడ మేజర్ గ్రామపంచాయతీలో యువజన సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వే సందర్భంగా తల్లాడ మండల కార్యదర్శి సత్తెనపల్లి నరేష్ మాట్లాడుతూ ఈ సర్వేలో వివిధ రకాల సమస్యలను వెలుగు చూడటం జరిగింది. తల్లాడ గ్రామపంచాయతీ ఏర్పడి ఇన్ని సంవత్సరాలు అవుతున్నా కానీ గ్రామపంచాయతీ ఇటు భద్రాచలం మణుగూరు కొత్తగూడెం ప్రాంతాలకు వెళ్లాలన్న సత్తుపల్లి అశ్వరావుపేట విజయవాడ విశాఖపట్నం ప్రాంతాలకు వెళ్లాలన్న తల్లాడ జంక్షన్ గా ఉన్నది కానీ తల్లాడ లో ఎటువంటి ట్రాఫిక్ సిగ్నల్స్ గాని ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు గాని జరగటం లేదు మన గ్రామపంచాయతీ చుట్టుపక్కల ఉన్న వైరా ఏన్కూరు కల్లూరు గ్రామపంచాయతీలలో సెంట్రల్ లైటింగ్ మరియు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. కానీ తల్లాడలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగటం లేదు మనకు వచ్చిన బస్ డిపో పోయింది, జూనియర్ కాలేజ్ పోయింది ఇవన్నీ పోతూ ఉన్నా గాని అధికార ప్రతిపక్షాలు మాత్రం నోరు మెదపటం లేదన్నారు. తల్లాడని అభివృద్ధి పదంలో నడిపించడం బాధ్యతగా స్వీకరించడం లేదు తల్లాడలో సెంట్రల్ లైటింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేశారు.

## వైద్యులు ప్రజలకు చేస్తున్న సేవలు మరువలేనివి

**- మల్లాపూర్ తాజా మాజీ ఉపసర్పంచ్ బుడిగే పర్శరాములు గౌడ్**



**కరీంనగర్, తిమ్మాపూర్ జులై 02 (అక్షరం న్యూస్):** వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని,ప్రజల ప్రాణాలు కాపాడేందుకు 24 గంటలు అందుబాటులో ఉండే నిజమైన హీరోలు డాక్టర్లు అని మల్లాపూర్ తాజా మాజీ ఉపసర్పంచ్ బుడిగే పర్శరాములు గౌడ్ అన్నారు.గ్రామం ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందజేస్తున్న (ఆర్.ఎం.పి) కొండ శ్రీనివాస్ ను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా పర్శరాములు గౌడ్ మాట్లాడుతూ వైద్యుడిని భగవంతుడితో సమానంగా ప్రతి ఒక్కరు కొలుస్తారని గుర్తు చేశారు.తల్లి జన్మనిస్తే వైద్యుడు సాధ్యమైనంత వరకు పునర్జన్మని కల్పిస్తాడని అన్నారు.వైద్యులు చేస్తున్న సేవలను తెలిపేందుకే జాతీయ వైద్య దినోత్సవం లో భాగంగా సన్మానం చేసినట్లు వారు తెలిపారు.

## ఎన్టిపిసిలో బాధ్యతతో పనిచేసే ఉద్యోగుకి మంచి గుర్తింపు

**- ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యుడు రామ్ చందర్**



**జ్యోతి నగర్ జులై 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** బాధ్యతతో విధులు నిర్వహించే ఉద్యోగికి సంస్థ నుండి సమాజం నుండి మంచి గుర్తింపు లభిస్తుందని ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్ అన్నారు. రామగుండం ఎన్టిపిసి ఈ డి కార్యాలయంలో పీఎస్ గా విధులు నిర్వహిస్తూ ఇక్కడి నుండి ఎన్టిపిసి సదరన్ రీజియన్ హెడ్ కోటర్స్ హైదరాబాద్ కు బదిలీపై వెళ్తున్న పి నరేందర్ సోమవారం రాత్రి ఎన్ టి పి సి కార్మిక సంఘ్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన బాధ్యతలను గుర్తిస్తూ విధులు నిర్వహించి సేవలందిస్తే సంస్థ గుర్తించి ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు , రామగుండం ఎన్టిపిసి లో రెండు దశాబ్దాలకు పైగా వివిధ డిపార్ట్మెంట్లలో బాధ్యతతో విధులు నిర్వహించిన పి నరేందర్ బదిలీపై ఇక్కడి నుండి హైదరాబాద్ ఎన్టిపిసి కార్యాలయం వెళ్తున్న అక్కడ కూడా ఇదే విధంగా పనులు చేస్తూ పై అధికారుల మనలను పొందుతాడని అన్నారు, బదిలీపై వెళుతున్న సందర్భంగా ఎన్ టి పి సి కార్మిక సంఘ్ నాయకులు కే భాస్కర్ రెడ్డి సాగర్ రాజు చల్ల సత్యనారాయణ రెడ్డి గిరి కొమురయ్య తో పాటు తోటి ఉద్యోగులు పోగుల స్వామి తదితరులు ఘనంగా సన్మానించారు

# నేరాస్థలకు షెల్టర్ ఇస్తే చట్ట ప్రకారం నేరం

**- ఎస్సై జి. అశోక్ రెడ్డి**



**ఓదెల/ పెద్దపల్లి జులై 02(అక్షరం న్యూస్):** పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల పొత్కపల్లి గ్రామము లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం మంగళవారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ, అదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోత్కపల్లి గ్రామము లో పెద్దపల్లి డి.సి.పి మేడం, పెద్దపల్లి ఏసిపి కృష్ణ యాదవ్ సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి పర్యవేక్షణలో పొత్కపల్లి ఎస్సై జి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై అశోక్ రెడ్డి పలువురుని ఉద్దేశించి మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు, ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , కాలనీ లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కాలనీ లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది, అంబర కొండయ్య మాచర్ల సాయిలు తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్‌సి విద్యార్థులకు అడ్మిషన్లు నిరాకరిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

**-పాఠశాల లో చేరే విద్యార్థులకి టెస్ట్ నిర్వహించి అడ్మిషన్ నిరాకరించటం**
**-వేరే పాఠశాల లో, వేరే ఊరిలో చేరమని అడ్మిషన్ నిరాకరిస్తున్న ప్రిన్సిపాల్**
**-ప్రిన్సిపాల్ పై డీఈవో కార్యాలయం లో ఫిర్యాదు చేసిన**
**-ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, బీజేపీ నాయకులు**
**-తను ఎవరి అడ్మిషన్ ని నిరాకరించలేదని అక్షరం ప్రతినిధి తో తెలిపిన ప్రిన్సిపాల్**




**చొప్పదండి/ కరీంనగర్, జులై 02( అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలో ఉన్న సమీకృత షెడ్యూల్డు కులముల సంక్షేమ హాస్టల్ కు చెందిన ఏస్సి విద్యార్థులకు ప్రవేశాలు నిరాకరిస్తూ బడిలో చేర్చుకొనని చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రోజున జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో కొలిమికుంట ఎంపీటీసీ తోట కోటేశ్, అర్నకొండ ఎంపీటీసీ గొల్ల సునంద –గట్టయ్య తదితర బీజేపీ నాయకులతో కలసి జిల్లా విద్యాశాఖ కార్యాలయ సూపరింటెంట్ కు వినతిపత్రం అందచేసిన అనంతరం వారు విలేఖరులతో మాట్లాడుతూ చొప్పదండి బాలుర ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థులకు అడ్మిషన్లు ఎందుకు నిరాకరిస్తున్నారో జిల్లా విద్యాశాఖాధికారి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ పాఠశాల ప్రిన్సిపాల్ నిరుపేద దళిత విద్యార్థులకు ప్రవేశాలు నిరాకరిస్తుంటే జిల్లా అధికార యంత్రాంగం చోద్యం చూస్తుందని నిప్పులు చెరిగారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం బడిబాట నిర్వహిస్తూ ప్రైవేటు బడులలో కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేరమని ప్రోత్సహిస్తుంటే చొప్పదండి లో మాత్రం ఇందుకు విరుద్ధంగా బాలుర ఉన్నత పాఠశాలలో చేరతామని వచ్చిన విద్యార్థులను చేర్చుకోకుండ దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ వైఖరితో నిరుపేద దళిత విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉందని జిల్లా విద్యాశాఖాధికారి తక్షణం స్పందించి సమీకృత సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు ప్రవేశాలు ఇప్పించాలని, విద్యా హక్కు చట్టం ను ఉల్లంఘిస్తున్న ప్రిన్సిపాల్ ను తక్షిణం సస్పెండ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువమోర్చా అధ్యక్షుడు మొగిలి మహేష్ మాజీ మండల శాఖ అధ్యక్షుడు సింగిరెడ్డి భూమిరెడ్డి, గుండె వెంకటేష్,మ్యకల రాములు, గసికంటి రవి తదితరులు పాల్గొన్నారు.

### తను ఎవరి అడ్మిషన్‌ని నిరాకరించలేదు..

తను ఎవరి అడ్మిషన్ ని నిరాకరించలేదని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ వైద్యుల రాజిరెడ్డి అక్షరం ప్రతినిధితో తెలిపారు. అక్షరం ప్రతినిధి తో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తను ఎవరి అడ్మిషన్ ని నిరాకరించలేదని, అనవసరం గా తనపై ఆరోపణలు చేస్తున్నారని, కనీసం ఈ ఫిర్యాదు ఇచ్చిన వాళ్ళు ఈ విషయం గూర్చి తనని అడగడం కూడా చేయలేదని, స్థానికంగా వున్న పాఠశాలలో విధులు నిర్వహించే తనని ఈ విషయం గూర్చి అడగకుండా డీఈవో ఆఫీస్ లో ఫిర్యాదు చేయటం ఏమిటని అన్నారు. తను కేవలం టీసి లేకుండా వచ్చి అడ్మిషన్ అడిగే వారినే టీసి తీసుకుని వచ్చి అడ్మిషన్ తీసుకోండి అని చెప్పానని, ఎందుకంటే టీసి తీసుకురాకుండా అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులు కొన్ని రోజుల తర్వాత చెప్పకుండా వేరే పాఠశాల కి వెళ్తున్నారని, దీని వలన వేరే విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వలేకపోతున్నామని, అలాగే కొత్తగా చేరే విద్యార్థులకి సరిపడా తరగతి గదులు లేవని, అలాగే తమ పాఠశాల లో చేరే విద్యార్థులకి కేవలం వారు చదివిన కింది తరగతుల్లోని పాఠ్యంశాలని అడిగి విద్యార్థి ప్రతిభ ను తెల్సుకుంటున్నామే తప్ప వీరికి అడ్మిషన్ ని నిరాకరించటం లేదని ప్రిన్సిపాల్ వివరణ ఇచ్చారు.

- ప్రిన్సిపాల్

# కంకర పోశారు.. తారు పోయడం మరిచారు...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం/ జులై 2 / అక్షరం న్యూస్:** దమ్మపేట మండల పరిధిలోని మారుమూల గ్రామాలలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం మారడంతో కుంటున్న పడ్డాయని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. బీటీ రోడ్ల నిర్మాణానికి గత ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినప్పటికీ నిధులను ఈ ప్రభుత్వం సక్రమంగా ఉపయోగించుకోవడంలో విఫలమైందని మాజీ అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక, మండల పరిధిలోని రోడ్ల నిర్మాణానికి కాంట్రాక్టర్లు కంకర, డస్ట్ ( కెమికల్స్ తో కూడిన పౌడరు ) వేసి అలా వదిలేయడంతో మొన్న కురిసిన అకార వర్షాలు కారణంగా ఆ డస్ట్ మొత్తం కొట్టుకుపోయి ఉత్తి కంకర రోడ్డుపై మిగలడంతో వాహనదారులు, మరియు పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రత్యేకంగా వాహనదారులైతే తమ వాహనాలకు ఈ కంకర కారణంగా ఎప్పుడు పంచరులు పడతాయని భయాందోళనతో బిక్కు బిక్కు మంటూ ప్రయాణం సాగిస్తున్నారు. ఈ బీటీ రోడ్ల గురించి గత బిఆర్ఎస్ ప్రభుత్వ నాయకులను వివరణ కోరగా ఎన్నికల నియమావళి రాకుండా ఉంటే మేమే పూర్తి చేసే వారమని, ఎన్నికల కారణంగా పూర్తి చేయడం కుదరలేదని, ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి వచ్చిందని, మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలు తాము అధికారంలో ఉండగా తెచ్చిన నిధులతో ఈ ప్రభుత్వ ప్రతినిధులు సక్రమంగా వినియోగించి పనిచేయాలనిఅన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ఈ బీటీ రోడ్ల పట్ల శ్రద్ధ వహించి వాన దారుల యొక్క బాధను అర్థం చేసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# శ్రీ చైతన్య స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని ధర్నా






**- 8,9,10 తరగతులను సీజ్ చేసిన ఎంఈఓ**

**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 02(అక్షరం న్యూస్):** విద్యాశాఖ అనుమతులు లేకుండా 8,9,10 తరగతులు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ పై ఎల్కతుర్తి ఎంఈఓ రవీందర్ చర్యలు తీసుకున్నారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం ఇంద్రనగర్ గ్రామంలోని శ్రీ చైతన్య ఈ టెక్నో స్కూల్ ముందు మంగళవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి ప్రణీత్ ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఎంఈఓ రవీందర్ పాఠశాలకు వచ్చి తనిఖీలు చేపట్టారు. అనంతరం డిఈఓ ఆదేశాల మేరకు పాఠశాలలోని 8,9,10 తరగతులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి ప్రణీత్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేని శ్రీ చైతన్య స్కూల్ ను శాశ్వతంగా సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల యాజమాన్యం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని ఓ ఇంట్లో పాఠ్యపుస్తకాలు, షూ, టై, బెల్ట్, స్టేషనరీ వంటివి అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. ఎలాంటి అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యాబోధన చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. కార్పొరేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల అమ్మకాలు జరిపితే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, కాసరబోయిన రవితేజ, సందీప్, కళ్యాణ్, నరేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి అస్తిత్వం కొరకు ఆలోచన చేద్దాం..

**- ఆకోజు సునీల్ కుమార్. బి ఆర్ ఎస్ మండల నాయకులు**




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 2/ అక్షరం న్యూస్ :** 2014 జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది కానీ భద్రాచలం నియోజకవర్గం తెలియని నిస్సందేహం మొదలయ్యింది. తెలంగాణ రాష్ట్రం వచ్చినందుకు ఆనందపడాల లేక మా నియోజకవర్గం అస్తిత్వం ముక్కలైంది అని బాధపడాలో అర్థం కాని స్థితిలో భద్రాచలం నెట్టవేయబడింది.అనంతరం అన్ని రాజకీయ పార్టీలు భద్రాచలం అభివృద్ధిని కోరుకునే వ్యక్తులు. సంఘాలు .సామాజిక సేవకులు . భద్రాద్రి పుర ప్రముఖులు. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు. భద్రాచలం నుండి వెళ్లిపోయిన ఐదు పంచాయతీలు తిరిగి తెలంగాణలో కలపాలని అంకుటిత దీక్షతో చేయని పోరాటం లేదు ఎక్కని మెట్టు లేదు. దిగని మెట్టు లేదు.రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తున పోరాటం చేసిన ప్రభుత్వాలు ఆలకించిన పాపాన పోలేదు. ప్రతి ఎన్నికల్లో ఐదు గ్రామపంచాయతీలు విలీన అంశంపై చర్చ పెట్టి భద్రాచలం ప్రజల్లో ఆశలు పెంచారే తప్ప ఆచరణలో సాధ్యం కాలేదు..

ఐదు గ్రామపంచాయతీలు భద్రాచలం పట్టణంలో కలిస్తే తప్ప భద్రాచలం పట్టణం అభివృద్ధి చెందే ఆస్కారం లేదు అనేది స్పష్టంగా కనపడుతుంది..భద్రాచలంలో ఇంకా మెరుగైన సౌకర్యాలు రావాలన్న విద్యా వ్యవస్థ .ఆరోగ్య వ్యవస్థ. బలోపేతం కావాలన్నా స్థలం సమస్య చాలా తీవ్రంగా వేధిస్తుంది..గోదావరి వరదలు వస్తే ఇరు రాష్ట్రాల అధికారులు ఏమి చేయాలి అర్థం కాని స్థితిలో నెట్టవేయబడుతున్నారు..

ఎటపాక మండలం చివరి ప్రాంతం కావున ఇక్కడి వరద పరిస్థితి ఇక్కడ ప్రజల పరిస్థితి ఆ ప్రాంతంలో ఉన్న అధికారులకు నాయకులకు తెలియక పునరావాస కేంద్రాలు ఏ విధంగా నడపాలు అర్థం కాని స్థితిలో ఏమి జరిగిందో గత వరదల్లో మనం చూశాం..దేవస్థానం అభివృద్ధికి కూడా 5 పంచాయతీలు విలీనా అంశం అడ్డం వస్తుంది. భద్రాచలం పట్టణంలో చెత్త పోసుకోవడానికి స్థలం లేకపోవడంతో గోదావరి కట్ట కింద పోసి పవిత్ర గోదావరి తీరం కలుషితం చేయాలని ఆలోచన ప్రజలకు అధికారులకు లేకపోయినా కానీ తప్పని పరిస్థితుల్లో గోదావరి ఒడ్డున చెత్త పోయడం జరిగింది . తద్వారా దుర్గంధం వేద జల్లి శివారు ప్రాంత ప్రజలు నాన ఇబ్బందులు పడ్డ పరిస్థితి అందరం చూశాం.9 కిలోమీటర్లు ఆంధ్రాలో ప్రయాణించి మళ్లీ తెలంగాణకు చేరుకొని ఆంధ్రాలో ఏదైనా జరిగితే రంపచోడవరం. కాకినాడ కోర్టులకు వెళ్లి అక్కడ ఏమి చేయాలో అర్థం కాని స్థితిలో మన 5 పంచాయతీల ప్రజలు కూడా ఇబ్బందులు పడ్డారు..ఈ నేపథ్యంలో ఆనాడు పార్లమెంట్లో బి ఆర్ ఎస్ ఎంపీలు ఏడు మండలాలు ఇవ్వాలి అని పెద్ద ఎత్తున ఆందోళన చేసినప్పటికీ అప్పటి ఇప్పటి కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టింది..

దేశంలో మిగతా రాముడు ప్రాంతాలపైన విపరీతమైన అభిమానం చూపెట్టిన భాజపా సర్కార్ కూడా భద్రాచలం విస్మరణం చేసిందని సాక్ష్యంగా కనపడుతుంది..భద్రాచలం పట్టణంలో వామపక్షాలు. రాజకీయ పార్టీలు. అనేక సామాజిక సంఘాలు. ప్రతిపక్ష రాజకీయ పార్టీలు అంతిమంగా భద్రాచలం ప్రజల మొత్తం పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించారు. అయిన ఫలితం శూన్యం..2022లో గోదావరి వరదల సందర్భంగా అప్పటి జిల్లా మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ గారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. ఒకానొక సందర్భంలో ఇరు రాష్ట్ర మంత్రులకు మీడియా చర్చల్లో పెద్ద ఎత్తున వాగ్వాదం కూడా జరిగింది..

ప్రస్తుత గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు భద్రాచలం సభలో ఐదు పంచాయతీలు తెలంగాణకు ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుత ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు గారు సైతం ఐదు పంచాయతీలు అంశంపై ఎన్నికల్లో వెళ్లి భద్రాచలం శాసనసభ్యులు గా గెలవడం జరిగింది..

కాబట్టి ఇది కేవలం రాజకీయ ప్రయోజనాలకు కాకుండా భద్రాచలం అస్తిత్వం కొరకు భద్రాద్రి అభివృద్ధిని ఆకాంక్షించే వారిగా మనం ప్రజల పక్షాన రేపు 6వ తేదీన జరగబోయే ఇరు రాష్ట్ర ముఖ్యమంత్రిల సమావేశంలో ఐదు పంచాయతీల విలీనం అంశంపై చర్చ జరిగి భద్రాచలం అభివృద్ధి కావాలని మనందరం ఆకాంక్షిద్దాం .ఆ విధంగా మన సమస్య ఇరు రాష్ట్ర ముఖ్య మంత్రుల దృష్టికి వెళ్లే విధంగా ఎవరికి తోచిన స్థాయిలో వారు ఈ విషయాన్ని ఏదో ఒక రూపంలో మీరు ప్రభుత్వాలలో ముఖ్యులుగా ఉన్న నాయకులకు చేరవేసి భద్రాచలం అభివృద్ధికి ఐదు పంచాయతీ తెలంగాణలో కలుపుటకు మనందరం

# ఆశ్రమ పాఠశాలలకు తాజా పండ్లనే సరఫరా చేయాలి..

**- ఐ టి డి ఏ పి ఓ రాహుల్**



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జులై 2 /అక్షరం న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న గురుకుల కళాశాల, ఈ ఆర్ ఎస్ కళాశాలలకు నాణ్యతతో కూడిన సీజన్లను బట్టి తాజా పండ్లు ఫలాలు సరఫరా చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత ఏజెన్సీదారులతో అన్నారు.మంగళవారం నాడు తన ఛాంబర్ లో జిసిసి మరియు ఏజెన్సీల ద్వారా సరఫరా అయ్యే గతంలో వంట సామాగ్రి కోసం నిర్వహించిన టెండర్ ప్రక్రియలో మిగిలిపోయిన సీజన్లను బట్టి సరఫరా చేసే వివిధ రకాలైన పండ్లకు సంబంధించిన టెండర్ ప్రక్రియలో ఆయన పాల్గొన్నారు. గిరిజన గురుకుల పాఠశాలలో ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థిని , విద్యార్థుల కు నాణ్యమైన పౌష్టికరమైన ఆహారంతో పాటు తాజా పండ్లు ఫలాలను సరఫరా చేయడానికి , జిల్లాలోని పేరుగాంచిన ఏజెన్సీల ద్వారా ఈ టెండర్ ప్రక్రియ ద్వారా కమిటీ సభ్యుల సమక్షంలో ఎంపిక చేయడం జరిగిందని, అరటి పండ్లు, సీజన్ బట్టి వివిధ రకాల పండ్లు, నాణ్యతతో కూడినవి సరఫరా చేయాలని ,ఏమాత్రం నాసిరకమైన కుళ్ళిపోయిన పండ్లు, ఫలాలను సరఫరా చేస్తే విద్యార్థిని ,విద్యార్థుల యొక్క ఆరోగ్యం పాడైపోవడమే గాక వారి యొక్క చదువుకు భంగం కలుగుతుందని, విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తాజా పండ్లు ఫలాలు సరఫరా చేయాలని ,పాఠశాలల నుండి కానీ, సంబంధిత ప్రిన్సిపాల్ నుండి గాని, పండ్లు ఫలాలు సరఫరా విషయంలో ఏమైనా ఫిర్యాదులు వస్తే సంబంధిత ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జిసిసి అధికారులు ,మేనేజర్లు, ఏజెన్సీ వారు సరఫరా చేస్తున్న పండ్లు ఫలాలు నాణ్యతగా ఉన్నవి లేనివి గమనించాలని, నాసిరకంగా ఉన్న పండ్లు ఫలాలు గురుకుల ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలలకు సరఫరా కాకుండా చూడాలని అన్నారు. సంబంధిత ప్రిన్సిపాల్ లు పాఠశాలకు, ఏజెన్సీదారులు సరఫరా చేస్తున్న అరటి పండ్లు, సీజన్ ను బట్టి పండ్లు ఫలాలు సరఫరా చేసినది పూర్తిగా పరిశీలించిన తర్వాతనే తీసుకోవాలని ఆయన అన్నారు. నాసిరకంగా ఉన్నవి, కుళ్లిపోయినవి పండ్లు ఫలాలు సరఫరా చేస్తే వెంటనే మా దృష్టికి తీసుకొని రావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గురుకులం ఆర్సిఓ వెంకటేశ్వరరాజు, డిఎంజిసిసి దావీదు, ఏవో నరేందర్, సిబ్బంది, ఏజెన్సీ దారులు తదితరులు పాల్గొన్నారు.

# భవనాల కట్టారు.. మరమగ్గాలు మరిచారు..

**- ప్రభుత్వాలు మారిన పద్మశాలీల రాత మారలేదు**
**- మండల కేంద్రంలో నిరుపయోగంగా పవర్లూమ్ భవనం పట్టించుకోని అధికారులు**



**ఓదెల/ పెద్దపల్లి జులై 02(అక్షరం న్యూస్ ):** ఓదెల మండల కేంద్రంలో పద్మశాలీల ఉపాధి కల్పన కోసం దాదాపు పది పదిహేను సంవత్సరాల క్రితం 36 లక్షల కేంద్ర ప్రభుత్వం నిధులతో మరమగల పవరూమ్ ఏర్పాటు చేశారు ఇప్పటివరకు ప్రభుత్వాలు మారిన మరమగల పరిస్థితులు మారకపోవడం విచారకరమని పద్మశాలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి కోసం దూర ప్రాంతాలకు వెళుతున్న నేత కార్మికులు- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిదులు బతుకుతెరువు కోసం కోసం, ఆత్మహత్యల నివారణ కోసం కేంద్ర ప్రభుత్వం నిధులతో ఉమ్మడి జిల్లాలో రూ.32 లక్షల చొప్పున మూడు పవర్లూమ్ భవనాలు మంజూరు చేశారు. ఇందులో ఓదెల మినహా సిరిసిల్ల, ఇల్లంతకుంటలో భవనాల నిర్మాణం పూర్తికాగా ప్రస్తుతం కార్మికులు జీవనోపాధి పొందుతున్నారు. వీటి పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా డిఆర్డిఓ అధికారులకు అప్పజెప్పారు. అయినప్పటికీ ఓదెలలోని భవ నం ఉపయోగంలోకి రాకపోవడంతో కాల్వ శ్రీరాంపూర్, ఓదెల మండలాల నేత కార్మికు లకు సక్రమంగా పనులు లేక, అందు బాటులో ఉన్న పరమగ్గాల భవనం ఉపయో గంలో లేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వాలు మారిన పద్మశాలిల బతుకులు మాత్రం మారడం లేదని ఉపాధి కోసం నిర్మించిన భవనం సరైనటువంటి మగ్గాలు లేక నిరుపయోగంగా పడి ఉందని పలువురు పద్మశాలి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అనేక ప్రభుత్వాలు మారిన ఇప్పటివరకు ఏ అధికారి దీని పట్టించుకోని ఉపయోగములకు తెచ్చిన దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం నుంచి కొలనూర్ వైపు వెళ్లే బైపాస్ రోడ్డులో పదేళ్ల క్రితం నిర్మించిన పవర్ లూమ్ భవనం నిరుప యోగంగా ఉంటోంది. కేంద్ర ప్రభుత్వం నిధులు దాదాపు రూ.32 లక్షలతో మరమగ్గాల యూనిట్లు ఏర్పాటు కోసం ఈ భవనాన్ని నిర్మించి ఆదిలేశారు. అరకొర సౌకర్యాలతో ఉన్న ఈ భనానికి మొత్తం బిల్లులు చెల్లించగా, మర ఇగ్గాలు లేకపోవడం వల్ల నిరుపయోగంగా మారాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు మరమగ్గాలను ఉపయోగంలోకి తెస్తే పద్మశాలిజి కార్మికులకు ఉపాధి లభిస్తుందని విరుపయోగంగా ఉన్న ఈ పవర్ లూమ్ ను వినియోగంలోకి వస్తే కాల్వశ్రీరాం ఓదెల మండలాలకు చెందిన 500 మందికి పైగా నేత కార్మికులకు ఉపాధి లబ్ధి చేకూరుతుందని అంతకుముందు ఈ రెండు మండలా. మగ్గాల కార్మికులంతా ఇంతకుముందు సుల్తానాబాద్ లోని పవర్ లూమ్ యూనిట్ లోకి వెళ్లి నూలు వడికేది. అనంతరం కొన్ని పరిణామాల వల్ల అక్కడ చేతినిండా పని దొర కక పోవడంతో ప్రస్తుతం ఓదెలకు చెందిన 45 మంది నేత కార్మికులు జమ్మికుంటకు వలస వెళ్లి నూలు పడుకుతున్నారు. ఇక్కడి నుంచి అక్కడికి రాకపోకల వల్ల శ్రమకు తగ్గ ఫలితం, సరిపడా సమయం లేక కార్మికులు తీవ్రంగా నష్ట పోతున్నారు. అయినప్పటికీ 10 ఏండ్ల నుంచి పవర్లూమ్ కార్మికులను ఏ ప్రజాప్రతి నిధి పట్టించుకోకపోవడంతో విధి లేక ఆర్థిక పరిస్థితులను తట్టుకొని, ఇతర ప్రాంతాలకు తరలివెళుతున్నారు. పద్మశాలి నేతన్నలను మరిచినప్పటికీ కనీ సం ఉపాధి కల్పన కోసం పవర్లూమ్ భవనాల నిర్మాణాన్ని పట్టించుకునేవారు కరవయ్యారు. 10ఏళ్ల క్రితం నుండి పద్మశాలి కూలీల ఆర్థిక పరిస్థితులను పట్టించుకునే వారు కరువయ్యారు. రూ.32 లక్షల నిధుల వ్యయంతో నిర్మించి నప్పటికీ ఇంకా ఈ పవర్లూమ్ భవనంలో మౌలిక సౌకర్యాల ఏర్పాటుకు పనులు మిగిలి ఉన్నాయి.

మరమగ్గాల యూనిట్ల ఏర్పాటుకు అనుకూలమైన పనులు అలాగే కార్మికులకు మౌలిక సౌకర్యాల ఏర్పాట్లు చేయాల్సి ఉంది. ఇక్కడి భవనంలో ప్రహరీ గోడ నిర్మాణం, అలాగే నీటి సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం, విద్యుత్ పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాల్సి ఉంది. దీనికి కేటాయించిన నిధులతో నామ మాత్రం పనులు చేసి వెళ్లిపోయారు. అధికారుల నిర్ల క్ష్యం వల్ల ఈ భవనం ప్రస్తుతం సాయంత్రం వేళల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం పట్టించుకోని మర మగ్గాలు నడిచే విధంగా చర్యలు తీసుకొని పద్మశాలి కార్మికుల కుటుంబాలను కాపాడాలని కలువురు పద్మశాలీలు కోరుతున్నారు.





## నేడు చొప్పదండి లో మాతృశక్తి, దుర్గవాహిని అభ్యాస వర్గ శిక్షణ

**చొప్పదండి/ కరీంనగర్,జులై 02 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి మండల శాఖ మాతృశక్తి, దుర్గవాహిని కార్యకర్తలలో సత్సంగాల అవశ్యకత పట్ల అవగాహన, %ఽ%సత్సంగాలలో బాల సంస్కార కేంద్రాలలో చెప్పవలసిన అంశాలలో శిక్షణ వీటి కొరకై చేయవల్సిన అభ్యాసాల కోసమై పూర్తి 1రోజు వర్గ జరుపుటకు నిశ్చయించడ జరిగిందని, . కొత్తగా పాల్గొనే ఉత్సాహం గల మహిళలందరూలిఈ వర్గలో పాల్గొన వల్సిందిగా కోరుచున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈయొక్క కార్యక్రమం చొప్పదండి లోని గుమ్లాపూర్ క్రాస్ రోడ్డు లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరుగునని, బుధవారం రోజున సమయం ఉదయం 10 గ.ల నుండి 3.00.గ.ల.వరకు జరుగునని, సమయాని కన్నా 10 నిమిషాలు ముందుగా రాగలరని, కార్యక్రమం కి వచ్చేవారు పెన్ను, కాపీ వెంట తెచ్చుకోగలరని నిర్వాహకులు తెలిపారు.

## చొప్పదండిలో డాక్టర్స్ డే నిర్వహణ



**చొప్పదండి /కరీంనగర్, జులై 02 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చోప్పదండి మండల(ఆరేపీ పీయేఎంపీ ) అధ్యక్షులు బీ.మల్లేశం ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ఘనంగా నిర్వహించారు చోప్పదండి పీఎచ్.సీ కేంద్రంలో డాక్టర్స్ డే సందర్భంగా సందర్భముగా డాక్టర్.రమణ రావు డా.సమీన లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి,క్యాషియర్ నలుమాచు శ్రీదర్, శ్రీనివాస్, ఎస్.రామస్వామి, పీ కృష్ణ, పీ.రాజయ్య, డీ.మల్లేశం,బీ .సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో చాకుంట యువకుడి ఆత్మహత్య

**-చాకుంటకు చెందిన తడిగోప్పుల మహేందర్ ఆత్మహత్య**

**చొప్పదండి /కరీంనగర్, జులై 02 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం చాకుంట గ్రామానికి చెందిన యువకుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. చొప్పదండి ఎస్సై పీ. ఉపేంద్రా చారి తెలిపిన వివరాల ప్రకారం మృతిని తండ్రి తడిగోప్పుల కొమురయ్య ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం కొమురయ్యకు ముగ్గురు కుమారులు. చిన్న కొడుకు తడిగోప్పుల మహేందర్ రెండు సంవత్సరాల క్రితం ఆరు లక్షల రూపాయలు అప్పు చేసి నగునూర్ గ్రామం లో పెయింట్ షాపుని నిర్వహిస్తున్నాడని, కానీ షాప్ సరిగా నడవకపోవటం తో, అప్పులైనాయని, షాప్ లో నష్టం వస్తుందని తరచు తనతో చెప్పుకుంటూ భాదపడే వాడని, అయితే జూన్ 28 వ తేదీ శనివారం సాయంత్రం ఏడు గంటల ముప్పై నిముషాల సమయం లో వారి ఇంటి ముందున్న వారి పాత ఇంట్లో గడ్డి మందు తాగి వాంతులు చేసుకోవటంతో, వెంటనే కరీంనగర్ లోని ప్రయివేట్ ఆసుపత్రి లో చేర్పించారని, శనివారం నుంచి చికిత్స తీసుకుని సోమవారం జులై ఒకటవ తేదీ సాయంత్రం ఆరు గంటల ముప్పై నిముషాల సమయం లో చనిపోయాడని మృతుని తండ్రి తెలిపారని, అలాగే తన చిన్న కుమారుడు కేవలంషాపు నడవక ,అప్పుల పాలు అయినందునే ఆత్మహత్య చేసుకున్నాడని, తన కుమారుని మృతిపై ఎటువంటి అనుమానం లు లేవని మృతుని తండ్రి మంగళవారం ఉదయం ఫిర్యాదు చేసాడని చొప్పదండి పోలీసులు తెలిపారు.

## శ్రీ సాయి మందిరానికి లక్ష రూపాయలు విరాళం



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 2 /అక్షరం న్యూస్ :** పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా వారి మందిరానికి మంగళవారం నాడు లక్ష రూపాయల విరాళం అందినది. ఎస్ ఎల్ ఎస్ పవర్ దుమ్ముగూడెం విద్యుత్ కర్మకారంలో ఉద్యోగి కొణికి వెంకట మురళీమోహన్, పరమేశ్వరి దంపతులు ఒక లక్ష ఒక వేయి 116 రూపాయలు విరాళాన్ని ఆలయ అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తి,కోశాధికారి కుంచాల రమేష్ వారికి అందజేశారు. భద్రాచలం శ్రీ సాయిబాబా వారి మందిరంలో జరుగు నిత్య శాశ్వత అన్నదానానికి ఈ విరాళం ఉపయోగించాలని దాత కోరారు. అనంతరం దాతలను శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటోను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## రామయ్య బ్రేక్ దర్శనాలు ప్రారంభం



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 2 /అక్షరం న్యూస్ :** శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో ఆలయ ఈవో ఎల్ రమాదేవి చేపట్టిన అనేక మార్పు చేర్పులలో భాగంగా రామయ్య బ్రేక్ దర్శనాలను మంగళవారం నుండి ప్రారంభించారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి తొమ్మిది గంటల 30 నిమిషాల వరకు సాయంకాలం 7:00 నుండి 7 గంటల 30 నిమిషాల వరకు ఈ బ్రేక్ దర్శనాలు అందుబాటులో ఉన్నాయి. ఇటీవల కాలంలో రామయ్య దర్శనానికి భక్తుల సంఖ్య అంతకంతకు పెరుగుతున్న నేపథ్యంలో ఈవో రమాదేవి మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి బ్రేక్ దర్శనాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. సెలవు ముగించుకొని విధుల్లో చేరిన మరునాడే భక్తుల సౌకర్యార్థం బ్రేక్ దర్శనాల అవకాశాన్ని ప్రారంభించారు. ఇదిలా ఉండగా మంగళవారం నాడు సిద్దిపేట వాస్తవ్యులు చిరకుల రంగారెడ్డి లక్ష్మీ దంపతులు సీతారామచంద్ర స్వామి వారికి 1,90,000 విలువచేసే శ్రీరామ పరివార్ లాకెట్ ఆహారాన్ని సమర్పించారు. వారిని ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను ఆలయ సిబ్బంది అందించారు

## ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు



**కొడకండ్ల,జులై02(అక్షరం న్యూస్):** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన రామవరం గ్రామానికి చెందిన కారోబార్ నాగయ్య కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ఆ పార్టీ మండల అధ్యక్షులు సిందె రామోజీ అన్నారు.వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని వారికి బరోసా ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ సిఎస్ వైస్ చైర్మన్ మేటి సోమరా ములు,మందుల మల్లేష్,తండ అంజి,మస్కు మల్లారెడ్డి,మేటి నర్సింహ స్వామి,కౌడగాని నవీన్, బొమ్మగాని సోమయ్య,గూడెల్లి కొమురయ్య,బొమ్మగాని వెంకన్న, ఎడెల్లి రణధీర్,కర్నెకంటి శ్రీను,నక్క అశోక్,మైనాల సునీల్,పాక ప్రవీణ్, బేంబరి పూర్ణచందర్,ఐతరాజు శంకర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609